మాజిక్ గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-1-2026 గురువారం సంపుటి: 31 సంచిక: 331 పేజీలు: 12 వెల: 6.50

సభ్యులకు, ఏజెంట్లకు మరియు శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
Creating Value Cultivating Trust 46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం




మా పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులు, ఏజెంట్లకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు.
-డా. గిరీష్ కుమార్ సంఘీ
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



## కోటి ఆశలతో కొత్త ఊసులతో మరో వత్సరంలోకి..

### వివిధ దేశాల్లో అంబరాన్నంటిన న్యూఇయర్ సంబరాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దేశ ప్రజలు సంబరాలు మిన్నంటేలా చేసుకుంటున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, కొత్త సంవత్సరంలో కోటి ఆశలతో అడుగుపెడుతున్న ప్రజానీకం ఈ కొత్త సంవత్సరం అంతా తమకు మేలే జరుగుతుందన్న ఆశలతో సంబరాల్లో తల >>2



## అభివృద్ధిలో అద్భుతాలు



### కొత్త సంవత్సరంలో ఏపిని దేశంలోనే అగ్రస్థానానికి చేరుద్దాం

### ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

### కుటుంబ సభ్యులతో విదేశ పర్యటనకు ముఖ్యమంత్రి


**విజయవాడ, డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త సంవత్సరంలో అభివృద్ధిలో అద్భుతాలు సాధిస్తామని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. 2025 రాష్ట్రాన్ని అనుహ్యంగా అభ్యున్నతి బాటలో నిలిపామన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసి వెళితే, తాము వికాసం వైపుకు నడిపిస్తున్నామన్నారు.స్వర్ణాంధ్ర -2047 లక్ష్యంగా మనం ముందుకు సాగుతున్నామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అన్నింటిని అమలు చేసామన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తమ కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకు యాత్రకు వెళ్లారు. జనవరి 4వరకు సిఎం విదేశాల్లో ఉంటారు.ఆయన విదేశీయాత్రలో ఉంటూనే రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలపై వర్చువల్‌గా ఆరా తీస్తూ మార్గదర్శకాలు ఇస్తున్నారు.ఈ క్రమంలో ఆయన సామాజిక మాధ్యమం వేడుకగా ఎపి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రభుత్వ అధికారులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామస్థాయి ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పేదల ఇళ్లల్లో సంతోషం నింపేందుకు ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇవ్వాలనే ప్రభుత్వ ఆలోచనను చక్కగా అమలు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా ఇవ్వాలనేదే ప్రభుత్వ సంకల్పం. ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోనున్న నేపథ్యంలో ప్రభుత్వం పింఛన్లను ఒక రోజు ముందు అందిస్తున్నట్లు తెలిపారు. పింఛన్లకు సంబంధించిన నగదును >>2

# కొత్త జిల్లాల్లో పాలన మొదలు

### కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు, ఆర్డీఓలు, ఇతర సిబ్బంది నియామకాలు పూర్తి

### రాష్ట్రంలో 28కి పెరిగిన జిల్లాలు

**పోలవరానికి ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా దినేష్ కుమార్, మార్కాపురానికి పి. రాజాబాబు నియామకం**




**విజయవాడ, డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తయింది. కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు, ఆర్డీవోలు, సిబ్బంది నియామకాలూ సైతం జరిగాయి. నేటి(బుధవారం) నుంచే జిల్లా కేంద్రాల నుంచి పాలన మొదలవుతోంది. రెండు కొత్త జిల్లాలు, ఐదు రెవెన్యూ డివిజన్లతోపాటు వివిధ ప్రాంతాల్లో మార్పుచేర్పులపై రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యు డివిజన్లు ఏర్పాటు, పలు మండలాల సరిహద్దులు మార్పులు చేర్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. సిఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్లుగా రాష్ట్రంలో 2 కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ విడుదలచేసింది. రంపచోడవరం హెడ్ క్వార్టర్‌గా పోలవరంజిల్లా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మార్కాపురం హెడ్ క్వార్టర్‌గా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. నేటి నుంచి కొత్త జిల్లాలు అమల్లోకి వస్తాయని తుది నోటిఫికేషన్లలో తెలిపింది. 2 కొత్త జిల్లాల ఏర్పాటుతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 26 నుంచి 28కి పెరిగింది. మదనపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్ ను రాయచోటి నుంచి మదనపల్లికి మార్చారు. ప్రజలకు వేగంగా పాలన అందించడం, సుపరిపాలనే లక్ష్యంగా రాష్ట్రంలో కొత్తజిల్లాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొత్తగా 5 రెవెన్యూడివిజన్లనూ ఏర్పాటు చేసింది. పలు మండలాల సరిహద్దులనూ మార్చింది. ప్రజల కోరిక మేరకు సమీప జిల్లాల్లో కలిపింది. కొత్తగా రెవెన్యూ డివిజన్లుగా అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్, ప్రకాశం జిల్లాలో అద్దంకి, అన్నమయ్య జిల్లాలో పీలేరు, శ్రీ సత్యసాయి జిల్లాలో మడకశిర, నంద్యాల జిల్లాలో బనగానపల్లి రెవెన్యూ డివిజన్లు కొత్తగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేసింది.

**కొత్త జిల్లాలకు ఉన్నతాధికారుల నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు**

కొత్త జిల్లాలకు ఉన్నతాధికారుల నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులిచ్చింది. పోలవరం జిల్లాకు ఇంఛార్జ్ కలెక్టర్‌గా ఎఎస్ దినేష్ కుమార్ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం అల్లూరి జిల్లా కలెక్టర్‌గా ఉన్నారు. పోలవరం జిల్లాకు ఇన్‌చార్జ్ ఎస్పీగా అమిత్ బర్దర్ నియమించారు. ప్రస్తుతం అల్లూరి జిల్లా ఎస్పీగా అమిత్ బర్దర్ ఉన్నారు. అల్లూరి జిల్లా జెసిగా ఉన్న తిరుమాని శ్రీ పూజను పోలవరం జిల్లా ఇన్చార్జి జెసిగా నియమించారు. మార్కాపురం జిల్లా ఇన్ చార్జి కలెక్టర్‌గా పి.రాజాబాబును నియమించారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాకు రాజాబాబు కలెక్టర్‌గా ఉన్నారు. >>2

## తణుకు సహా మూడు మునిసిపాలిటీల గ్రేడ్ పెంపు

**విజయవాడ, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** సత్యసాయి జిల్లాలోని కదిరి, పశ్చిమగోదావరి జిల్లా తణుకు, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీలకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. గత రెండేళ్లలో ఆయా ఆదాయం, వ్యయాల్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయా మున్సిపాలిటీలు కొత్త యేడాదిలో మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం లభించింది. రాష్ట్రం >>2

## 8న కేబినెట్ భేటీ

**విజయవాడ, డిసెంబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** కొత్త సంవత్సరంలో ఎపి మంత్రి మండలి సమావేశం తేదీ ఖరారైంది. జనవరి 8న ఎపి కేబినెట్ భేటీ జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖలనుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమా >>2

# పోలవరం 87% పూర్తి

### 18 నెలల్లో 13% పనులు పూర్తి చేశాం

### నిర్వాసితులకు ఒక్క యేడాదిలో రూ. 1894 కోట్లు విడుదల

### రెండు మూడు రోజుల్లో వెలిగొండ పనులు పరిశీలించనున్న సిఎం

### జలవనరుల సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు


బుధవారం జలవనరుల శాఖ సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, అధికారులు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం పనుల పురోగతిని కళ్లుండి చూడలేని కబోదిలా వైఎస్సార్సీపార్టీ తయారైందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్‌పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్సీ కరపత్రిక సాక్షిలో పోలవరం పనుల పురోగతిపై విమర్శలు చేయడం దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల అధికారం ఇస్తే 2 శాతం పనులు మాత్రమే చేయగలిగారని, అలాంటప్పుడు, ఆపార్టీ పోలవరం పనుల గురించి మాట్లాడటం, విమర్శలు చేయడం విడ్డూరం కాకపోతే మరి ఏమిటన్నారు. 2014-19 హాయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం పనులు 72 శాతం పూర్తయిన >>2

# గిరిజన మహిళలకు న్యూఇయర్ కానుక

### సికిల్ సెల్ ఎనేమియా బాధితుల కోసం అరకులో బ్లడ్ బ్యాంకు

### డిసిఎం పవన్ కల్యాణ్ చొరవ

**విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజన మహిళల్లో గర్భస్రావాలు, రక్తహీనత తదితర రుగ్మతలకు కారణమవుతున్న సికిల్ సెల్ ఎనేమియా నుంచి రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అరకు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం ఏర్పాటుకానుంది. గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుకగా నిర్మించనున్న ఈ బ్లడ్ బ్యాంకు భవనంలో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు వీలుగా అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. పవన్‌కల్యాణ్ చొరవతో.. దాతల సహకారంతో నిర్మించనున్న ఈ భవనాన్ని నిర్మాణంఅనంతరం అరకు ప్రభుత్వఆసుపత్రికి అనుసంధానిస్తారు. >>2



# జోరుగా న్యూఇయర్ సంబరాలు

### విజయవాడ పరిసరాల్లోని రిసార్ట్‌లు, హాయ్‌లాండ్, భారీ మాల్స్‌లో యువత కేరింతలు, అపార్ట్‌మెంట్లలో కనిపించిన పండుగ ఉత్సాహం

**విజయవాడ, డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో నూతన సంవత్సర ఘనంగా ప్రారంభం అయ్యాయి. కొత్త సంవత్సరానికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పేందుకు విజయవాడ ప్రజలు సిద్ధమయ్యారు. న్యూఇయర్ సందర్భంగా నగర వ్యాప్తంగా వివిధ రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మంగళగిరి దిరీ కన్వెన్షన్ వేదికగా బాస్‌టౌన్‌ఎన్‌వైఇ 2026 భారీ ఇండోర్ కాన్సర్ట్ నిర్వహిస్తున్నారు. అలాగే విజయవాడ పోరంకి మురళీ రిసార్ట్స్‌లో బాస్ టౌన్ ఎన్‌వైఇ 2026 మెగా సెలబ్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. హాయ్‌ల్యాండ్‌లోను న్యూఈయర్ వేడుకలు జరుగుతున్నాయి. టాప్ సెలబ్రిటీస్, ఆర్టిస్టులు ఈ ప్రోగ్రామ్స్‌కు హాజరవుతున్నారు. సుబ్లష్మిణి, దామిని భట్ల, రాహుల్ సిప్లిగంజ్, శ్రావణ భార్గవి, ధనుంజయ్, సాహితీ చాగంటి లైవ్ షోలు కూడా నగరంలో ఉన్నారు. దీరి అనన్య అదోగ్రా, జుదీరి అకిరా హై ఎనర్జి సెట్స్‌తో న్యూ ఇయర్ కౌంట్‌డౌన్ ప్రారంభించారు బెజవాడ ప్రజలు. మెరాకీ బ్యాండ్, కార్వాన్ ట్రైమ్స్ లైవ్ బ్యాండ్ పవర్‌ఫుల్ మల్టీజానర్ పెర్ఫార్మెన్స్‌లు ఇస్తున్నారు.ప్రత్యేక ఆకర్షణగా అక్కో వాటర్ డ్రమ్స్ విజువల్ షో నిలిచిందనే చెప్పాలి. ప్రీమియం స్టేజ్ డిజైన్, ఎల్ఇడి విజువల్స్, కాన్సర్ట్‌గ్రేడ్ సౌండ్ సిస్టమ్‌లతో నగరం మొత్తం మోతమోగిపోతోంది. డైమండ్ నుంచి సిల్వర్, వివిఐపి నుంచి సిల్వర్ వరకు ప్రత్యేక జోన్లు, క్యూయరేటెడ్ ఫుడ్, పానీయాల కౌంటర్లు ఏర్పాటు చేశారు. 1000 నుంచి మూడు లక్షలకు పైగా న్యూ ఇయర్ వేడుకల టికెట్స్ విక్రయాలు జరిగాయి. భద్రత, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక >>2



# ఎంపిక చేసిన 'పెయిన్ కిల్లర్ల'పై కేంద్రం నిషేధం

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కేంద్ర ప్రభుత్వం ఎంపికచేసిన పెయిన్ కిల్లర్లపై నిషేధంప్రకటించింది. వీటిలో ఎక్కువగా ఫిక్సెడ్‌డోస్ కాంబినేషన్స్(ఎఫ్డీసీ)లు అధికంగా ఉన్నాయి. భద్రతకోసమే ఈచర్యలు తీసుకున్నామని, ఓవర్‌డోస్ వల్ల దుష్ఫలితాలు ఎక్కువ వస్తున్నట్లు తేల్చింది. కేంద్ర ఔషధ ప్రామాణిక నియంత్రన సంస్థ (సిడిఎస్‌సివో), ఐసిఎంఆర్ సంస్థలు సిఫారసుచేసిన వాటిని ముందు పరిగణనలోనికి తీసుకుంది. వీటి అధిక వినియోగం మానవాళి జీవితాలకు ముప్పు తెస్తున్నట్లు గుర్తించారు. మొత్తం 156 ఎఫ్డీసి మందులను నిషేధించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ ఇప్పటివరకూ 156 ఎఫ్డీసీల ఉత్పత్తి, అమ్మకాలపై నిషేధం విధించింది. వీటి కాంబినేషన్లు అసంబద్ధంగా ఉన్నట్లు తేల్చింది. ఎసిలోఫెనాక్ 50ఎంజి, పారాసిటిమాల్ 125 కాంబో మాత్రను, మెఫెనామిక్ యాసిడ్, పారాసిటమాల్ ఇంజెక్షన్, పారాసిటమాల్, ట్రమడాల్, తౌరిన్, కాఫీన్ కాంబినేషన్లను కూడా నిషేధించింది. అలాగే డెక్స్‌ట్రాప్రోపోక్సిఫైన్ కాంబినేషన్ డోసులను అమ్మకం, ఉత్పత్తి, పంపిణీ మొత్తం నిషేధం విధించినట్లు ప్రకటించింది. 12 ఏళ్లలోపు పిల్లలకు నిమ్సులైట్ 2011నుంచి నిషేధంలోనే ఉంచింది. 2025 తొలినాళ్లలో నిమ్సులైడ్ ఫార్ములేషన్లను పశుసంవర్థక శాఖలో వినియోగానికి నిషేధించింది. ఈ మందుల్లో మత్తు ఉత్ప్రేరకాలు ఎక్కువ ఉన్నట్లు తేల్చారు. అలాగే డైక్లోఫెనాక్‌ను కూడా పశువులకు వినియోగించకూడదని తేల్చింది.

100 ఎంజికిపైబడి మానవాళికి ఇచ్చే నిమ్సులైడ్ ఫార్ములేషన్‌లపైనా ఐసిఎంఆర్ నిషేధంప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఉత్పత్తి, ఎగుమతులు వంటివి కొన్ని ఔషధాలపై విధించింది టాపెన్‌టాడాల్, కారిసోప్రోడాల్ కాంబినేషన్లపై బ్యాన్ విధించింది. పశ్చిమాఫ్రికాలో వీటిపై నిరసనలు ఆందోళన వ్యక్తం కావడంతో ఐసిఎంఆర్ బ్యాన్‌చేసింది. పారాసిటమాల్‌మూలవనరు ఒక్కటే ఉన్న మాత్రలపై నిషేధం లేదు. భారత్‌లో వీటిని ఎక్కువ వినియోగిస్తారు. ఇవిభద్రతాపూర్వకమైనవేనని, ఎలాంటి దుష్ఫలితాలు లేవని తేల్చారు. జ్వరం, వొళ్లనొప్పులకు వీటిని నిర్దిష్టమైన డోసుల్లో మాత్రమే వాడాలి.

01-01pg2exHMNWJQE 2_01-01pg2exHMNWJQE.qxd 31/Dec/25 11:45 PM Page 1





బుధవారం బంగ్లాదేశ్‌లో ఖలేదా జియా అంత్యక్రియలకు హాజరైన విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్

# కొత్త జిల్లాల్లో పాలన మొదలు

>> మార్కాపురం జిల్లాకు ఇన్చార్జి ఎస్పీగా వి హర్షవర్ధన్ రాజు నియమించారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాకు ఎస్పీగా ఉన్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా జెసిగా ఉన్న రోనంకి గోపాల కృష్ణను మార్కాపురం జిల్లా ఇన్ చార్జి జెసిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

**సిద్ధమవుతున్న అధికారిక భవనాలు :**

మార్కాపురం నూతన జిల్లాకు తాత్కాలిక కలెక్టర్ భవనాలు సిద్ధమవుతున్నాయి. తర్లుపాడు రోడ్డులోని వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాస కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను తాత్కాలిక కలెక్టర్ కార్యాలయంగా అధికారులు ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతన కలెక్టర్ కార్యాలయాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇవాళ ప్రారంభించనున్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి నుంచి ఏర్పాట్లు శరవేగంగా జరిగాయి. కార్యాలయం ప్రాంతాల్లో రహదారులు, పరిసరాలను శుభ్రం చేశారు. విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించారు. అక్కడ జరిగే పనులను అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మార్కాపురం జిల్లాకు ఇప్పటికే ప్రభుత్వం అధికారులను కూడా నియమించింది.



బుధవారం న్యూఢిల్లీలో 'గ్లోసరి ఆఫ్ రెవెన్యూ టరమ్స్'ను విడుదల చేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

# అభివృద్ధిలో అద్భుతాలు

>> డిసెంబర్ 30వ తేదీనే బ్యాంకుల నుంచి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు విత్‌డ్రా చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. జిల్లా డీఆర్‌డీఏ పీడీలు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు..యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనే హామీలో భాగంగా ప్రభుత్వం తరపున భారీ ఎత్తున ఉద్యోగాల కల్పనకు కూటమి కార్యచరణ చేపట్టిందన్నారు.. ఎన్నో అడ్డంకులను అధిగమించి మెగా డిఎస్సీ నిర్వహించింది 15491 మందిని టీచర్లుగా రిక్రూట్ చేసింది. ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన మెగా డిఎస్సీని 2025లో అమలు చేసింది కూటమి సర్కార్. ఇదే కాకుండా... కానిస్టేబుల్ పోస్టుల నియామకాన్ని పూర్తి చేసిందని తెలిపారు. 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందచేసింది కూటమి ప్రభుత్వం. అలాగే శిక్షణ పొందే పోలీస్ కానిస్టేబుళ్లకు స్టైఫండ్‌ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేసిందీ ఈ సంతవత్సరమే. ఇక గత ప్రభుత్వం వారసత్వంగా అప్పులనే కాదు.. చెత్తను కూడా అందించింది. దాదాపు 84 లక్షల టన్నుల చెత్తను ఎక్కడిదక్కడే వదిలేసి వైఎస్సార్సీ ప్రభుత్వం గద్దె దిగింది. ఈ చెత్తను పూర్తిగా తొలగించడమే కాకుండా...ఈ చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేసేందుకు డిస్కంలతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది పట్టణాభివృద్ధి శాఖ. ఇక గత వైఎస్సార్సీ ప్రభుత్వం రోడ్ల నిర్వహణను పూర్తిగా నిరక్ష్యం చేయడంతో వేల కిలోమీటర్ల మేర రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ ఏడాది రోడ్ల మరమ్మత్తుల నిమిత్తం రూ.1,000 కోట్ల కేటాయించింది కూటి సర్కారు. అలాగే మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. చరిత్రను తిరగరాసేలా పారిశ్రామికాభివృద్ధిసాధించామన్నారు.

ఇక 2025 ఏడాదిలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పరుగులు పెట్టింది... చరిత్రను తిరగరాసే దిశగా అడుగులు వేసింది. ముఖ్యంగా ఐటీ, ఎఐ డేటా సెంటర్ తదితర రంగాల్లో కీలక పెట్టుబడులు వచ్చాయి. అడవితల్లి బాటలో తండాలకు రోడ్లు నిర్మిస్తున్నామని శివారు గ్రామాలకు 4జీ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కుంకీ ఏనుగులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. అమరజీవి జలధార పేరుతో 1.21 కోట్ల మందికి దాహార్తి తీర్చేలా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు రూ.3,050 కోట్లతో ప్రాజెక్టు రూపొందిస్తున్నట్లు సిఎం తెలియజేశారు. విద్య, వైద్యం, రవాణా తదితర రంగాల్లో పరిశోధనలతో పాటు ఇతర అంశాల్లో వినియోగంకోసం ఏర్పాటు అవుతున్న అమరావతి క్వాటం వ్యాలీకి ఈ యేడాదే అడుగులుపడ్డాయి. రూ. 50 వేల కోట్లకు పైగా వ్యయంతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయన్నారు.నూతన సంవత్సరంలో మనం క్వాంటం కంప్యూటస్ సెంటర్ ఏర్పాటు శ్రీకారం చుట్టనున్నట్లు వివరించారు.నేడు పింఛన్లు అందుకున్న లబ్దిదారులు అందరికీ మరోసారి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# న్యూఇయర్ సంబరాలు

>> ఫోకస్‌తో యువత, కుటుంబాలకు అనువైన హై ఎనర్జీ సెలబ్రేషన్ నైట్ నిర్వహిస్తున్నారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో పోలుసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. రాత్రి 12గంటలకు బందర్ రోడ్‌లో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు కేక్ కట్ చేయనున్నారు.

**ఎకో స్పేస్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**

నగరంలోని పటమట శాంతినగర్ ఎకో స్పేస్ అపార్ట్‌మెంట్స్‌లో బుధవారం రాత్రి నూతన సంవత్సరం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. అపార్ట్‌మెంట్ వాసులు కుటుంబ సభ్యులతో కలిసి అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి 2026 కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి భారంగా వీడ్కోలు పలికారు. వేడుకల సందర్భంగా చిన్నారులు, మహిళల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేడుక కోసం పిల్లలు, పెద్దలు నృత్య దర్శకుల పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ పొందగా, నిపుణుల స్థాయిలో ప్రదర్శనలు సాగాయి. పిల్లలు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించగా, మహిళల సాంస్కృతిక నృత్యాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. యువతీ యువకులు పాటలు, ఆటపాటలతో వేడుకల్లో ఉత్సాహం నింపారు. అపార్ట్ మెంట్ ప్రాంగణం ప్రత్యేకంగా అలంకరించిన వేదిక, విద్యుత్ దీపాల అలంకరణతో కళకళలాడగా, నివాసితులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దలుమాట్లాడుతూ, కొత్త సంవత్సరం అందరికీఆరోగ్యం, ఆనందం, సుఖసమృద్ధులు అందించాలని ఆకాంక్షించారు. అపార్ట్‌మెంట్ వాసుల మధ్య ఐక్యత, స్నేహబంధం మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు లక్ష్మి నారాయణ, ప్రభాకరరావు, ఆంజనేయులు, కవిత, రమాదేవి, జయరాణి తెలిపారు.

# గ్రేడ్ పెంపు

>> లోని మూడు మున్సిపాలిటీలు కదిరి, తణుకు, కొవ్వూరు మున్సిపాలిటీలను అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఇవాళ ఆదేశాలు జారీ చేసింది. ఈ మూడు మున్సిపాలిటీల్లో ప్రస్తుతం గ్రేడ్ 1లో ఉన్న తణుకును సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. అలాగే స్పెషల్ గ్రేడ్‌లో ఉన్న కదిరి మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్ హోదాకు పెంచారు. అలాగే గ్రేడ్ 3లో ఉన్న కొవ్వూరు మున్సిపాలిటీ హోదాను గ్రేడ్ 1కు పెంచారు. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 8న కేబినెట్ భేటీ

>> వేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితరఅంశాలపై సమా వేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రజలకు డిసిఎం పవన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నామని తెలిపారు. 2026 క్యాలెండర్ ఇయర్‌లో కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని స్పష్టం చేశారు.

# పోలవరం 87% పూర్తి

>> విషయాన్ని మంత్రి రామానాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 13 శాతం పూర్తి చేయగలిగామన్నారు. మొత్తంగా చూస్తే పోలవరం ప్రాజెక్టు పనులు 87 శాతం పూర్తి అయినట్లు మంత్రి వివరించారు. పోలవరం పనులు పరుగులు పెడుతున్న విషయాన్ని ఆయన వివరించారు. 2027 సంవత్సరం చివరికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. సిఎం చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణ, శ్రద్ధాసక్తులతో ఈ ప్రాజెక్టు నిర్దేశిత గడువు కంటే ముందుగా, అంటే 2027 గోదావరి పుష్కరాలు నాటికి పూర్తిచేయాలని ఆయన సూచించినట్లు చెప్పారు. వాస్తవాలు ఇలా ఉండగా, పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో చెప్పలేమని అసెంబ్లీ సాక్షిగా చేతులెత్తేసిన వైయస్సార్సీ ప్రభుత్వం హయాంలోని ఇరిగేషన్ మంత్రులు, సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి జగన్ ఈరోజు మాట్లాడటానికి అనర్హులన్నారు. నాడు కేంద్రం రియంబర్స్ చేసిన 3,000 కోట్ల నిధులను మళ్లించేసి, పోలవరాన్ని ముంచేసిన ఘనుడు జగన్ అని హేళన చేశారు. జగన్ విధ్వంసం చేసిన డయాఫ్రమ్ వాల్ స్థానే నిర్మిస్తున్న కొత్త డయాఫ్రం వాల్ 1032 మీటర్లు, అంటే 83 నేటికీ పూర్తి చేయగలిగామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక సంవత్సరంలోనే నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.

పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి 2026లో అనకాపల్లి వరకు నీరు ఇవ్వబోతున్నట్లు నిమ్మల చెప్పారు. అలాగే రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పనుల పురోగతిని ఆయన వివరించారు. 2026 సీజన్ మొదలయ్యే నాటికి వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసే లక్ష్యంతో తమ శాఖ పనిచేస్తుందన్నారు. జనవరి మొదటి వారంలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తారని ఆయన చెప్పారు. రూ456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులు చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు. అలాగే రాయలసీమలోని హంద్రీనీవా, ఉత్తరాంధ్రలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్ట్ లు నిర్ణీత కాల అవధిని నిర్ణయించుకుని పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు న్యూఇయర్ కానుక

>> అడవితల్లి బాట కార్యక్రమం ప్రారంభోత్సవానికి వెళ్లిన సందర్భంలో కురిడీ గ్రామంలో నిర్వహించిన మాటా మంతి కార్యక్రమంలో ఓ మహిళ సికిల్ సెల్ ఎనేమియా కారణంగా గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చిది. జన్యుపరంగా వచ్చే ఈ రుగ్మత గర్భిణుల ఉసురు తీస్తోందని వివరించింది. ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని ఆనాడు మాటిచ్చారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న పవన్ కల్యాణ్.. సికిల్ సెల్ ఎనేమియా నివారణ ఎలా? అనే అంశంపై వైద్య నిపుణులతో పలుసందర్భాల్లో చర్చించారు. వారసత్వంగా వచ్చే ఈవ్యాధి తీవ్రత రక్తమార్పిడి ద్వారా తగ్గించే అవకాశం ఉందన్న వారి సూచన మేరకు నూతన సంవత్సర కానుకగా బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 1,500 మంది సికిల్ సెల్ ఎనేమియా బాధితులకు పవన్ కల్యాణ్ నిర్ణయం ఉపశమనాన్ని ఇవ్వనుంది.

# షెడ్యూల్డ్ కులాల రుణాల లబ్ధిదారుల కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాజిక సంక్షేమ శాఖ ద్వారా 11,479 మంది షెడ్యూల్డ్ కులాల రుణాలు లబ్ధిదారుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు రూ.193.40 కోట్లు (ఎన్ఎస్ఎఫ్‌డిసి) రూ.,66.04 కోట్లు (ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి) నిధులతో రుణాలు గతంలో మంజూరు చేయబడ్డాయి. ఎపి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా.. జాతీయ ఎస్సీ కార్పొరేషన్, జాతీయ సఫారీ కర్మచారి అభివృద్ధి కార్పొరేషన్ నుంచి తీసుకున్న రుణాలపై ఉన్న వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వం మాఫీ చేసింది.తీసుకున్న రుణానికి సంబంధించిన అసలు మొత్తాన్ని 4 నెలల్లోపు చెల్లించాలి.మార్చిఏప్రిల్ 2026లోపు (ఉత్తర్వు తేదీ 31-12-2025 నుండి 4 నెలలు). ముగింపు గడువుగా నిర్ణయించారు. కోవిడ్19 మహమ్మారి ప్రభావం వల్ల లబ్ధిదారులు ఆర్థికంగా నష్టపోయి రుణాలను తిరిగి చెల్లించలేని స్థితిలో ఉన్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# 'పిఎం శ్రీ'పై ప్రత్యేక దృష్టి సారించాలి

## రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రధాని సూచన

## సిఎస్‌లతో మోడీ వీడియో కాన్ఫరెన్స్

**విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** 'పియం శ్రీ' (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. వివిధ జాతీయ ప్రాజెక్టులు, పియం శ్రీ తదితర అంశాలకు సంబంధించి బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రగతికి సంబంధించి 50వ వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకమైన పియం శ్రీని విజయవంతంగా అమలు చేయడం ద్వారా పాఠశాలలను ఆధునికీకరించి, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 (ఎన్ఇపి 2020)కి అనుగుణంగా నమూనా పాఠశాలలుగా తీర్చిదిద్దడమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీని కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు,నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం, ఆధునిక వసతులు కల్పించడం ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు సమకూర్చడం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి చేయడంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, డిజిటల్ విద్య, మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు.

అదే విధంగా నాణ్యమైన విద్య అందించడం ఎన్ఇపి2020 (జాతీయ విద్యా విధానం) అమలులో భాగంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని ప్రధానమంత్రి మోడి స్పష్టం చేశారు. డిజిటల్ మరియు గ్రీన్ స్కూల్స్ అభివృద్ధి స్మార్ట్ క్లాసులు, డిజిటల్ ల్యాబ్స్ ఆధునిక సైన్స్ ల్యాబ్స్, లైబ్రరీలు, క్రీడలు, ఆర్ట్స్, వోకేషనల్ ఎడ్యుకేషన్‌ను మెరుగు పర్చడం జరుగుతుందన్నారు. పర్యావరణ అనుకూల సదుపాయాలు (సోలార్, నీటి సంరక్షణ), విద్యార్థుల హోలిస్టిక్ డెవలప్‌మెంట్. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపికైన పాఠశాలలను పియం శ్రీ స్కూల్స్‌గా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈ పథకం వల్ల విద్యా ప్రమాణాల మెరుగుదల, గ్రామీణ పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు లభిస్తాయని ప్రధాని మోడి స్పష్టం చేశారు. అంతేగాక భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి ఈ పియం శ్రీ పథకం ఎంతగానో దోహదం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడి పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పియం శ్రీ పథకం కింద 935 పాఠశాలలు ఎంపిక కాగా వాటిని అన్ని విధాలా మెరుగైన రీతిలో అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన, డిజిటల్ సాంకేతికతతో కూడిన విద్యను అందించడం జరుగుతోందన్నారు. ఈపథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలన్నిటికి పక్కా భవనం, విద్యుత్ సరఫరా ఉండేలా చూడడంతో పాటు బాలికలు, బాలురకు వేరువేరు మరుగుదొడ్లు, సురక్షితి మంచినీటి సౌకర్యం, ప్రత్యేక హ్యాండ్ వాషింగ్ సౌకర్యం, గ్రంధాలయం, క్రీడాపరికరాలు వంటివి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అదే విధంగా ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్, ప్లే గ్రౌండ్, ఉపాధ్యాయులు, విద్యార్థులకు గుర్తింపు కార్డులు జారీ చేసి వారి హాజరును చైల్డ్ ట్రాకింగ్ సాఫ్ట్ వేర్ ద్వారా ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించడం వంటి ఏర్పాట్లు చేయడం జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో పియం శ్రీ పథకాన్ని విజయవతంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రధానికి సిఎస్ విజయానంద్ వివరించారు. ఈవీడియో సమావేశంలో ఎస్పిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 21మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 21మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ఏక కాలంలో ఆదేశాలు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. ఒకే మండలంలో పనిచేసిన తహసీల్దారు, డిప్యూటీ తహసీల్దారు, ఇద్దరు ఆర్ఐలు, 14 మంది వీఆర్వోలు, సర్వేయరు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల మొత్తం 21 మందిపై క్రమశిక్షణా చర్యలకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

2020 సెప్టెంబరు 2వ తేదీన అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) విశాఖపట్నం జిల్లా (ప్రస్తుత అనకాపల్లి జిల్లా) కశింకోట మండలంలో తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు అక్కడ పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అప్పట్లో అక్కడ పనిచేస్తున్న తహసీల్దారు సుధాకర్ ప్రస్తుతం పదవీ విరమణ చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండానే ప్రైవేటు వ్యక్తిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించారు. అతనికి నెలవారీ జీతం చెల్లిస్తున్నట్లు కూడా వెల్లడైంది. డిప్యూటీ తహసీల్దార్ (డిటి), మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు) హాజరు రిజిస్టర్ నిర్వహించడంలో, పాస్‌పుస్తకాల పంపిణీ చేయడంలో, మీసేవ దరఖాస్తులు నిర్వహించడంలో విఫలమైనట్లు తేలింది. బీరువా, చేతి సంచుల్లో నగదును కూడా గుర్తించారు. పట్టాదారు పాసుపుస్తకాలను పెట్టెలో పెట్టి, రిజిస్టర్‌లో నమోదు కూడా చేయలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్ని కనీసం డౌన్‌లోడ్ కూడా చేయకుండానే గడువు ముగిసే సమయంలో తిరస్కరించారు. కుల ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్, పట్టాదారు పాసుపుస్తకాలకు కూడా నగదు వసూలు చేస్తున్నట్లు తేలింది. రికార్డులు సరిగా నిర్వహించడం లేదని గుర్తించడంతో ఆధారాలతో కేసు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. ఆకస్మిక తనిఖీల్లో నాలుగు చోట్ల క్రిమినల్ కేసులు ఎసిబి అధికారులు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి చెందిన 14 ఇళ్లలో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. నవంబరు 5, 6 తేదీల్లోను కూడా పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. గత నెలలో సిబ్బంది నుంచి అధికారులు పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఎసిబి గత నెలలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేపట్టిన తనిఖీల దర్యాప్తు కొనసాగించగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. గత కొద్దిరోజుల కిందట విశాఖలోని కొందరు ఉద్యోగుల ఇళ్లల్లో తనిఖీలు చేయగా భారీగా స్థిర, చరాస్తులను గుర్తించారు.

సూపర్ బజార్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న బి.ఆనంద్‌కుమార్ ఇంట్లో సుమారు రూ.కోటి విలువైన ఆస్తులను అనిశా అధికారులు గుర్తించారు. అదే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులను నిర్వహిస్తున్న త్రిపురగిరి సుధారాణి ఇంట్లో దాదాపు రూ.కోటి విలువైన స్థిర, చరాస్తుల పత్రాలను కనుగొన్నారు. సబ్‌రిజిస్ట్రార్ మోహన రావు ఇంట్లోనూ స్థిరాస్తులు, మోటారు వాహనాలకు సంబంధించి పలు ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఎసిబి రోజంతా జరిపిన తనిఖీల్లో కొంత నగదు, బంగారు ఆభరణాలు కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

# వారం - వర్జ్యం

01-01-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం, పూర్వాషాఢ కార్తె
త్రయోదశి రా.10.22, రోహిణి రా.10.47,
వర్జ్యం : రా.3.45-తె.5.11
దు.ఉ.10.20-ఉ.11.05, 2) మ.2.48-మ.3.33
శుభసమయం : ఉ.5.15-6.10, సా.6.25-7.30
రాహుకాలం - మ.12.00-1.30

# వార్తాఫలం

**మేషం:** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలు సానుకూలంగా ఉంటాయి.శ్రమ అధికం.

**వృషభం:** ఆర్థికంగా కొంత వెనుకబాటు ఏర్పడిన కనీస అవసరాలకు లోటు ఉండదు. స్థలాలు కొనుగోలు యత్నాలు చేస్తారు.

**మిథునం:** మిత్రులతోటి చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

**సింహం:** రాజకీయ, కళారంగాల వారికి విదేశీ పర్యటనలు, మానసిక ప్రశాంతత పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**కన్య :** చేపట్టిన పనులలో అనేకమైన వాటిని విజయవంతంగా పూర్తిచేస్తారు. ఋణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. వస్త్రలాభం.

**తుల :** నూతన వ్యక్తులు పరిచయమై మాట సహాయం అందిస్తారు. ఇంటా బయటా మీదే పై చేయిగా నిలుస్తుంది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** సన్నిహితుల నుండి అతి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. ఒత్తిడుల నుండి బయట పడతారు.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. పాత బాకీలు వసూలై ఆర్థిక అవసరాలు తీరుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలు కొంత మెరుగుపడతాయి. భూ వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వాహనయోగం.

**కుంభం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం:** శ్రమించి అనుకున్న పనులు ఆలస్యంగానైనా పూర్తి చేసి నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు.వినోదాలు పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మరో వత్సరంలోకి..

>> మునకలయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో చిన్నా పెద్దా తేడాలేకుండా కొత్త సంవత్సర సంబరాల్లో మునిగిపోయారు. ఢిల్లీ, చండీగఢ్, లక్నో, పాట్నా, అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కత్తా, భువనేశ్వర్ రెండు తెలుగు రాష్ట్రాల్లోకూడా కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్ని తాకాయి. భారత్‌లో 31వ తేదీ అర్థరాత్రి దాటాక కొత్తసంవత్సరంలోకి వస్తుంటేప్రపంచంలో ఇప్పటికే కొన్ని దేశాలు నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాయి. ఆసియా పసిఫిక్‌ప్రాంతంలోని చిన్న ద్వీపకల్పం కిరిబాటి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికింది. మన అసెంబ్లీ నియోజకవర్గం కంటే చిన్నది అయిన ఈ దేశంలోనే కొత్తసంవత్సరం 2026 ప్రారంభం అయింది. ఆ తర్వాత న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌ప్రజలు కూడా కొంగొత్త ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కేకులు కోసి పంచిపెట్టుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చడం, రంగురంగుల విద్యుద్దీప కాంతులతో దేశాలన్ని ధగధగలాడిపోయాయి, హవాయికి దక్షినం, ఆస్ట్రేలియాకు ఈశాన్యంలో ఉన్న కిరిబాటిలో జనాభా కూడా 1.16 లక్షలు మాత్రమే. కిరిబాస్ అని స్థానికంగా పిలుచుకుంటారు. 1979లోనే స్వాతంత్ర్యం పొందిన ఈ దేశంలో బాలభానుడి కిరణాలు మన దేశ కాలమానంప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకే ప్రారంభం అయ్యాయి. ఇలా ఒక్కోదేశం ఒక్కో సమయం దాటగానే నూతన సంవత్సరంలోకి ప్రవేశించాయి. ఆస్ట్రేలియాలో సాయంత్రం 6.30 గంటలకు, జపాన్, ఉత్తరకొరియా, దక్షిణ కొరియాల్లో భారత కాలమానం ప్రకారం 8.30 గంటలకు నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం అయ్యాయి, అలాగే చైనా, మలేసియా, సింగపూర్, హాంకాంగ్, ఫిలిప్పీన్స్‌లో మన కాలమానం రాత్రి 9.30 గంటలకు, థాయిలాండ్,వియత్నాం, కాంబోడియాలు మన టైంను అనుసరించి రాత్రి 10.30 గంటలకు అక్కడ కొత్తసంవత్సరంలోకి ప్రవేశించాయి. అలాగే భారత్ తర్వాత 43 దేశాలు ఒకేసారి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతాయి. వాటిలోజర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపాదేశాలతోపాటు కాంగో, అంగోలా, కామెరూన్ వంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. చిట్టచివరి దేశంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేది అమెరికా సమోవా ద్వీపదేశం మాత్రమే.

**భారీ బందోబస్తు....**

కొత్త సంవత్సర వేడుకల మాటున ఎలాంటి ఉగ్ర చర్యలు, లేదా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు భారీ సంఖ్యలో బందోబస్తు ఏర్పాట్లుచేసారు. వేలాదిమందిని నియమించి ప్రధాన రోడ్లు, కూడళ్లలో గస్తీలు ముమ్మరంచేసారు. ఎలాంటి విపత్కరపరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు వీలుగా దేశరాజధానిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేసారు. వీటికితోడు ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కూడా అప్రమత్తం చేసారు. అదేవిధంగా కొత్తసంవత్సరం అంటేనే మందు చిందులు మామూలే. పబ్బులు, రిక్రియేషన్‌క్లబ్బులు, ఫామ్ హౌస్‌లలో పార్టీలతో ఎంజాయ్‌చేయడం ఆనవాయితీ. ఈసారి కూడా మితిమీరి మద్యంసేవించి అల్లర్లకు పాల్పడితే జైలు తప్పదన్న హెచ్చరికలతో ఎక్కడికక్కడ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.

# 'మనమిత్ర'లో ద్రవిడ యూనివర్సిటీ ఫలితాలు

**విజయవాడ, డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరు జిల్లా కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయం మొట్టమొదటి సారిగా యూనివర్సిటీ సెమిస్టర్ ఫలితాలను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విద్యార్థులకు విడుదల చేయనుంది. ఈ మేరకు యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు తెలియజేశారు. గురువారం ఉదయం 10 గంటలకు సెమిస్టర్ ఫలితాలను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విడుదల చేయనున్నారు. తద్వారా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు విడుదల చేసిన మొట్టమొదటి యూనివర్సిటీగా ద్రవిడ యూనివర్సిటీ గుర్తింపు పొందనుంది. సెమిస్టర్ ఫలితాల కోసం విద్యార్థులు తమ మొబైల్ ఫోనులోని మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు 9552300009కు హాయ్ మెసేజ్ చేసి ఫలితాలు తెలుసుకోవచ్చని తెలిపింది.

01-01Pg3exHMNWJQEKRP 3 GNT_01-01Pg3exHMNWJQEKRP.qxd 31/Dec/25 11:01 PM Page 1





## ద్రాక్షారామంలోని శివలింగం ధ్వంసం ఘటనపై సిఎం అసహనం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** పంచారామ క్షేత్రంలో ఒకటైన ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయం బయట స్వామివారి కొలను వద్దనున్న శివలింగాన్ని ఆగంతకులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. శివలింగాన్ని ధ్వంసం చేయడంపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై తాను జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో పాటు జిల్లా మంత్రితో మాట్లాడినట్లు సీఎంకు మంత్రి ఆనం వివరించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని సీఎం ఆదేశించారు. ఈ ఘటనపై దర్యాప్తు అంశాన్ని తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయంలో తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించింది. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర గోపురం సప్తగోదావరి నది ఒడ్డున ఉన్న కపాలేశ్వర స్వామి లింగాన్ని ధ్వంసం చేసినట్లు నిన్న ఉదయం స్థానికులు గుర్తించడంలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై పోలీసులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా హుటాహుటిన ద్రాక్షారామకు చేరుకుని ధ్వంసమైన శివలింగాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు రప్పించి.. ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,డిసెంబరు 31,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన అంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం,ఆనందం, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టిగల నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి అన్నారు.పాలనలో పారదర్శకత,ప్రజల అవసరాలకు ప్రాధాన్యం,సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య,వైద్య,మౌలిక సదుపాయాలు, ఉపాధి రంగాల్లో సీఎం పాలనలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు. రైతులకు ఆర్థిక భరోసా,యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత, పేదలకు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు.ప్రజల సహకారంతో 2026సంవత్సరం రాష్ట్రానికి స్వర్ణయుగంగా మారుతుందని,సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు విశ్వాసం వ్యక్తంచేశారు.

# 'వైకుంఠ' దర్శనానికి కొనసాగుతున్న భక్తులు



### - ఆన్‌లైన్ టోకెన్ ఉన్నవారికే దర్శనం కల్పిస్తున్న టిటిడి

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో భాగంగా రెండవరోజు బుధవారం భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ముందుగానే ఆన్‌లైన్‌లో ఇడిప్ స్లాట్ టోకెన్లు జారీచేసింది. ఈ టోకెన్లు పొందిన తెలుగు రాష్ట్రాల భక్తులేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ,ఒడిశ్శాకు చెందిన భక్తులు కూడా ఉన్నారు. వీరంతా ఆయారోజుల దర్శనాలకు సంబంధించి తిరుమలకు చేరు కుంటున్నారు. ఇలా కొండపైకి వచ్చిన భక్తులకు టిటిడి అధికారులు సాఫీగా, ప్రశాంతంగా మహాలఘులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా చక్కగా ఏర్పాట్లు చేశారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి రోజువారీగా 70వేలమందివరకు భక్తులకు దర్శనం చేయించేలా టోకెన్లు,విఐపి బ్రేక్ దర్శనాలు సదుపాయం కల్పించినా సరాసరి 70వేలమంది వరకు భక్తులు శ్రీవారిని వైకుంఠద్వారంలో దర్శించుకోగలుగు తున్నారు. బుధవారం సాయంత్రం వరకు 41వేలమంది భక్తులు మహాలఘులో వెంకన్నను దర్శించుకునేలా ఆలయ వర్గాలు చూశారు. జనవరి 1వతేదీ నూతన ఆంగ్ల సంవత్సరంలో కూడా (నేడు)తిరుమల ఆలయంలో వైకుంఠ ద్వారం తెరచివుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. భక్తుల సంఖ్యను గమనిస్తే పదిరోజులపాటు సరాసరి 7.50లక్షలమందికిపైగా వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా స్పష్టమవుతోంది. ఇంకా తిరుమలలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి భక్తులు భారీగా చేరుకుంటున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. కాగా బుధవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు బోర్డుసభ్యులతో కలసి ఆలయంలోపల క్యూలైన్‌లో భక్తులను పలకరించి దర్శనం వివరాలు, కంపార్టుమెంట్లలో కల్పించిన సౌకర్యాలు, లడ్డూ కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ లైన్లు తనిఖీ చేశారు. స్వయంగా భక్తులతో మాట్లాడి సౌకర్యాలపై, సేవలపై అడిగి తెలుసుకున్నారు. భక్తులు సేవలపై ఆనందం వ్యక్తం చేశారు. రోజుకు 4.80లక్షల లడ్డూలు తయారు చేస్తున్నామని, భక్తులకు అడిగినన్ని లడ్డూలు విక్రయిస్తున్నట్లు ఛైర్మన్ తెలిపారు. భక్తులు సంయమనంతో స్వామివారి దర్శనం.

# రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు



**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించనున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడిలేమల్లెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు.

# ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే 'కౌశలం'

### 24 లక్షల మందికి ఉపాధి కల్పించే దిశలో పోర్టల్

### నాలుగు నెలల్లోనే ఉద్యోగాలు లభించే అవకాశం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే దిశలో ఏపీ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.ఇంజినీరింగ్ పూర్తి వచ్చే విద్యార్థులకు,ఇప్పటికే ఇంజినీరింగ్ చేసి ఉన్నవారికి నాలుగు నెలల్లో ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా ఒక ఐటీ శాఖ ప్రణాళిక రూపొందించింది. అర్హతలను బట్టి అభ్యర్థులు, కంపెనీలు, జాబ్ అగ్రిగేటర్లకు వారధిలా కౌశలం పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. కౌశలంపై ప్రచారానికి జనవరి మొదటి వారంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, పుణె, ఢిల్లీ నగరాల్లో రోడ్ షోలు నిర్వహిస్తాం. ఐటీ కంపెనీలు, అగ్రిగేటర్లకు పోర్టల్ గురించి వివరిస్తాం. ఆయా కంపెనీల హెచ్‌ఆర్ మాడ్యూల్, ఐటీ శాఖ మాడ్యూల్‌ను అనుసంధానిస్తున్నాం. తద్వారా పోర్టల్‌లో డేటాను కంపెనీలు సులువుగా వాడుకోవచ్చు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) డేటాతోనూ పోర్టల్‌ను అనుసంధానిస్తాం. దీనివల్ల కౌశలం పోర్టల్‌లో నమోదైన వారికి ఏదైనా కంపెనీ, అగ్రిగేటర్ ఉద్యోగం కల్పిస్తే, ఆ సమాచారం అందుతుంది' అని ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని తెలిపారు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, నిరుద్యోగులుగా ఉన్నవారిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారు. సాంకేతిక నైపుణ్యాలు లేనివారికి ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. స్కిల్ కంపెనీలనూ పోర్టల్‌కు అనుసంధానించి, వారిద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానంలో నైపుణ్య శిక్షణ ఇప్పిస్తారు. రానున్న 4 నెలల్లో ప్రభుత్వం ఈ ప్రక్రియ చేపట్టనుంది. తర్వాత వారికి కంపెనీలతో నేరుగా మాట్లాడుకునేలా చూస్తుంది. పోర్టల్‌లో రిజిస్టరైన కంపెనీలు, అగ్రిగేటర్లతో సంక్రాంతి తర్వాత 'ఐటీ జాబ్ ఫెయిర్' నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. కౌశలం డేటాబేస్‌లోని అభ్యర్థులకు ఈ ఫెయిర్‌లోనే కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించవచ్చు. అర్హులకు అక్కడికక్కడే ఉద్యో గాలు ఆఫర్ చేయొచ్చు. ఇంజినీరింగ్ పూర్తిచేసి, చిరుద్యోగులుగా, నిరుద్యోగులుగా ఉన్న సుమారు 24 లక్షల మంది సమస్త సమాచారాన్ని అందులో ఉంచింది. నిరుద్యోగ యువత వివరాలను ఆర్టీజీఎస్‌లోని డేటాలేక్ ద్వారా సేకరించి, క్షేత్రస్థాయిలో అధికారులు ఇప్పటికే పరిశీలించారు.రాష్ట్రంలో ఇంజినీరింగ్ పూర్తిచేసి, ఎక్కడా ఉపాధి లభించని, ఒకవేళ ఉద్యోగం చేస్తున్నా అర్హతకు తగని వృత్తి(అండర్ ఎంప్లాయిమెంట్)లో ఉన్నవారిని ఐటీ శాఖ గుర్తించింది. ఆ వివరాలను 'కౌశలం'లో అందుబాటులో ఉంచింది. ప్రైవేటు కంపెనీలు తమ అవసరాలకు సరిపడా స్కిల్స్ ఉన్నవారిని అందులోంచి ఎంపిక చేసుకోవచ్చు. ఉద్యోగాలు కల్పించే కంపెనీలు, నైపుణ్య శిక్షణ ఇచ్చే సంస్థలు, టెస్టింగ్ ఏజెన్సీలు, అభ్యర్థులు, అగ్రిగేటర్లను ఒకే వేదికపైకి తెచ్చేలా ప్రభుత్వమే ఓ సంస్థను ఏర్పాటు చేయడం విశేషం. పోర్టల్‌లో ఇంకా నమోదుకాని వారుంటే, నేరుగా రిజిస్టర్ చేసుకోవచ్చు. పోర్టల్‌లో నమోదైన ప్రతి ఒక్కరికీ ఐటీ శాఖ ఒక లాగిన్‌ను కల్పించింది. అందులో వారికి ఓ వెబ్‌పేజీ ఉంటుంది. లాగిన్ కాగానే సిస్టమ్ జనరేటెడ్‌గా వచ్చే హోంపేజీలో అభ్యర్థి, తండ్రి పేరు, కమ్యూనికేషన్ అడ్రస్, ఈమెయిల్ అడ్రస్, ఫోన్ నంబర్, విద్యార్హతలు, ధ్రువీకరణ పత్రాలు, కోర్సు ఉత్తీర్ణులైన సంవత్సరం.

# తిరుమల సమాచారం

## వైకుంఠద్వాదశిన చక్రత్తాళ్వార్‌కు పవిత్ర చక్రస్నానం

### - పుణ్యస్నానాలతో పునీతులైన భక్తులు



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠద్వాదశి పర్వదినాన బుధవారం ఉదయం శ్రీవారి పుష్కరిణిలో చక్రత్తాళ్వార్ చక్రస్నాన మహోత్సవం జరిపించారు. బుధవారం తెల్లవారు జామున విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు. శ్రీభూవరాహ స్వామి ఆలయం ముఖమండపంలో శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం చేశారు. అనంతరం వివిధ పాశురాలను చిన్నజియ్యర్‌స్వామి పఠించారు. చక్రస్నానసమయంలో అర్చకులు కర్పూరహారతులిచ్చారు. శేషాచలంలోని 66కోట్ల తీర్థాలలో స్వామివారి పుష్కరిణి అత్యంత పవిత్రమైనది.ఈ కార్యక్రమంలో చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యురాలు పనబాకలక్ష్మి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు పాల్గొన్నారు.

## వైకుంఠద్వాదశిన పరిమితంగానే వివిపిలకు దర్శనం



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాల్లో రెండవరోజు ద్వాదశిన బుధవారం వేకువజామున పరిమితంగానే ప్రముఖులకు బ్రేక్ దర్శనాలు కల్పించారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా రావడంతో వారితోబాటు మరో ఐదుమందికి వైకుంఠద్వార దర్శనాలు చేయించారు. బుధవారం ఉదయం ఎంపి మాగుంట శ్రీనివాసులు,ఎంఎల్‌ఎ డి.జనార్ధన్, సినీనటుడు శ్రీనివాస్‌రెడ్డి, నటి అంజలి, దర్శకుడు మారుతి తదితరులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. తొలిరోజు వైకుంఠ ఏకాదశిన అర్ధరాత్రివరకు 67,053మంది భక్తులకు దర్శనం చేయించారు. హుండీ ఆదాయం 2.25కోట్లు చేకూరింది.అయితే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ఆన్‌లైన్‌లో దర్శన టోకెన్లు జారీచేయడంతో రోజుకు 70వేలమంది భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు కలిగింది. రేపటి నుండి సాధారణ సర్వదర్శనంలో సామాన్య భక్తులందరికీ వైకుంఠద్వార దర్శనాలు చేయించేలా పటిష్టంగా ఏర్పాట్లు చేశారు. ఈ దర్శనాలపై భక్తులను అను మతించే విషయంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, టిటిడి ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయవర్గాలు ప్రణాళికా బద్ధంగా చూడనున్నారు.

## టిటిడి విద్యాదానట్రస్ట్‌కు రూ.కోటి విరాళం



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలైన భక్తులు భారీగా విరాళాలందిస్తున్నారు. పవిత్రమైన వైకుంఠద్వాదశిన బుధవారం ఉదయం గుంటూరుకు చెందిన విజ్ఞాన్స్ సంస్థల అధినేత లావు రత్తయ్య శ్రీవేంకటేశ్వర విద్యాదానట్రస్ట్‌కు కోటి రూపాయలు విరాళం అందించారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును కలసి ఈ విరాళం డిడిని అందజేశారు. దాతను ఛైర్మన్ బిఆర్‌నాయుడు అభినందించారు.

## టిటిడి పథకాలకు రూ.20లక్షలు విరాళం

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు,ట్రస్ట్‌లకు దాతలు విరాళా లందిస్తున్నారు. బెంగుళూరుకు చెందిన ఎస్పీమైక్రోసర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బుధవారం సాయంత్రం బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి 10,07,777 రూపా యలు డిడిని, తమిళనాడు రాష్ట్రం శివకాశికి చెందిన స్టాండర్డ్ మ్యాచ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీవేంకటేశ్వర గోసంరక్షణట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు డిడిని విరాళంగా అందించారు.

## ఎస్వీగోశాలకు ఎండు గడ్డి విరాళం

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని ఎస్వీగోశాలలో ఉన్న గోవులకు అవసరమైన ఎండుగడ్డిని టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ విరాళమిచ్చారు. 8లారీల ఎండుగడ్డిని ఎస్వీగోశాల డైరెక్టర్ డాక్టర్ ఏవిఎస్ శివకుమార్‌కు బుధవారం అందజేశారు. తన కుటుంబసభ్యులతో కలసి జ్యోతులనెహ్రూ పశుగ్రాసాన్ని ఎస్వీగోశాల డైరెక్టర్‌కు అందించి, మూగజీవులకు ఆహారం అందించాలనే సంకల్పంతో కాకినాడ నుండి పశుగ్రాసాన్ని శ్రీనివాసా సేవాట్రస్ట్, జ్యోతుల నెహ్రూ ట్రస్ట్ నుండి తీసుకువచ్చి ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
సుమారు రూ.4.50 లక్షల విలువ గల 11 పనులకు నిట్ నెం. 80-90/టిఒ/టెండర్స్/2025-26, తేది: 29.12.2025 ద్వారా టెండర్లు ఆహ్వానించటమైనది. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 17.01.2026 వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) విభాగము, బాపట్ల.
DIPR.NO. 18601/CL/ADVT/1/1/2022-23 తేది: 31.12.2025

## టిటిడి కొనుగోళ్ల వ్యవహారాలపై అవగాహన లేదు

### - నెయ్యిసరఫరాలో అవకతవకలపై ఎలాంటి సమాచారం లేదు : టిటిడి బోర్డు సభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి




**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులో తాజాగా సిబిఐ సిట్ అధికారులు మళ్ళీ దర్యాప్తు కొనసాగిస్తున్నారు .కల్తీ నెయ్యి వ్యవహారంలో బుధవారం ఉదయం నెల్లూరులోని ఆమె నివాసంలో సిట్ అధికారులు వెళ్ళి ఎంఎల్‌ఎ, టిటిడి బోర్డు సభ్యురాలు(గత పాత బోర్డులోనూ సభ్యురాలుగా కొనసాగిన)వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని విచారణ చేశారు. సుదీర్ఘంగా ఆమెను పలు అంశాలపై విచారణ చేసి సమాచారం రాబట్టారనేది తెలుస్తోంది. గత బోర్డులో నాలుగునెలలపాటు టిటిడి కొనుగోళ్ళ కమిటీలో సభ్యురాలిగా ఆమె కొనసాగారు కూడా. తనకు టిటిడి కొనుగోళ్ళకు సంబంధించిన వ్యవహారంలో పూర్తిగా అవగాహన లేదని చెప్పినట్లు సమాచారం. ఇప్పుడు కల్తీనెయ్యి వ్యవహారంలో మళ్ళీ దర్యాప్తు జోరుగా మొదలుపెట్టారు. సిట్ అధికారులు బుధవారం ఉదయం నెల్లూరులోని ఆమె ఇంటికి చేరుకుని ప్రత్యేక బృందం పూర్తిగా రోజంతా సుదీర్ఘంగా ప్రశ్నలు సంధించారు. టిటిడిలో ఆమె బోర్డు సభ్యురాలుగా పాత్ర, కొనుగోళ్ళ విధా నాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆమె బోర్డు సభ్యురాలుగా కొనసాగి కొనుగోళ్ళ కమిటీలోనూ నాలుగునెలలుపాటు సభ్యురాలిగా ఉన్నట్లు తేల్చారు. ఆ సమయంలో కమిటీ పనితీరు, మిగిలిన సభ్యులు గురించి ఆరాతీసి కొంత సమాచారం రాబట్టినట్లు తెలిసింది. కొనుగోళ్ళపై ఎవరి నిర్ణయాలు మేరకు ఆమోదం తెలిపేవారని సమాచారం సేకరించడం విశేషం. టిటిడిలో కొనుగోళ్ళ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో తాను కలుగజేసుకోలేదని, అవగాహన లేదని చెప్పినట్లు తెలిసింది. ఆరున్నరేళ్ళక్రిందట జరిగిన విష యాలను ఇప్పుడు గుర్తుచేసుకోవడం కష్టమని కూడా ఆమె సిట్ అధికారులకు వివరణ ఇచ్చినట్లు తెలిసింది. నెయ్యి సరఫరాలో అవకతవకలు గురించి అప్పట్లో తనకు ఎలాంటి సమాచారం అందలేదని స్పష్టం చేయడం విశేషం. ఇప్పుడు సిట్ దర్యాప్తులో ఇంకెందరి పేర్లు తెరపైకి రానున్నాయనేది మాత్రం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది.

## నరేగా చట్టాన్ని మార్చి కేంద్రం పేదల పొట్టకొడుతోంది: రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషితో, కాంగ్రెస్ హయాంలో ఈ చట్టానికి బీజం పడిందని, దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈ పథకాన్ని ప్రధాని మోదీ నిర్వీర్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గత 20 ఏళ్లలో ఉపాధి హామీ ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్లు నిధులు వచ్చాయని, పేదలకు అండగా నిలిచిన ఈ పథకానికి మోదీ ప్రభుత్వం ఖివీబీ జీ రామ్ జీఖి పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టం తూట్లు పొడుస్తోందని షర్మిల విమర్శించారు. కాంగ్రెస్ తెచ్చిన చట్టానికి, బీజేపీ తెచ్చిన కొత్త చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు.కొత్త చట్టం ప్రకారం ఉపాధిని హక్కుగా కాకుండా, కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా మార్చారని ఆమె మండిపడ్డారు. గ్రామసభలకు ఉండాల్సిన నిర్ణయాధికారాన్ని ఢిల్లీ చేతుల్లో పెట్టారని, 100 రోజుల పని దినాలను కుదించి, నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదికి 60 రోజులు పని లేకుండా చేయడం, ఎంపిక చేసిన ప్రాంతాల్లోనే పనులు కల్పించడం వంటి నిబంధనలు పేదలకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు, కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేందుకే కేంద్రం ఈ కొత్త విధానాన్ని తెచ్చిందని విమర్శించారు.

## సిఎం చంద్రబాబు ఎసిబి కోర్టు తీర్పు పత్రాలు వెల్లడించాలంటూ హైకోర్టులో పిటిషన్

### - కేసు వివరాలను సమర్పించమని రాష్ట్ర సిఐడికి హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,డిసెంబరు 31, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై గతంలో నమోదైన కేసుల తీర్పు ప్రతులను పొందేందుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన విన్నపాన్ని కోర్టు తిరస్కరించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించమని ఏపీ సీఐడీని హైకోర్టు ఆదేశించింది. అనంతరం, విచారణను వారం రోజుల వరకు వాయిదా వేసింది. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ నెట్ సంబంధిత కేసులు నమోదు చేసింది. వీటిలో ఫైబర్ నెట్ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు రద్దు చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కూడా సీఐడీ 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్'ని కారణంగా చూపుతూ నోటీసు జారీ చేసింది. ఈ క్రమంలో, సువర్ణరాజు ఈ కేసుల రికార్డులు, తీర్పు ప్రతులను తనకు అందించమని అడిగినా, ఏసీబీ కోర్టు నిరాకరించింది. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.

## మరింత విస్తృతంగా హిందూ ధర్మప్రచారం

### - సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా చేపట్టాలని, ఇందుకు ప్రణాళికలు రూపొందించాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆదేశించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో, ఎస్సీ ఎస్టీ వెనుకబడిన కాలనీల్లో హిందూ ధర్మం గురించి మరింతగా ప్రచారం చేయాలని సూచించారు. బుధవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, టిటిడి బోర్డు సభ్యులు జానకిదేవి, నరేశ్‌కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్ ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
Kakinada Municipal Corporation
'e' PROCUREMENT TENDER NOTIFICATION
Roc.No. 8977/2025/E4, Dt: 30-12-2025
Tenders invited through ap e procurement platform for **28 works with an estimated cost value of Rs. 411.61 Lakhs** from the eligible contractors.
**Last date and time for downloading for 13 works: Dt 20-01-2026 upto 10-00 AM**
**Last date and time for downloading for 15 works: Dt 27-01-2026 upto 10-00 AM** Further details can be seen at 'e' procurement market place @ **www.apeprocurement.gov.in**
Request for Proposal (RFP) - Offline Tenders
Kakinada Municipal Corporation invites offline tender Request for proposal from interested Agencies/Firms/Companies/ Individuals for
1 Beautification, Operation and Maintenance of Street Lighting Infrastructure and Traffic Safety Works for Jagannaickpur and NTR Bridges under Build-Operate- Transfer (BOT) Model in Kakinada Municipal Corporation.

| | |
|---|---|
| RFP issue Start Date and Time | : 01-01-2026 11.00 AM |
| Pre-Bid Meeting Date and Time | : 05-01-2026 at 04.30 PM |
| RFP issue End Date and Time | : 07-01-2026 up to 5.00 PM |
| RFP document receiving Date and Time | : 08-01-2026 up to 5.00 PM |
| Opening of Technical Bids Date and Time | : 09-01-2026 at 11.00 AM |

2. Development, Operation, Training and Skill Development for Water Sports, Kayaking Club and Allied Activities in the Boat Club Park of Kakinada Municipal Corporation under Public Private Partnership (PPP) Mode
3 Development, Operation, Training and Skill Development for Water Sports, Kayaking Club and Allied Activities in the Vivekananda Park of Kakinada Municipal Corporation under Public Private Partnership (PPP) Mode
4. Development, Operation & Maintenance of Theme Park (Sri Inti Satyanarayana Memorial Park) in Kondayyapalem Stretch Kakinada, under Public-Private Partnership (PPP) Mode in Kakinada.
5. Development, Operations & Maintenance of Convertible Indoor Stadium and Park at Suresh Nagar, Kakinada on Public Private Partnership (PPP) mode in Kakinada Municipal Corporation
6 Establishment, Operation & Maintenance of Kayaking Club and Water Sports Training Centre with Allied Activities in an extent of four (04) Acres at NTR Beach, Kakinada on Public Private Partnership (PPP) mode at Suryaraopeta in Kakinada Rural.
Interested agencies who is having financial capability and technical competency to perform this assignment may offer their bid and the detailed Request for Proposal (RFP) document can be obtained from the 0/0 Superintending Engineer, Kakinada Municipal Corporation by paying Rs.10,000/- for each individual work in **Sl No. 1 to 5** which is non- refundable in the form of DD drawn in favor of the Commissioner, Municipal Corporation at any Nationalized Bank payable at Kakinada., for work in **Sl No.6** pay Rs. 10,000/- non-refundable in the form of DD drawn in favor of The Managing Director, Kakinada Smart City Corporation Limited.

| | |
|---|---|
| RFP issue Start Date and Time | : 01-01-2026 11.00 AM |
| Pre-Bid Meeting Date and Time | : 12-01-2026 at 04.30 PM |
| RFP issue End Date and Time | : 20-01-2026 up to 5.00 PM |
| RFP document receiving Date and Time | : 21 -01-2026 up to 5.00 PM |
| Opening of Technical Bids Date and Time | : 22-01-2026 at 11.00 AM |

For any Queries Contact: 0/0 Superintending Engineer, Kakinada Municipal Corporation in working hours.
**Mobile No: 9959799135, 9849906516, Mail: kmcengineeringsection@gmail.com**
Sd/- xxxxxx,
Commissioner(FAC), Municipal Corporation, Kakinada

వార్త

మనం ఎప్పుడూ ఏదో ఒకటి ఆశిస్తూనే ఉంటాం. ఆశ నెరవేరినా నెరవేరకపోయినా మనిషిలో ఆశ చావదు. ఒక ఆశ నెరవేరితే మరొకటి ఉంటుంది. జీవితమే ఆశల వల. అదే దు:ఖానికి కారణం.

-సెసిల్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం

బాధపడుడే తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళన బాటపడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుల్లికుల్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి కూడా సిద్ధపడతారే తప్ప తమను దగాచేసిన వారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించలేకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా సకాలంలో యూరియా లాంటిఎరువులు సరఫరా చేయడంలో పాలకపెద్దలు విఫలమైనా నకిలీ, నాసిరకం క్రిమిసంహారక మందులతో మోసపోయినా తమ కర్మకు తాము బాధపడుతూ మనోరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.అవి అక్కడక్కడ సమస్యలు వచ్చినప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరుగుతున్న సంఘటనలు లేవనే చెప్పొచ్చు. ఆరుగాలం అష్టకష్టాలుపడి పండించి తెచ్చిన పంటను అమ్ముకోవడంలో వారుపడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. దేశవ్యాప్తంగా పరిశీలించినా అధికశాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలు నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచిఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్లు ఈ దళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లోనూ దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీ, నాసిరకమో అయితే రైతులు కుప్పకూలిపోతున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను దగా చేసిన వారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తేలేదని, పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటలా వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నా ఈ నకిలీ విత్తనాల వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. యేడాది యేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారులు దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నారు. ముఖ్యంగా వాణిజ్య పంటలైన పత్తి, మిరప లాంటి విత్తనాలతో మోసపోయినప్పుడు రైతులు కోలుకోలేకపోతున్నారు. కూరగాయలకు సంబంధించిన నకిలీ విత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు లాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లోకి తెప్పించుకొని ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడంలేదు. అన్ని నగరాల్లోనూ, పట్టణాల్లోనూ బహిరంగంగానే జరుగుతున్నది. మొన్న ఖరీఫ్‌లో కూడా భారీఎత్తున ఈ నకిలీ విత్తనాలు రైతులను నిలువునా ముంచాయి. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈనకిలీ వ్యాపారులపై ఆధారపడడం తప్పడం లేదు. ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా, వ్యవసాయ శాఖ అధికా రులన్నా భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకుఇతర కారణాల కంటే అసలు విత్తన చట్టమే రైతులకంటే దళా రులకే ప్రయోజనకరంగా ఉండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. కొత్త పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. ఎట్టకేలకు ఇటీవల కేంద్రప్రభుత్వం ఈ చట్టంలో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నాలు ఆరంభించింది.ఈ మేరకు దేశవ్యాప్తంగా అభిప్రాయాలు సేకరిస్తున్నది. వాస్తవంగా మన దేశంలో విత్తనచట్టం 1966 నాటిది. 1983లో విత్తననియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరీక్షించాల్సిన చట్టం 1986లో తీసుకువచ్చారు. ఎన్నిచట్టాలు తెచ్చినా, మరెన్ని నిబంధనలు విధించినా అవి విత్తన కంపెనీలకు, మరికొందరు దళారులకు ప్రయోజనకరంగా ఉన్నాయనే విమర్శలు ఏనాటి నుంచో ఉన్నాయి. మన దేశంలో అసలు విత్తనాలు ఎలా తయారు చేస్తున్నారు? వారికున్న వనరులు ఏమిటి? సిబ్బంది ఎంత?తదితర వివరా లేమీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం, పర్యవేక్షించకపోవడంతో ఈ దురదృష్టపు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమే కాదు, రైతులను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనా లాంటి దేశంలో వారు తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ, నాసిరకం విత్తనాలు లేకుం డాపోయాయి. ప్రభుత్వమే నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో అధికశాతం విత్తనాల్లో మోసపోయినవారే ఉన్నారు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యమే కాదు కావల్సింది చేతల్లో చూపాలి. అందుకు ముందుగా రైతులకు రక్షణగా ఉండే విత్తన చట్టమే ఈ సంక్షోభానికి కొంత పరిష్కారం.

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



ఎడ్వర్డ్

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ

కోవిడ్‌లాంటి విపత్కర పరిస్థితులలోను గ్రామీణ రైతులకు, పని చేసేవారికి బువ్వ పెట్టింది ఉపాధి. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణకు ఉపాధిహామీనే ఒకముఖ్యమైన మూల స్తంభంగానిలిచింది అయితే ఇప్పుడు తెచ్చిన బిల్ రాష్ట్రాల పైన కొంత భారం మోపుతున్నాయి. వాటిని తెలంగాణ లాంటి రాష్ట్రాలు ఎలా ఎదురుకోవాలి? అంటే తెలంగాణ లాంటి రాష్ట్రాలు ముందు ఒక సలహా సంఘాన్ని ఫామ్ చేయాలి. అంత మాత్రమే కాదు గ్రామాలలో ఎక్కువగా కమ్యూనిటీ మొక్కల పెంపకంను చేపట్టాలి. దీనివల్ల ఎక్కువమంది ఒకే దగ్గరపనిచేయడానికి వీలు అవుతుంది. ఆ కమ్యూనిటీ స్థలాలలో పండ్ల తోటల పెంపకం, కురాగాయాల పెంపకం చేపట్టాలి.చిన్నగ్రామ పంచాయతీలకుఆర్థికదన్నుగా అదిఉపయోగపడుతుంది. ముఖ్యంగా నీటి కుంటల నిర్మాణం చేసి, చేపల పెంపకం చేపట్టాలి.

- భారత అవినాష్, జనగామ

### నిబంధనలతో ఎండిపోతున్న రైతు

వ్యవసాయాన్నిఆదుకోవాలనే లక్ష్యంతోరూపొందిన మద్దతు ధరవ్యవస్థే నేడు రైతుకు భారంగా మారుతోందాఅన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సోయాబీన్‌రైతుల విషయంలో నాఫెడ్ అమలు చేస్తున్న నాణ్యతా నిబంధనలు ఈ సందేహాలకు బలం చేకూరుస్తున్నాయి.అకాలవర్షాల కారణంగా పంట తడిసి రంగు మారిందన్న కారణంతోనే ప్రభుత్వ కొనుగోళ్ల నుంచి రైతులను దూరం పెట్టడం ఎంతవరకు సమంజసం?రైతు పంటను పండిస్తాడుగానీ వర్షాన్ని ఆపలేడు. ప్రకృతి ప్రతికూల పరిస్థితుల వల్ల వచ్చిన నష్టానికి రైతునే బాధ్యుడిగా చేయడం విధానపరమైన లోపమే. వ్యవసాయం లాభసాటిగా లేకపోతే రైతు వ్యవసాయాన్ని వదిలివేయడం తప్ప మరొక మార్గం ఉండదు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### తీవ్ర శిక్షలు పడాలి

ఇండియాలో ప్రతిఎనిమిది నిమిషాలకు ఒకచిన్నారి తప్పిపోతున్నట్లు అంచనా. వాళ్లలో చాలా మంది ఆచూకీ ఎప్పటికీ తెలియట్లేదు. అభం శుభం తెలియని పిల్లలను అపహరించి సొమ్ము చేసుకుంటూ, కన్నవారికి గర్భశోకం మిగుల్చుతున్న కిరాతకుల్ని కనిపెట్టి, కటకటాల వెనక్కి నెట్టి, తీవ్ర శిక్షలు పడేలా చేయాలి.

- మా. శ్రీ. రాజు, పాల్వంచ

### ప్రమాదకరంగా ప్లాస్టిక్

ప్రస్తుత కాల వాతావరణం, పర్యావరణ రక్షణకు ప్లాస్టిక్,పాలిథిన్ సంచుల విపరీత వినియోగం చాలా ప్రమాదకరంగా ఉన్నది.ప్రభుత్వం లేక సంస్థలు వాటివాడకం తగ్గించాలని ప్రచారం బాగానే ఉంటోంది. విక్రయాల్లో వాడిన వారు వారి వ్యాపారం కోసం వాడకం జరుగుతున్నది. ప్రజలు సదుపాయం కోసం తెలిసినా వాడుతున్నారు. సంచుల విషయంలో ప్రత్యామ్నాయ ఇతర పదార్థాలతో చేసిన ఉత్పత్తులను కేవలం కొన్ని చోట్ల స్వల్పంగా ప్రదర్శనలేక పరిచయం వరకే పరిమితం అవుతున్నది. పూర్తి స్థాయిలో పరిష్కారంకోసం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఈ కొత్తరకం సంచులు లేక మెటీరియల్ తయారీని దేశస్థాయిలో పెంచాలి. ఉత్పత్తి కోసం పరిశ్రమలను ముందుకు వచ్చే వారికి ప్రోత్సహిస్తూ వారికి అమ్మకం కోసం రాష్ట్రప్రభుత్వాలు ద్వారా మార్కెట్‌ను పెంచాలి. దీనికి ఇతరశాఖల ద్వారా ప్రజాప్రకటన ఇస్తే తప్పనిసరిగా ప్రజలు వాటినేకొంటారు.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### కాలుష్య కోరల్లో ఢిల్లీ

దేశరాజధాని ఢిల్లీ మరోసారి వాయుకాలుష్య కోరల్లో చిక్కుకుంది. ప్రతి ఏడాది శీతాకాలం ప్రారంభంలో పొగమంచు, వాహనాల ఉద్గారాలు, పారిశ్రామిక వ్యర్థాలు, పంట అవశేషాల దహనం కలిపి నగరాన్ని ముసిరేస్తాయి. ఈసారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. పంజాబీ బాగ్ వద్ద ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)మార్క్ దాటటం ద్వారా హాజర్డస్ స్థాయికి చేరింది.అంటే,ఈగాలి పరిస్థితుల్లో సర్వసాధారణ ప్రజలు మాత్రమేకాదు, ఆరోగ్యవంతులైనా ఊపిరిపీల్చడం కష్టమవుతుంది. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు శ్వాససంబంధ వ్యాధులున్న వారికిది ప్రాణాంతకమని వైద్య నిపుణులు హెచ్చ రిస్తున్నారు.

- కె.సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

### ప్రైవేట్ బస్సులను నియంత్రించాలి

ప్రస్తుతం రోడ్లపై ప్రైవేట్ బస్సుల సంఖ్య పెరుగుతున్నందున వాటిపై కఠినమైన నియంత్రణ అవసరం. ప్రభుత్వం, రవాణా శాఖలు ప్రైవేట్ బస్సుల లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్‌లు, బీమా పత్రాలు వంటి అంశాలను నిరంతరం తనిఖీ చేయాలి. డ్రైవర్లు సరైన అర్హతలు, అనుభవం కలిగి ఉండాలి. బస్సుల సాంకేతిక స్థితి, టైర్లు, బ్రేకులు,లైట్లుమొదలైన వాటిని సమయానుకూలంగా పరిశీలించాలి.అలాగే బస్సుల్లో అధిక వేగం, ఓవర్‌లోడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్‌ను కఠినంగా నిషేధించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి **ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు?

**అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న వేలాది ఉద్యోగాలు కాకుండా 450 అధ్యాపకుల పోస్టుల్ని మాత్రమే భర్తీ చేస్తారని పలు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అది కూడా కాంట్రాక్ట్, పార్ట్‌టైం అధ్యాపకులను మిన హాయించి అంటే ఇక నిరుద్యోగులకు మిగిలే పోస్టులుఎన్ని? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో మరొకసారి ఖాళీలను గుర్తించి పూర్తి స్థాయిలో యూనివర్సిటీ అధ్యాపకుల్ని భర్తీ చేసినప్పుడే బడుగు, బలహీనవర్గాలకు నాణ్య మైన విద్యను అందించినట్లు అవుతుంది. కేంద్రం,యూజీసీ నుండి రావాల్సిన నిధులు కూడా సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా, ఆశ్రిత పక్షపాతం లేకుండా యూనివర్సిటీల్లో ఆచార్యుల నియామకాలు చేప ట్టాలన్న నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేయాలి. అదేవిధంగా ఇటీవలజరిగిన పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు జరి గాయన్న అంశంపై యూనివర్సిటీ అధికారులు స్పందించి అర్హులైన ఉద్యోగార్థులకు న్యాయం చేయాలి.**

యం.అర్జున్

ఓయూ అంటేనే అనేక సామాజిక ఉద్యమాలకు పురిటిగడ్డ. వందేమాతర ఉద్యమం నుండి మొదలుకుని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు సాగిన మలిదశ ఉద్యమానికి సారధి. ఇక్కడ చదివే విద్యార్థుల్లో ఎక్కువ శాతం బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన వారే. రాష్ట్రంలోని నలుమూలల నుండి నాణ్యమైన విద్యను అభ్యసించడానికి ఇక్కడికి వస్తుంటారు. అటువంటి యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేయక పుష్కర కాలం దాటింది.దాదాపు 75 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, త్వరలో నియామకాలు ఉంటాయన్న వార్తలు నిత్యకృత్యం అయ్యాయి. కానీ కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే ఉస్మానియా యూనివర్సిటీలో పార్ట్ టైమ్ అధ్యాపకుల కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. అందులో విధి విధానాలపై స్పష్టత లేదు. ఏదో నోటిఫికేషన్ ఇచ్చామంటే ఇచ్చామన్నట్టు ఉంది. సిలబస్ లేకుండా పరీక్షల్ని నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా నిర్వహించిన పరీక్షల్లో అభ్యర్థికి వచ్చిన మార్కుల ఆధారంగా కాకుండా, హాజరైన ప్రతి ఒక్కర్ని ఇంటర్వ్యూకు పిలవడం జరిగింది. అసలు పెట్టిన పరీక్షకు ఎన్ని మార్కులు కేటాయించారు.? పీజీ, పీహెచ్‌డితో పాటు నెట్,సెట్ లాంటి వాటికి ఎన్ని మార్కులను కేటాయించారో స్పష్టత లేదు. వాస్తవానికి యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టుల్ని యూజీసీ నియమ, నిబంధనల ప్రకారం భర్తీ చేయాల్సి ఉంటుంది. కానీ వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. చాలా డిపార్ట్మెంట్లల్లో పీహెచ్‌డి పూర్తి చేసి నెట్/ సెట్ వంటి వాటిల్లో అర్హత సాధించిన వారికి కాకుండా సామాజిక సమీకరణల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్టు ఉందని పలువురు అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఓయూ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి పలు హామీలు ఇవ్వడం జరిగింది. అందులో ప్రధానంగా ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని దాన్ని కాపాడుకోవాలని చెప్తూ అభివృద్ధికి 1000 కోట్ల రూపాయల్ని మంజూరు చేస్తూ జీవోను కూడా విడుదల చేశారు. దీంతో పాటు నియామకాల్ని బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం లేకుండా, కుల, మతాలకు అతీతంగా చేపట్టాలని తెలిపారు. రెగ్యులర్ పోస్టులు దేవుడెరుగు..కనీసం పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్ని కూడా కుల, మత, వర్గ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారంటే ముఖ్యమంత్రిమాటలకు తను నమ్మిన యూనివర్సిటీ అధికారులు ఇచ్చే విలువ ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీల్లో అధ్యాపకుల భర్తీకి జీవో నం.21 తీసుకు వచ్చింది. ఈ జీవోలో వంద మార్కులకు గాను డిగ్రీ, పీజీలతోపాటు పీహెచ్‌డికి కూడా మార్కుల్ని కేటాయించారు.



వివిధ సబ్జెక్టుల్లో జాతీయ స్థాయిలో నెట్ ఉత్తీర్ణతకు, రాష్ట్ర స్థాయిలో సెట్ ఉత్తీర్ణతకు కూడా మార్కుల్ని కేటాయించారు. వాస్తవానికి దేశవ్యాప్తంగా నిర్వహించే నెట్‌లో ఉత్తీర్ణత సాధించడం, రాష్ట్రస్థాయిలో నిర్వహించే సెట్‌తో పోల్చితే కొంత కఠినంగా ఉంటుంది. కనీసం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ జీవో 21 ప్రకారం పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల భర్తీ చేయకపోవడం శోచనీయం. నియామకాలు పారదర్శకంగా, పోటీ ఆధారంగా జరగాలి. ఇలా జరగకుంటే యూజీసీ నిబంధనల ప్రకారం నెట్/సెట్, పీహెచ్‌డి వంటి అర్హతలు సాధించిన అభ్యర్థులకు అవకాశాలులేకుండా పోతాయి. తెలంగాణలో వేలాది మంది అభ్యర్థులు జేఆర్ఎఫ్, నెట్ ఉత్తీర్ణతతో పాటు పీహెచ్‌డి పూర్తి చేసి అధ్యాపక ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. వారికి కాదని ఇంటర్వ్యూ ప్యానెల్లో ఉన్న వారు మా కులంవాడని, మా మతం వాడని,మా ప్రాంతం వాడని, లేదా మా భావ జాలం వాడని ఇష్టం వచ్చినట్టు అభ్యర్థుల్ని ఉద్యోగాలకు ఎంపిక చేస్తే ఇక మెరిట్ సాధించిన వారి పరిస్థితి? ఇది ఇలా ఉంటే ప్రభుత్వం రెగ్యులర్ అధ్యాపకుల భర్తీ కోసం తీసుకువచ్చిన జీవో 21లో కొన్ని మార్పులు చేయాలని ఉద్యోగార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారి సూచనలకు సానుకూలంగా స్పందించి యూజీసీ నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేస్తే వేలాది మంది అభ్యర్థులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. తెలంగాణ యూనివర్సిటీలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడాలంటే, అత్యుత్తమ ప్రతిభావంతులైన అధ్యాపకులను భర్తీ చేయాల్సి ఉంటుంది. లేదంటే ప్రభుత్వ యూనివర్సిటీలు రాజకీయ నిరుద్యోగ పునరావాస కేంద్రాలుగా మిగిలే ప్రమాదంఉంది. ఇంతవరకు అన్ని వర్సిటీల్లో పూర్తి స్థాయి పాలక మండళ్లు కొలువుతీరలేదు. అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న వేలాది ఉద్యోగాలు కాకుండా 450 అధ్యాపకుల పోస్టుల్ని మాత్రమే భర్తీ చేస్తారని పలు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి అది కూడా కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులను మినహాయించి అంటే ఇక నిరుద్యోగులకు మిగిలే పోస్టులుఎన్ని? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో మరొకసారి ఖాళీలను గుర్తించి పూర్తి స్థాయిలో యూనివర్సిటీ అధ్యాపకుల్ని భర్తీ చేసినప్పుడే బడుగు, బలహీనవర్గాలకు నాణ్యమైన విద్యను అందించినట్లు అవుతుంది. కేంద్రం,యూజీసీ నుండి రావాల్సిన నిధులు కూడా సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుంది. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా,ఆశ్రిత పక్షపాతం లేకుండా యూనివర్సిటీల్లో ఆచార్యుల నియామకాలు చేపట్టాలన్న నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేయాలి. అదేవిధంగా ఇటీవలజరిగిన పార్ట్ టైమ్ అధ్యాపకుల నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న అంశంపై యూనివర్సిటీ అధికారులు స్పందించి అర్హులైన ఉద్యోగార్థులకు న్యాయం చేయాలి. ●

# ప్రశాంత కుటుంబాలే విశ్వశాంతికి పునాదులు!

బి.మధుపాళి

డిజిటల్ యుగంలో భూమి ఓ కుగ్రామం అయింది. దేశ సరిహద్దులు రేఖలుగానే మిగిలిపోయాయి. దేశ యువత ప్రపంచ దేశాలకు విస్తరిస్తున్నారు. వసుధైక కుటుంబ భావనలు వ్యాప్తి చెందుతున్నాయి. భాష, యాస, కుల, మత, వర్ణ, వర్గ, జాతి లాంటి విభేదాలు మరిచి, అంతర్జాల వలయంతో అనుసంధానించబడుతూ ప్రపంచమే ఒకకుటుంబం వలే పరిణామం చెందుతున్నది. కుల మతాంతర వివాహాలతో పాటు విదేశీ జంటల వివాహాలు పెరుగుతున్నాయి.అన్ని వర్గాల ప్రజలు ఐక్యత చాటుతున్నారు. విశ్వశాంతి వృక్షాల నీడన మానవాళి ప్రశాంత జీవనాలు గడుపుతున్నారు. కుటుంబాలు పలు రకాలుగా ఉంటాయి.ఉమ్మడి కుటుంబం, న్యూక్లియర్ కుటుంబం, ప్యాట్రిలోకల్ కుటుంబం (భార్య భర్త కుటుంబానికి చేరడం), మ్యాట్రిలోకల్ కుటుంబం (భర్త భార్య కుటుంబానికి చేరడం), ఎక్స్‌టెండెడ్ కుటుంబం(పలు తరాల వ్యక్తులు ఉన్న కుటుంబం), బైలోకల్ కుటుంబం (దంపతులు ఇద్దరు ఇరువురి కుటుంబాల్లో జీవించడం), నియోలోకల్ కుటుంబం (డిజిటల్ యుగపు దంపతుల స్వంత కుటుంబం) అనబడే వివిధ రకాల కుటుంబాలు ఉన్నాయి. కుటుంబ విలువలు పలుచబడితే సమగ్రాభివృద్ధి కుంటుబడుతుంది. విశ్వంలో శాంతి కొలువు తీరాలంటే కుటుంబంలో ప్రశాంతత నెలకొనాలి. నేటి డిజిటల్ యుగంలో కుటుంబ విలువలు తరుగుతున్నాయి. న్యూక్లియర్ ఫ్యామిలీలు పుట్టుకొస్తున్నాయి. అమ్మనాన్నల వెతలు పెరుగుతూ, అనాథాశ్రమాలు పుట్టుకొస్తున్నాయి. తోబుట్టువుల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఆస్తి పంపకాలు రక్తసిక్తం అవుతున్నాయి. ఈ విషయాలను గుర్తించినఐరాస 1994 ఏడాదిని అంతర్జాత కుటుంబాల సంవత్సరంగా ప్రకటించింది. దీనితోపాటు 1997లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం జనవరి 01 రోజును శాంతి కోసం ఒక రోజు (ఏ డే ఆఫ్ పీస్)" అనే నినాదం తీసుకోవాలని సూ



చించింది. యుద్ధాలు, మానవ ప్రేరేపిత సంక్షోభాలు/ విపత్తులు లేని ప్రపంచ నిర్మాణం కావాలని ఐరాస పేర్కొంటున్నది. 2001 నుంచి ప్రతి ఏటా 01 జనవరి రోజును ప్రపంచ కుటుంబ దినం లేదా గ్లోబల్ ఫామిలీ డేగా పాటించాలని ఐరాస సూచించడం జరిగింది. ప్రపంచ కుటుంబ దినం 2025 వేదికగా కుటుంబాలు, పౌర సమాజం,శాంతి అంశాల మధ్య సంబంధాలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా కుటుంబాల ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు ప్రపంచ శాంతి విలువను ప్రచారం చేయడం జరుగుతుంది. భవిష్యత్తు తరాల్లో విశ్వ కుటుంబ భావనలు మొలకెత్తే విధంగా 01 జనవరి రోజున ప్రపంచ కుటుంబ దినం వేదికగా సెమినార్లు, వెబినార్లు, కార్యశాలలు, శాంతి స్థాపన చర్చలు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగాలి. ప్రపంచ కుటుంబ దినం 2026 ఇతివృత్తంగా 'ఐక్య కుటుంబాలతో సుస్థిర భవిష్యత్తు వైపు' అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, అమానవీయ పోకడలను గుర్తించి అంతర్జాల వేదికగా శాంతియుత వాతావరణాన్ని కల్పించటానికి అవసరమైన చర్యలను నేటి యువత, శాంతి స్థాపన సంస్థలు, పౌర సమాజం సూచించడం జరగాలి. మూడవ ప్రపంచ యుద్ధ ఆలోచనలను మట్టుపెట్టడం, మానవాళి ఐక్యతతో శాంతియుత సహజీవనం గడపడం అత్యవసరమని నమ్మాలి. కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని వెచ్చిస్తూ, శాంతియుత కుటుంబాలకు సంబంధించిన సినిమాలను వీక్షించడం, శాంతి స్థాపనకు కృషి చేయడం, కుటుంబాలు తమ లక్ష్యాలను నిర్ణయించుకోవడం లాంటి అంశాలను విస్తృతంగా వివరించాలి. కుటుంబం మన ఆస్తిపాస్తుల కన్న మిన్న అంటూ నినదించాలి. కుటుంబంతో నాణ్యమైన సమయం గడపని వారు నిజమైన మానవులే కాదు అని ప్రచారం చేద్దాం. కుటుంబానికి విలువను ఇచ్చే సమాజం వసుధైక కుటుంబ భావనలకు కట్టుబడిఉంటుంది. ప్రపంచ మానవులందరూ ఒకే కుటుంబ సభ్యులు అని నమ్మాలి. శాంతి,ఐక్యతే మానవాళి నిత్యమంత్రం కావాలి. ●

# 'ఉపాధి'కి దూరమవుతున్న కొత్త పథకం!

బొల్లిముంత సాంబశివరావు

ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేసి చివరికి రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. నిధులు పెంచకుండా చేసి ఇప్పుడు ఆ పథకాన్నే రద్దుచేసే విధానాలు అమలు చేస్తున్నది. అందులో భాగమే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వికసిత్ భారత్ జీరామ్జీ (గ్యారంటీ ఫర్రోజ్గార్ అండ్ ఆజీవక్మిషన్గ్రామన్) గాపేరుపెట్టింది. దీనికి సంబంధించిన బిల్లును 16.12.25 పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఎటువంటి చర్చలేకుండానే నిరసనల మధ్య 18.12.25న బిల్లును కేంద్ర ప్రభుత్వం చట్టంగా ఆమోదింప చేసింది. ఈ బిల్లులో పంచాయతీల ద్వారా పనులు అమలు, పనిదినాలను 100 నుచి 125 రోజులకు పెంపు, వ్యవసాయ సీజన్లో కూలీల కొరతలేకుండా ఉపాధి పనులను 60 రోజుల వరకు తాత్కాలిక నిలిపివేత,వికసిత భారత లక్ష్యాలకు అనుగుణంగారాష్ట్ర, జిల్లా, బ్లాకాల స్థాయిలో పనులు, ప్రణాళికలు, వారానికి ఒకసారి కూలి చెల్లింపు, ఏబీసీలు గ్రామపంచాయతీల విభజన, కేంద్ర నిర్ధారించిన పారామీటర్స్ ఆధారంగా రాష్ట్రాల వారీగా ఉపాధి పనుల కేటాయింపు, కేటాయింపులకు అదనంగా నిధులు ఖర్చుచేస్తే దాన్ని రాష్ట్రాలే భరించడం,ఉపాధి పనుల కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం నిధుల కేటాయింపు ఈ బిల్లులోప్రధాన అంశాలుగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి తగ్గి,నిరుద్యోగం పెరగడం, ఉపాధికోసం గ్రామీణపేదలు పట్టణాలకు వలస బాటపట్టటం, ప్రభుత్వం వెడల గ్రామీణ పేదల్లో వ్యతిరేకత వ్యక్తం కావడం దృష్టిలో పెట్టుకుని,ఆ వ్యతిరేకతను చల్లార్చేందుకు యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ పథకం తేవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో నికరమైన ఆదాయ కల్పన, వనరుల ఉత్పాదక,అభివృద్ధి లక్ష్యాలుగా 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకం లక్ష్యంగా ప్రకటించింది. 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా యూపీఏ ప్రభుత్వం పథకం పేరు మార్చింది. ఈ పథకం కింద జాబ్‌కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పిస్తామని చెప్పింది. 2024 నాటికి దేశంలో జాబ్‌కార్డులు పొందిన కుటుంబాలు 9 కోట్ల, 2 లక్షలుగా ఉన్నాయి. ఉపాధి పథకం ప్రారంభమైన దగ్గర నుంచి ఇప్పటి వరకు కుటుంబాలకు వందరోజుల పని కల్పించడంలో పాలక ప్రభుత్వాలన్నీ విఫలం అయ్యాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 40.70 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని లభిస్తే, 2025-26 ఆర్థిక సంవత్సరంలో 6.74 లక్షల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని లభించింది. యూపీఏ ప్రభుత్వ పాలనలోనే పథకాన్ని నీరుగార్చే విధానాలు ప్రారంభమై నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో అది తీవ్రమైంది. అందుకు అనుగుణంగానే పథకానికి నిధుల కేటాయింపులు తగ్గించడం లేదా పెంచకపోవడం జరిగింది.4కోట్ల,57లక్షల జాబ్ కార్డులు తొలగించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 18.34 జాబ్‌కార్డులు తొలగించి 100 రోజులు పని కల్పించడంలో విఫలమైంది. ఈ విషయాన్ని కేంద్రగ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌవాన్ 9.12.2025న పార్లమెంట్‌కు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 18.34 లక్షల జాబ్



కార్డులు తొలగించింది. 2019-20, 2024-25 మధ్య అత్యధికంగా తొలగించబడిన జాబ్‌కార్డుల సంఖ్య కోటి, 4 వేలమంది.రాష్ట్రాల వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా 11మంది జాబ్‌కార్డులు తొలగించబడ్డాయి. తెలంగాణలో 3,45,445, ఒడిశాలో 80,896, ఉత్తరప్రదేశ్లో 91.48 లక్షలు జాబ్‌కార్డులు తొలగించబడ్డాయి. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్ నిధుల కేటాయింపులు పెంచడంలేదు. 2020-21 వార్షిక బడ్జెట్లో 63 వేలు కేటాయించిన తర్వాత కోవిడ్ రావడంలో పట్టణాలకు వలసవెళ్లిన ప్రజలందరూ తిరిగి గ్రామాలకు రావడంలో వారికి ఉపాధి సమస్యగా మారడం, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు రావడంతో, గ్రామీణజాతీయ ఉపాధి పథకానికి 63వేల కోట్ల నుంచి 1,11,170 కోట్లకు నిధులు కేటాయింపు జరిగింది. ఆమరుసటి ఆర్థిక (2022-23) సంవత్సరం బడ్జెట్ కేటాయింపు మాత్రం 73 వేల కోట్లకే పరిమితమైంది. 2024-25 బడ్జెట్లో 60వేలకోట్లు కేటాయించి,ఆ తర్వాత 86 కోట్లుగా ప్రకటించింది.2025-26వార్షిక బడ్జెట్లో 89,153.73 కోట్లు ప్రకటించింది. గత బడ్జెట్ కన్నా పెంపుదల 3వేలు మాత్రమే. దీన్ని పెంపుదల అనలేం. కోవిడ్ సమయంలో తప్ప ఉపాధి పథకానికి నిధుల పెంపుదల జరగలేదు. వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లులో ప్రతిపాదించిన సెక్షన్ 5(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాంతాలను నోటిఫై చేస్తుందో, అక్కడ మాత్రమే ఈ పథకం అమలు జరుగుతుంది. కేంద్రం నోటిఫై చేసిన ప్రాంతాల్లో మాత్రమే నైపుణ్యంలేని పనిచేయడానికి ముందుకు వచ్చే కుటుంబాలకు 125రోజులకు తగ్గకుండా గ్యారంటీ పనిని రాష్ట్రప్రభుత్వ కల్పిస్తుంది. నోటిఫై చేయని ప్రాంతాల్లో పేద కుటుంబాలకు కొత్తపథకంలో పని లభించదు.కొత్త పథకంలోని సెక్షన్ 5(1) రాష్ట్రాల హక్కులను హరిస్తుంది. ఇంతకు ముందు ఉపాధి చట్టంలో పనులు ఏప్రాంతాల్లో నిర్ణయించాలన్నది రాష్ట్రప్రభుత్వాలు ఉండేవి. ఇప్పుడు కొత్త ఉపాధి పథకం రాష్ట్రాల హక్కును తొలగించి, కేంద్ర ప్రభుత్వానికి కట్టబెట్టింది. కేంద్రప్రభుత్వం, తనకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాల్లో పనుల కేటాయింపులలో వివక్షకు అవకాశం ఉంది. ఉపాధి వేతనాల్లో ఖర్చులో కూడా గతంలో ఉన్న కేంద్రం 90 శాతం, రాష్ట్రాల 10శాతం నిధులను 60:40 నిష్పత్తిలో పంచుకోవాలి. ఇది రాష్ట్రాలపై భారం మోపడమే. ఈ భారాన్ని ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాలు భరించలేక ఉపాధి పనులను గణనీయంగా తగ్గిస్తాయి.ఫలితంగా జాబ్ కార్డు పొందిన కుటుంబాలకు పని లభించదు.ఉపాధి హామీ పథకంలో రోజు కూలీ 307రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.వాస్తవ రూపంలో రూ.240లకు మించి రావడం లేదు.వ్యవసాయ,వ్యవసాయేతర పనుల్లోనూ రోజు కూలి రూ.500గా ఉంది. దీన్ని గమనిస్తే ఉపాధి పథకం కూలి ఎంత తక్కువగా ఉందో తెలుస్తుంది. వ్యవసాయ సీజన్లో 60 రోజులపాటు ఉపాధి పనులు ఉండవని తాజా బిల్లులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లాంటి కొన్ని రాష్ట్రాల్లో వ్యవసాయ పనుల్లో యంత్రాల వినియోగం వల్ల గ్రామీణ పేదలకు లభించే ఉపాధిలో80శాతం తగ్గిపోయింది.గ్రామీణ ఉపాధి పనులే వారికి ఆధారం. వ్యవసాయ సీజన్ పేరుతో ఉపాధి పథకం పనులు నిలిపివేస్తే పేదకుటుంబాలు పనులు దొరక్క తీవ్ర సంక్షోభంలో పడతాయి. ఉపాధి పనుల కూలీలకు వారం రోదుల్లోనే వేతనాలు చెల్లించాల్సి ఉండగా,నెలల తరబడి వారికి కూలిడబ్బులు అందకపోగా ఉపాధి బకాయిలు మాత్రం పేరుకుపోతున్నాయి. ఉపాధి పనులకు చెల్లించాల్సిన బకాయిల మొత్తం దేశవ్యాప్తంగా 1,340 కోట్లు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధికంగా 402.93 కోట్ల బకాయిలు ఉన్నాయి. కేరళలో 339.87కోట్లు, తమిళనాడులో 220.13కోట్లు, మధ్యప్రదేశ్ 131 కోట్లు బకాయిలున్నాయి.మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథక లక్ష్యం అనుగుణంగా పనిచేయకపోయినా, అవకతవకలు, అవినీతితో నిండిఉన్నా గ్రామీణ, ఆదివాసీ ప్రజలకు పథకం కొంతమేరకు ఉపశమనంగా ఉంది. దీన్ని కూడా వారికి లేకుండా చేసేందుకే కేంద్ర నాయకత్వాన ఉన్న ఎన్‌డియే ప్రభుత్వం తెచ్చిన కొత్తగ్రామీణ ఉపాధి చట్టం. ఉపాధి పొందడం ప్రజల హక్కు. అది భిక్షకాదు. ●

# అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** గుంటూరు నగరంలోని కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని, తప్పనిసరిగా



నాణ్యత ప్రమాణాలు పాటించేలా కాంట్రాక్టర్ల తో ఇంజనీరింగ్ అధికారులు పనిచేయించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాలు జారీ చేశారు. నగర పర్యటన భాగంగా బుధవారం కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ సుందరామిరెడ్డి, ఆ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ పులి శ్రీనివాసులు పలు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు తనిఖీ చేశారు. పనుల్లో నిరక్ష్యంగా వయసే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. పనులు చేయని కాంట్రాక్టర్ల టెండర్లు రద్దు చేయాలని ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణ చేసే అధికారులు నిరక్ష్యంగా వహిస్తే శాఖ పేరు మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైన్ టు డ్రైన్ రోడ్ నిర్మాణం పనులు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో కార్పొరేషన్ ఈరోజు విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు విద్యార్థిని జాక్లీన్‌ను సన్మానించిన వీసి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్31, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో ఎంఏ ఎకనామిక్స్ విద్యార్థిని వేశపోగు ఫీబా జాక్లీన్ న్యూఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ప్రసంగించింది. కేంద్ర విద్యా యువజన మంత్రిత్వశాఖ సూచనలతో లోక్‌సభ ప్రజాస్వామ్యాల కోసం పార్లమెంటరీ పరిశోధన ,శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 25న మన నాయకులను తెలుసుకుందాం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వవిద్యాలయాల నుంచి నాగార్జున యూనివర్సిటీ నుంచి జాక్లీన్ పాల్గొని పండిట్ మదన్ మోహన్ మాలవ్య గురించి ప్రసంగించింది. తన ప్రసంగంలో మన నాయకులను తెలుసుకోవడం అంటే వారి ఆలోచనలు, ఆశయాలను మన జీవితాల్లో ఆచరించడమే అన్నారు. వారి బాటలో నడిచి దేశ అభివృద్ధికి యువత తోడ్పడాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు తనలాంటి యువతలో దేశభక్తిని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని వివరించారు. మదన్ మోహన్ మాలవ్య బ్రిటీష్ కాలంలో భారతీయ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే విధంగా చర్యలు ఉండేవన్నారు. కత్తితో కాదు కలంతో మన దేశాన్ని నిర్మించాలని దృఢ సంకల్పంతో వారణాసిలో బెనారస్ హిందూ యూనివర్సిటీని నెలకొల్పారని, మహిళా విద్యాభివృద్ధికి కృషిచేశారన్నారు. విద్య ద్వారా ఎక్కడైతే చరిత్ర జన్మిస్తుందో అక్కడే దేశ వ్యవస్థ



స్థాపించబడుతుందని మాలవ్య మార్గం చూపారని వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు జాక్లీన్‌ను అభినందించారు. పార్లమెంట్‌లో ప్రసంగించడం అంటే అందరికి వచ్చే అవకాశం కాదని అటువంటి అరుదైన అవకాశం పొంది వర్సిటీ ప్రతిష్టను ఇనుమడింపచేసినందుకు అభినందించారు. ఇన్‌చార్జ్ రెక్టార్ ఆర్.శివరాం ప్రసాద్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు రాష్ట్రం తరుపున ఏఎన్‌యు విద్యార్థిని పార్లమెంట్‌లో ఏపికి గౌరవం తెచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కె.మధుబాబు మాట్లాడుతూ విద్యార్థులు మహనీయుల జయంతి కార్యక్రమాలలో భాగస్వాములుగా నిలివడం ద్వారా దేశభక్తి, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు బలపడతాయని అన్నారు. జాక్లీన్ ఎకనామిక్స్ విభాగం కీర్తిని పెంచారని అభినందించారు. ఈ సందర్భంలో అధ్యాపకులు డా.ఎన్.బాబు, వికాస అధ్యక్ష్య, కార్యదర్శులు ఎన్.ప్రసాద్, జె.శ్రీనివాస రావు, కార్యవర్గ సభ్యులు నూతక్కి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం ఉంటుంది

**బాపట్ల,డిసెంబర్31,ప్రభాతవార్త:** పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం చెప్పడంతో తక్షణమే వైద్యాధికారులను పిలిపించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. భర్త చనిపోవడంతో చాలా ఇబ్బందులు పడుతు న్నానని, సొంత ఇల్లు లేక అద్దె కట్టుకుంటున్నానని



ఆయన ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామంలో ప్రారంభించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదు అందజేశారు. వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారురాలైన లేళ్ల సింగమ్మ, అత్తులూరి రుక్మిణి కి వితంతు పింఛన్, నర్రా వెంకటేశ్వర్లు కు వృద్ధాప్య పింఛన్ అందజేశారు. లబ్ధిదారుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ సొమ్ము ను ఎలా వినియోగించుకుంటారని ఆరా తీశారు. గుండె జబ్బుతో బాధపడుతూ ఆపరేషన్ చేయించు కున్నానని సింగమ్మ చెప్పడంతో కలెక్టర్ స్పందించారు. రుక్మిణికి ఇంటి స్థలం కేటాయించి, నిర్మాణానికి ఏఐవైఎఫ్ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు. 92 ఏళ్ల వృద్ధుడు వెంకటేశ్వర్లు కు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్ డి ఓ టి చంద్రశేఖర్, డిఆర్ డిఏ పిడి ఉప కలెక్టర్ లవన్న, మండల ప్రత్యేక అధికారి జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడి రమేష్ బాబు, తహసిల్దార్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# టెన్త్ ఉత్తీర్ణతలో గుంటూరును రాష్ట్రస్థాయిలో నిలపాలి


## గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష

**గుంటూరు విద్య డిసెంబర్ 30 ప్రభాతవార్త :** 2026 మార్చి పరీక్షల్లో పదో తరగతి విద్యార్థుల



ఉత్తీర్ణత రాష్ట్రంలోనే గుంటూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని ఆ మేరకు ఆయా ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష పేర్కొన్నారు.ఎ పీ టిఎఫ్ నూతన సంవత్సరం 2026 డైరీ క్యాలెండర్ లను ఆవిష్కరించిన అనంతరం గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా మాట్లాడారు. అనంతరం గుంటూరు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి యేసు రత్నం కి, గుంటూరు ఈస్ట్ మరియు వెస్ట్ మండల విద్యాశాఖ అధికారులు కుద్దూస్ కి, జ్యోతి కిరణ్ కి, నాగేంద్రమ్మ గారికి నూతన సంవత్సర డైరీలను, క్యాలెండర్లను అందజేయడమైనది.ఈ కార్యక్ర మంలో ప ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కె. నరసింహారావు, రాష్ట్ర కార్యదర్శి వేకల సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు జి. వెలాంగిణిరాజు, జిల్లా సహాధ్యక్షులు ఓ. నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షులు ఆనంగి శ్రీనివాస్, ఏ. జోజప్ప, గుంటూరు నగర గౌరవ అధ్యక్షులు భాస్కర రావు, నగర ప్రధాన కార్యదర్శి, కె. గోపి, నగర ఉపాధ్యక్షులు కావటి రవి, వై.మనోజ్ కుమార్,టి. పద్మారావు, సీనియర్ నాయకులు జె. విజయానంద్, ఎమ్. వి. ప్రసాద్,, ఎమ్. భాను,బి. కైలాష్ నాద్, పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో జిల్లా పరిషత్ విద్యార్థుల ప్రతిభ



**గుంటూరు విద్య డిసెంబర్ 31 ప్రభాతవార్త :** ఆగస్థ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి వర్చ్యువల్ జిజ్ఞాస సైన్స్ ఎగ్జిబిషన్ 2025, డిసెంబర్ 30 న జరిగింది.ఈ కార్యక్రమంలో 41 ప్రదర్శనలు రాష్ట్రస్థాయిలో ప్రదర్శించబడ్డాయి.వీటిలో ఫిరంగిపురం మండలం వేములూరిపాడు గ్రామంకు చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఈర్ల జ్యోతిర్మయి, భీమనాథుని అనుశ్రీ, 9 వ తరగతి విద్యార్థినులు ద్వితీయ స్థానంలో నిలిచి, జాతీయ స్థాయికి ఎంపికయ్యారు మరియు 3,500 క్యాష్ అవార్డు సర్టిఫికేట్స్ అందుకున్నారు. వారి యొక్క ప్రాజెక్టు పేరు ..స్మార్ట్ ఆక్సిడెంట్ డిటెక్షన్ మరియు ప్రివెన్షన్ సిస్టం.. వీరు రూపొందించిన ప్రాజెక్టు ద్వారా వాహనాల్లో జరిగే ప్రమాదాన్ని ముందే కనిపెట్టడం తగ్గించడం మరియు ప్రమాదం జరిగిన తర్వాత రక్షించడం ఇలాంటి అనేక లక్షణాలతో వీరు ప్రాజెక్టు తయారు చేయడం జరిగింది. దీనికి గైడ్ టీచర్ వి.ఎస్. రామాంజనేయులు భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు వ్యవహరించారు.విద్యార్థుల యొక్క విజయాన్ని అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు, విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు జ్యోతిర్మయి, మరియు గైడ్ టీచర్ వి ఎస్ రామాంజనేయులును గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సలీం భాషా , డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ గౌసుల్మీరా అభినందించారు.

# గుంటూరు వార్త

# గుంటూరు నగర ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన మేయర్, కమిషనర్





**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 31,ప్రభాతవార్త :** గుంటూరు నగర ప్రజలకు నూతన సంవత్సరం 2026 లోకి అడుగు పెట్టిన సందర్భంగా నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరికి మంచి జరగాలని వారి కలలు నిజమై సంతోషంగా, శాంతితో అదృష్టంగా అన్ని శుభాలు జరగాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేవారు ప్లాస్టిక్ రైతు వస్తువులను బహుమతిగా ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మొక్కలు బహుమతిగా ఇచ్చి వాటిని నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అన్న క్యాంటీన్లలో నాణ్యమైన,రుచికరమైన,శుభ్రమైన ఆహారం అందించాలి : జిల్లా కలెక్టర్

**గుంటూరు వెస్ట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ప్రజలకు అన్న క్యాంటీన్లో నాణ్యమైన, రుచికరమైన , శుభ్రమైన ఆహారం నిర్దేశిత పరిమాణంలో అందించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



సూచించారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి మిర్చి యార్డులోని అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్లో పరిసరాల శుభ్రతను, ఉదయం సరఫరా చేస్తున్న అల్పాహారంను పరిశీలించారు. రోజువారీగా అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసే వారి సంఖ్యను, నిర్వహణ, శుభ్రత పనులు తదితర వివరాలను క్యాంటీన్ మేనేజర్ ద్వారా తెలుసుకున్నారు. అల్పాహారం తీసుకుంటున్న పలువురు కార్మికులు, మిర్చి అమ్మకానికి తీసుకువచ్చిన రైతులతో, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాల డ్రైవర్ లతో జిల్లా కలెక్టర్ అన్న క్యాంటీన్లో సరఫరా చేస్తున్న ఆహార నాణ్యత పై అభిప్రాయాలను తెలుసుకున్నారు, వారు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా అల్పాహారంను భుజించి, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో నడుస్తున్న అన్నక్యాంటీన్లలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారంను అందించాలన్నారు. క్యాంటిన్లో భోజనశాల, భోజనాలు సరఫరా చేసే ప్రాంతాలు, క్యాంటీన్ ఆవరణ నిరంతరం శుభ్రపరుస్తూ ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. అన్నా క్యాంటీన్లో ఆహార సరఫరాతో పాటు, ఇతర మౌలిక సౌకర్యాల నిర్వహణను నగరపాలక సంస్థ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

### ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

మిర్చి యార్డ్ సమీపంలోని సుబ్బారెడ్డి నగర్ లో జనవరి నెల ఎన్ టీ ఆర్ సామాజిక భద్రత పెన్షన్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పలువురు వృద్ధులు వితంతువులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెన్షన్ దారుల జీవన విధానం, రేషన్ సరఫరా, ఆరోగ్య పరిస్థితిని, ప్రభుత్వం నుంచి అందుతున్న వైద్య సేవలు వివరాలను తెలుసుకున్నారు. పలువురు స్థానికులు ఇంటి స్థలాలు,



ఇంటి నిర్మాణానికి రుణాల మంజూరు తదితర అంశాలపై తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం కెవిపి కాలనీలో నిర్మాణంలో ఉన్న సిమెంటు రోడ్డు ను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో రహదారుల ల నిర్మాణం పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు నిర్మాణ ప్రదేశంలో సైడ్ డ్రెన్లపై ఉన్న పైపులైన్లను పక్కకు మార్చాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, నగరపాలక సంస్థ ఎస్ఈ సుందరరామిరెడ్డి, ఎంహెచ్ఓ డా. లక్ష్మీనారాయణ, ఉపాసెల్ పిఓ సింహాచలం, సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్సీఆలపాటి

**కొల్లిపర, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం భావిస్తున్నదని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు.బుధవారం మండల కేంద్రమైన కొల్లిపర ముస్లిం కాలనీలో టిడిపి నాయకులతో కలసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో పేదల సంక్షేమం గురించి ఆలోచన చేసి కార్యాచరణకు తెచ్చిన ఘనత ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు.వృద్ధాప్య దశలో రూ.2 వేల పెన్షన్ సరిపోని పరిస్థితులను గమనించిన చంద్రబాబు నాయుడు రూ.4 వేలు పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.నేడు పెన్షనర్లు చాలా సంతోషంతో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవడంతో మహిళల ఆదరణ పెరిగిందన్నారు.చంద్రబాబు పరిపాలనను మహిళలంతా సమర్థిస్తూ అభినందిస్తున్నారని ఆలపాటి చెప్పారు.తల్లికి వందనం,దీపం పథకం ప్రయోజనకరంగా మారిందన్నారు.రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా నగదును బ్యాంకు ఖాతాల్లో జమచేశారని ఆయన



తెలిపారు.రైతులకు ఇచ్చిన హామీ నెరవేరిందన్నారు.పేద ప్రజలు ఆర్థికంగా ప్రగతి సాధించాలనేదే కూటమి ప్రభుత్వం ఆశయమని ఆలపాటి రాజేంద్రప్రసాద్ చెప్పారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ విజయలక్ష్మి,డిప్యూటీ తహశీల్దార్ రాజేష్,తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి,దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి,టిడిపి నాయకులు కంచర్ల అమృతరాజు,చాగంటి నారాయణరెడ్డి, దాసరి నరసయ్య, షేక్ రఫీ, కొల్లి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే రామాంజనేయులు

**వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలంలోని ఏటుకూరు, బుడంపాడు గ్రామాలలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు పాల్గొని మాట్లాడుతూ.. పేదవాడి ముఖంలో చిరునవ్వే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నూతన సంవత్సర కానుకగా ఒకరోజు ముందుగానే లబ్ధిదారులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 63.12 లక్షల మంది పెన్షన్ దారులకు రూ.2,743.99 కోట్లు తెల్లవారక ముందే సిబ్బంది ఇంటివద్దకే వచ్చి తలుపు తట్టి అర్హులకు ప్రభుత్వం అందించే పింఛన్ అందజేస్తున్నారని తెలియజేశారు. ఎన్టిఆర్ భరోసా పెన్షన్ అనేది ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక సామాజిక భద్రతా పథకం అని వివరించారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు నెలవారీ పెన్షన్ అందించి వారిజీవన భద్రతను మెరుగుపరచడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, కల్లు గీత కార్మికులకు, మత్స్యకారులకు, మరియు వెనుకబడిన వర్గాలకు 28



రకాల పెన్షన్లను నెలనెలా కూటమి ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ఆలోచిస్తూ మంచి నిర్ణయాలు తీసుకుంటూ, సంక్షేమాన్ని నిరంతర ప్రక్రియగా మార్చడం కేవలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనాదేవి, 16వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ వాసు, కూటమి నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

**గుంటూరు క్రైమ్, డిసెంబర్31,ప్రభాతవార్త:** నూతన సంకల్పాలతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న గుంటూరు జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ విభేదాలు లేకుండా చక్కటి శాంతియుత మైన వాతావరణం తో 2026వ సంవత్సరాన్ని కొనసాగించాలని కోరారు. పిల్లలపై శ్రద్ధ చూపుతూ వారి నడవడిక ను గమనించాలన్నారు.అలాగే యువత తల్లిదండ్రులు మాటలను పెడచెవిన



పెట్టారదాని మంచి ఉజ్వల భవిష్యత్ కొనసాగాలని తెలిపారు. యువతే భావితరాలకు మంచి వెన్నుముక గా నిలవాలని దురువ్యాసనాలకు లోనై తల్లిదండ్రులను,తోటివారిని ఇబ్బందులకు గురిచేయారదని హితవు పలికారు.2026వ సంవత్సరం అందరి ఇంట ఆనందోత్సవాలు నింపాలని అన్నారు.చెడుకు స్వస్తి చెబుతాం మంచిని ఆశిద్దాం అంటూ పోలీసు శాఖ ప్రజలకు ఎప్పుడు రక్షణ కవచంలా ఉంటుందని పేర్కొన్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు

**గుంటూరు క్రైమ్, డిసెంబర్31,ప్రభాతవార్త:** గంజాయి,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానవ ప్రాణాలతో పాటు భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని గుంటూరు వెస్ట్ డీఎస్పీ కె. అరవింద్ హెచ్చరించారు.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు "సంకల్పం" కార్యక్రమం లో భాగంగా పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని TJPS కళాశాలలో బుధవారం డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్ వినియోగం ఒకసారి ఆసక్తిగా మొదలైనప్పటికీ, అది జీవితాంతం వెంటాడే వ్యసనంగా మారుతుందని హెచ్చరించారు.డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తన కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా జీవితం మలుచుకోవాలని సూచనలు చేశారు.స్నేహితుల ఒత్తిడితో గానీ, సరదా కోసం గానీ మత్తు పదార్థాలకు అలవాటు పడితే శారీరకంగా, మానసికంగా



మాత్రమే కాదు, మొత్తం జీవితాన్నే నాశనం చేస్తుందని తెలిపారు. డ్రగ్స్ సేవించే వారు తప్పకుండా ఒక రోజు పోలీసులకు చిక్కుతారని, విదేశీ చట్టం కింద కనీసం 10 సంవత్సరాల నుండి గరిష్టంగా 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.గంజాయి, డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఎవరి గురించి అయినా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.పోలీస్ డాక్టర్‌గా పేరుగాంచిన ప్రముఖ కార్డియాలజిస్ట్ మండవ శ్రీనివాసరావు మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత, విద్యార్థుల జీవితాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని తెలిపారు.ఆరు నెలల పాటు గంజాయి సేవిస్తే నరాల బలహీనత, ఏడాది పాటు వినియోగిస్తే పక్షవాతం, ఏడాదిన్నర పాటు నిరంతర వినియోగం ప్రాణాపాయం కూడా కలిగిస్తుందని పేర్కొన్నారు.డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు పోలీసులు, ఈగల్ బృందాలు అహర్నిశలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థి దశలో మంచి-చెడులను గుర్తించి భవిష్యత్తును నిర్మించుకోవాలని, గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.కళాశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, పెద్దల సూచనలు పాటించడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం ఎంతో ముఖ్యం అని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు వాటిని దాచుకోకుండా ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ డీఎస్పీ కె. అరవింద్, పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు, ఎస్సైలు రామాంజనేయులు,తరంగిణి, గిరిశిఖ కళాశాల ప్రిన్సిపల్,కళాశాల యాజమాన్యం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో,రాష్ట్రంలో సుపరిపాలన

## ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు డిసెంబర్ 31 (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సూపర్‌పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. బుధవారం వేమూరులో విలేఖర్ల సమావేశంలో



మాట్లాడుతూ గత వైసిపి రాష్ట్రం అప్పుల్లో కూలిపోయి దివాలా తీసిందన్నారు. ఆ స్థాయి నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళ్ళేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళుతున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీమేరకు సూపర్ సిక్స్ పథకాలకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్లు అందించేందుకు రూ.50వేల కోట్లు ఖర్చు చేస్తున్నా మన్నారు. అదే విధంగా తల్లికి వందనం పథకం క్రింద 67.5లక్షల మందికి పదివేల 90కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నాలుగు లక్షల మంది రైతులకు రెండు విడతలుగా 6310కోట్ల రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ ఏడాదికి మూడు సిలిండర్లు పంపిణీ చేసి రూ.2684కోట్లు ఖర్చు పెట్టామని వివరించారు. అదే విధంగా మత్స్యకార భరోసా నేతన్న నేస్తం ఆటోవాలాలకు నిధులు అందించామని, గీత కార్మికులకు, మైనార్టీ సంక్షేమం ద్వారా పాస్టర్లకు ఇమామ్లకు పేరుకుపోయిన బకాయిలు చెల్లించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 204అన్నా క్యాంటీన్లో నడుస్తున్నాయని మరో 70అన్న క్యాంటీన్లో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో యువనేత లోకేష్ ప్రత్యేక సెలవు తీసుకుంటున్నారని ఆనందబాబు తెలియజేశారు. ఇటువంటి సుపరిపాలన అందిస్తున్నటువంటి కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఆనందబాబు పిలుపునిచ్చారు. సమావేశంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, తూనుగుంట్ల సాయిబాబు, గాజుల వెంకటసుబ్బయ్య, అమ్మిశెట్టి కిషోర్, మైనేని మురళీకృష్ణ, ఉక్కుర్తి నాగయ్య, దాది లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : ఏబివిపి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబివిపి ఏఎన్‌యు శాఖ ఒక ప్రకటనలో ప్రభుత్వాని డిమాండ్ చేసింది. ఏబివిపి 44వ రాష్ట్ర మహాసభల్లో ఆమోదించిన తీర్మానాలను బుధవారం ఏబివిపి వర్సిటీ అధ్యక్షుడు పి.హేమంత్‌రామ్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్సిటీల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర ఉద్యోగాలు భర్తీచేయాలని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు విద్యార్థులకు శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్సు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండ విద్యార్థులను ఆయా కళాశాలలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. సాంఘీక సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ వర్సిటీల్లో ఇష్టానుసారంగా పెంచుతున్న మెస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులకు వెన్నుదన్నుగా ఉండి పెద్దఎత్తున ఉద్యమాలు చేసేందుకు ఏబివిపి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

పల్నాడు జిల్లా వార్త





# చంద్రబాబు సంక్షేమం దేశానికే రోల్ మోడల్, పరిపాలన గొప్ప కేస్ స్టడీ : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** దార్శనిక నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోందని, పథకాల అమల్లో కూటమిప్రభుత్వం జాతీయస్థాయిలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అనుభవంతో కూడిన చంద్రబాబు పనితీరు.. వినూత్నఆలోచనలతో నిండిన పాలనా సంస్కరణలు రాజకీయ, ఆర్థిక, సామాజిక వేత్తలకే కేస్ స్టడీగా నిలుస్తున్నాయని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. బుధవారం ఆయన నియోజకవర్గంలోని పలు గ్రామాలు, వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లు అందచేశారు. తొలుత నాదెండ్ల మండలం గణపవరం, చిరుమామిళ్ల గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలుతో కలిసి పింఛన్లు అందించిన ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. అనంతరం చిలకలూరిపేట మండలం పోతవరం, యడ్లపాడు మండలం జాలాది గ్రామాల్లో, పట్టణంలోని 17వ వార్డులో స్వయంగా ఇంటింటికీ వెళ్లి, లబ్ధిదారులకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు చెప్పిమరీ ప్రత్తిపాటి పింఛన్ల సొమ్ము అందించారు. చంద్రబాబు పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయి సంతృప్తి.. కూటమి పాలనలో ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారని.. వైసీపీ నాయకులు.. ఆపార్టీ సానుభూతిపరుల్లో తప్ప, మిగిలిన వారిలో చంద్రబాబు పాలనపై పూర్తిస్థాయి సంతృప్తి కనిపిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్,



లోకేశ్ లు రాష్ట్ర ప్రయోజనాలకోసం రాజీలేని విధంగా చేస్తున్న కృషిని ప్రజలు గమనిస్తున్నారన్న ప్రత్తిపాటి.. చంద్రబాబు నాయకత్వంలో కూటమిప్రభుత్వమే సుదీర్ఘకాలం అధికారంలో ఉండాలని బలంగా కోరుకుంటున్నారని చెప్పారు. జగన్ ఆర్థిక విధ్వంసం, పాలన వ్యవస్థల నిర్వీర్యం నుంచి కేవలం ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని గట్టెక్కించడం సామాన్య విషయం కాదన్న ప్రత్తిపాటి.. చంద్రబాబు వంటి అనుభవజ్ఞుడైన నాయకుడి వల్లే ఇది సాధ్యమైందన్నారు. 76 ఏళ్ల వయసులో ఏమాత్రం విశ్రాంతి లేకుండా చంద్రబాబు తక్కువ సమయంలో ఇవన్నీ ఎలా చేస్తున్నాడనే ఆలోచన, ఆశ్చర్యం ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులందరిలో ఉందని ప్రత్తిపాటి తెలిపారు. 18 నెలల్లో 24 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టడం.. లోకేశ్ సమర్థతకు నిదర్శనం కేవలం 18 నెలల్లో రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడంతో పాటు..వాటి గ్రౌండింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం లోకేశ్ వంటి యువనాయకుడి సమర్థతకు నిదర్శనమని ప్రత్తిపాటి కొనియాడారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీకి కట్టుబడిన మంత్రి లోకేశ్.. అంతకంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చే దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారన్నారు. పొలంపై వచ్చే ఆదాయం కంటే.. పింఛన్ల లబ్దే ఎక్కు వఒక్కో కుటుంబానికి వారికుండే పొలంపై వచ్చే కౌలుసొమ్ము కంటే అధికంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వం నుంచి క్రమంతప్పకుండా ప్రతినెలా అందుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాలతో కలిసి పేదల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించడం ఎంతో సంతృప్తిని ఇచ్చినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోనే అతిపెద్ద దాత రామిరెడ్డి: ప్రత్తిపాటి

**నాదెండ్ల, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదల సంక్షేమానికి, ముఖ్యంగా మెరుగైన విద్యాబోధనకు వెచ్చించే వారు అరుదుగా ఉంటారని, అలాంటి వారిలో నడికట్టు రామిరెడ్డి ఒకరని, నియోజకవర్గంలోనే అతిపెద్ద దాతగా ఆయన నిలిచారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.బుధవారం ఆయన నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామంలోని నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించి, 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.అభివృద్ధిపనులు చేయడం రామిరెడ్డి వ్యసనం నడికట్టు రామిరెడ్డి చిరుమామిళ్ల గ్రామంలో జన్మించడం.. గ్రామస్తులకు వరమన్న ప్రత్తిపాటి, గ్రామాభివృ ద్ధికి





కోట్ల రూపాయలు వెచ్చించిన ఆయన దాతృత్వం ఎందరో దాతలకు ప్రేరణగా, మార్గదర్శిగా నిలుస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు పిలుపునిచ్చిన పీ4కు నిజమైన మార్గదర్శిగా నిలిచిన రామిరెడ్డి.. నియోకవర్గంలోనే అతిపెద్ద దాతగా నిలిచారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధితో పాటు, రూ.5 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు, దేవాలయాల అభివృద్ధికి రూ.40 లక్షలు, ఇంటింటికీ మంచినీరు అందించేందుకు రూ.40 లక్షలు, చర్చిల నిర్మాణానికి రూ.20 లక్షలు, సొంత నిధులతో కల్యాణ మండపం నిర్మాణం, ఎస్టీ కాలనీ వాసులకు ఇళ్ల నిర్మాణం, గ్రామంలో రోడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలతో రామిరెడ్డి చేపట్టడం నిజంగా అభినందనీయమని ప్రత్తిపాటి కొనియాడారు. ప్రభుత్వాలు, పార్టీలకు అతీతంగా ప్రజలకు ఉపయోగపడే అతికొద్ది మంది వ్యక్తుల్లో రామిరెడ్డి ఒకరని, గ్రామాభివృద్ధి ఆయనకు వ్యసనంలా మారిందని ప్రత్తిపాటి తెలిపారు. యువతకోసం ఉద్యోగాలు ఎదురుచూడాలన్నదే లోకేశ్ సంకల్పం.. రాష్ట్రంలోని విద్యార్థులు, విద్యాభ్యాసం ముగించుకొనే నాటికి వారికోసం ఏపీలో ఉద్యోగాలు ఎదురు చూడాలన్న సత్సంకల్పంతోనే యువనేత లోకేశ్ ఏరికోరి మరీ విద్యాశాఖ బాధ్యతలు తీసుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల నాయకత్వం ప్రజలకు, రాష్ట్రానికి ఏ లోటూ లేకుండా చేస్తుందని, అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశానిక ఆదర్శంగా నిలుపుతుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి తీవ్రకృషి చేస్తున్న రామిరెడ్డి వంటివారిని చూశాకైనా చిరుమామిళ్ల గ్రామస్తుల ఆలోచన మారాలన్న ప్రత్తిపాటి.. తన గెలుపుకోసం వయసుని సైతం లెక్కచేయకుండా రామిరెడ్డి పనిచేశారన్నారు. అలాంటి వ్యక్తి మాటకు విలువిచ్చి గౌరవించడమే ఆయనకు మీరు ఇచ్చే మర్యాదని ప్రత్తిపాటి గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు: అర్బన్ సిఐ రమేష్

**చిలకలూరిపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను అత్యంత క్రమశిక్షణతో, చట్టానికి లోబడి జరుపుకోవాలని అర్బన్ సీఐ రమేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూనే, భద్రతా పరమైన అంశాలపై హెచ్చరికలు జారీ చేశారు.నిరంతర నిఘా మరియు పోలీసింగ్డిసెంబర్ 31 అర్ధరాత్రి వేడుకల సమయంలో పట్టణంలోని ప్రతి ప్రధాన కూడలి, వీధి మరియు కీలక ప్రాంతాల్లో పోలీస్ నిఘా ఉంటుందని సీఐ రమేష్ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు ఆయన పేర్కొన్నారు.యువతకు ప్రత్యేక సూచనలుముఖ్యంగా యువత ఉత్సాహంతో అతిగా ప్రవర్తించవద్దని ఆయన సూచించారు. నడిరోడ్డు పై కేక్ కటింగ్ లు ,రోడ్లపై బైక్ రేసింగ్లు చేయడం.అతి వేగంగా వాహనాలు నడపడం వంటి పనులకు దూరంగా ఉండాలి.బహిరంగ ప్రదేశాల్లో అసభ్యంగా ప్రవర్తించడం లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించేలా అల్లర్లు చేయడం వంటివి చేస్తే సహించేది లేదని ఎవరి ఇంటి ముందు వారు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన స్పష్టం చేశారు.అవాంఛనీయ సంఘటనలపై నిఘావేడుకల పేరుతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ రమేష్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన శిక్షలు తప్పవని తేల్చి చెప్పారు.ఆనందం అనేది ఇతరులకు ఇబ్బంది కలిగించనంత వరకే బాగుంటుందని, కావున పట్టణ ప్రజలందరూ పోలీసులకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని సీఐ రమేష్ కోరారు.



## సామాజిక పింఛన్ల పంపిణీ

**చిలకలూరిపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** సిఎం నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల 1 వ తారీఖున ఇస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు , సచివాలయ సిబ్బంది మాధవి, ఇంటూరి నాగేశ్వరరావు, కనపర్తి వెంకటేశ్వర్లు రాయుడు , మంగు అప్పారావు, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో కూడిన వేడుకలే జనసేన అధినేతకు ఇచ్చే గౌరవం

### జనసేన యువనేత మండలనేని చరణ్ తేజ



**చిలకలూరిపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** నియోజకవర్గ యువతకు, జనసైనికులకు జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి జనసైనికుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి అడుగుజాడల్లో నడుస్తూ, క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకల సమయంలో యువత రోడ్ల మీదకు వచ్చి కేక్ కటింగ్లు, మితిమీరిన వేగంతో బైక్ రైడింగ్‌లు వంటి పనులకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఉత్సాహం ముసుగులో అపశృతులకు తావివ్వకుండా, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లోనే ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. జనసైనికుల క్రమశిక్షణే పార్టీకి బలమని, బాధ్యతాయుతమైన పౌరులుగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని చరణ్ తేజ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జాతీయ తైక్వాండో పోటీల్లో చైతన్య ఎలీట్ విద్యార్థినికి స్వర్ణం

**చిలకలూరిపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త::** స్థానిక గాంధీపేట లోని చైతన్య ఎలీట్ విద్యార్థిని మాలెంపాటి గార్గీ చౌదరి జాతీయస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ లో సాధించిన అద్భుత విజయం సాధించింది. జార్ఖండ్ రాష్ట్రంలోని, బొకారో స్టీల్ సిటీ నందు డిసెంబర్ 27, 28, 29 తేదీలలో జరిగిన జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో 17 రాష్ట్రాలకు చెందిన 450 మంది క్రీడాకారులు పాల్గొనగా, వారిలో అండర్ 14 బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట లోని చైతన్య ఎలీట్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మాలెంపాటి గార్గీ చౌదరి జాతీయస్థాయి లో స్వర్ణ పతకం సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో



నిర్వహించిన అభినందన కార్యక్రమంలో, పాఠశాల డైరెక్టర్ ఈ.వి. గిరీష్ బాబు మాట్లాడుతూ తైక్వాండో అనే జాతీయ క్రీడలో నైపుణ్యం సాధించడం ద్వారా విద్యార్థులు ఆత్మరక్షణ, శారీరక దృఢత్వం పెంపొందించుకోవడమే కాకుండా, దీనిలో సాధించిన సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలలో 5 రిజర్వేషన్ ఉంటుందని, అవకాశం ఉన్న వారందరూ ఈ విద్యను నేర్చుకోవాలని సూచించారు. ఇంతటి ఘన విజయం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థిని గార్గీ చౌదరిని, ఈ విజయంలో కీలక పాత్ర పోషిస్తూ పిల్లలను జాతీయస్థాయిలో రాణించేలా తర్ఫీదునిస్తున్న తైక్వాండో కోచ్ అనురాధయ్యను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్ ఈ.వి. గిరీష్ బాబు, ప్రిన్సిపల్ డి.వి.లక్ష్మి, రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోర్టు భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

**చిలకలూరిపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త::** పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బుధవారం చిలకలూరిపేటలో కోర్టు భవన నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులతో స్థల వివరాలు, భవిష్యత్ అవసరాలను అడిగి తెలుసుకున్నారు.చిలకలూరిపేట పట్టణ పరిధిలో కోర్టు భవన నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని గుర్తించే ప్రయత్నంలో భాగంగా కలెక్టర్ అక్కడికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించారు.కోర్టు



కార్యకలాపాలకు అవసరమైన భవనం విస్తీర్ణం, రహదారి అనుసంధానం, ప్రజలకు రాకపోక సౌలభ్యం వంటి అంశాలపై ఆమె అధికారులతో చర్చించారు.కోర్టు స్థాపనకు సంబంధించి భూమి లభ్యత, రాజాస్వ, మున్సిపల్ పరిమితులు వంటి పరిపాలనా అంశాలపైకార్యాచరణ ప్రణాళికను వారు సమీక్షించినట్లు తెలుస్తోంది.కోర్టు భవనం అవసరంపై చర్చస్థానిక ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ కావాలన్న లక్ష్యంతో చిలకలూరిపేటలో శాశ్వత కోర్టు భవనం నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు అధికారులు సంకేతాలుఇస్తున్నారు.ప్రతిపాదిత స్థలంపై సాంకేతిక నివేదికలు,న్యాయశాఖ సూచనలు అందిన తరువాత తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలుచర్చించుకున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, చిలకలూరిపేట తాసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్,మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు, సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో మెలగాలి: ఎమ్మెల్యే 'యరపతినేని'



**గురజాల, డిసెంబరు 31, ప్రభాతవార్త:** గురజాల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో, పాడి పంటలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

## శివాని స్కూల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ అనంతలక్ష్మి



**గురజాల, డిసెంబరు 31, ప్రభాతవార్త:** పట్టణంలోని శివాని విద్యానికేతన్ స్కూల్ 2026 నూతన సంవత్సర క్యాలెండరును పాఠశాల ఆవరణలో ఎస్ఐ అనంతకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలు, నేటి సమాజానికి స్వతంత్ర్య సమరయోధులు వ్యాసాలపై పోటీలు జరిపి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



**కారంపూడి, డిసెంబరు 31, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పంచాయతీ ఈఓ కె.కసిన్యానాయక్ అన్నారు. బుధవారం ఆర్యవైశ్య వీధిలో నుంచి నాగులేరుకు వెళ్లే మురుగు నీరు రోడ్డుపైకి చేరింది. దీంతో ఆ రహదారిని పరిశీలించి సిబ్బందితో కాలువ పూడిక పనులు చేయించారు. బీసీ కాలనీ, ఆర్యవైశ్య వీధి, సత్యసాయిబాబా దేవాలయం వద్ద మురుగు నిల్వ చేరడంతో పూడిక పనులు చేపట్టి మురుగు సజావుగా వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు.

## 'ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదలకు వరం'

**కారంపూడి, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదలకు వరం లాంటిదని కూటమి నేతలు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు 31వ తేదీనే లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కూటమి నేతలు అధికారులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు.



## 'సెయింట్ జాన్స్'లో ఫుడ్ ఫెస్టివల్

**కారంపూడి, డిసెంబరు 31, ప్రభాతవార్త:** స్థానియ సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ రెవరెండ్ మర్రి అనిల్‌కుమార్ హాజరై ప్రారంభించారు. ఫుడ్ స్టాల్స్‌ను ఏర్పాటు చేసిన విద్యార్థులను, టీచర్లను అభినందించారు. మరో




ముఖ్య అతిథి రెడ్డిపాలెం విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ జాకబ్‌రెడ్డి ఫుడ్‌స్టాళ్లను పరిశీలించి పదార్థాలను రుచి చూశారు. ఫాదర్ శేఖర్ ఫుడ్‌స్టాళ్లను సందర్శించారు. ప్రతి కౌంటర్లో పదార్థాల గురించి విద్యార్థులు వివరించారు. ఫుడ్‌స్టాల్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని విద్యార్థుల చేతుల మీదుగా అనాథ ఆశ్రమాలకు డొనేషన్ చేయనున్నట్లు ప్రిన్సిపల్ బెనోమ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయాలకు నూతన ప్రింటర్లను అందజేసిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ

**చిలకలూరిపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త::** చిలకలూరిపేట పురపాలక సంఘం పరిధిలోని సచివాలయాలకు ప్రింటర్ లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జి.ఎస్.డబ్ల్యూ.ఎస్.విభాగం అధికారులు మున్సిపల్ కార్యాలయానికి పంపించడం , జరిగింది. వాటిని బుధవారం కార్యాలయంలో జి.ఎస్.డబ్ల్యూ.ఎస్.విభాగం అధికారులు సూచించి నఆయా సచివాలయాల అడ్మిన్ సెక్రెటరీలకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు.మున్సిపల్ డి ఈ షేక్ అబ్దుల్ రహీం, రెవిన్యూ ఆఫీసర్ పొత్తూరి సుబ్బారావు, మున్సిపల్ మేనేజర్ మొహిద్దిన్ లు కలిసి అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు రమేష్,అమిత్, తదితరులు పాల్గొన్నారు



## నూతన సంవత్సర వేడుకల్లో 'కూటమి' నేతల పెన్షన్ పంపిణీ జోరు



**చిలకలూరిపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త::** నూతన సంవత్సరం రావడానికి ఒకరోజు ముందే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూచనలతో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మీర చిలకలూరిపేట పట్టణ 36వ వార్డు టిడిపి ప్రెసిడెంట్ ఈదర వెంకట్రావు, యూనిట్ ఇంచార్జి అల్లా హనుమంతరావు, బూత్ కన్వీనర్ మానం అనిత , సభ్యులు పింఛను పంపిణీ కార్యక్రమంలో రాష్ట్రంలో మొదటి వరుసలో ఉదయం 7 గంటలకు పంచి రికార్డు స్థాయిలో కూటమి జోరు వెల్లడించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల అందజేత

**నాదెండ్ల, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబునాయుడు 'సూపర్ సిక్స్'లో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం అమీన్‌సాహెబ్ పాలెంలో ఎస్టీ కాలనీలో పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరావు, అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్రం కోసం చంద్రబాబు చేస్తున్న కష్టం ఎనలేనిది : ప్రత్తిపాటి

**యడ్లపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ముఖ్య మంత్రి పాలనా విధానాలు, సంస్కరణలు, సవాళ్లను అధిగమించే తీరు, అర్థిక, రాజకీయ, సమాజిక నిపుణులకే కేస్‌స్టడీగా మారిందని, 76ఏళ్ల వయసులో



రాష్ట్రం కోసం చంద్రబాబు పడుతున్న కష్టం ఇతర ముఖ్య మంత్రుల్ని అశ్చర్య పరుస్తోందని మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని జాలాది గ్రామంలో బుధవారం ఎన్టీఅర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి వృద్ధులకు పించన్‌లను అందజేసి అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించారు. స్థానికులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పొలంపై వచ్చే అదాయం కంటే పింఛన్ల లబ్దే ఎక్కువ అని ఒక్కో కుటుంబానికి వారికుండే పొలంపై వచ్చే కౌలుసోమ్ము కంటే అధికంగా ఎన్టీఅర్ భరోసా పింఛన్ల ప్రభుత్వం నుంచి క్రమంతప్పకుండా ప్రతినెలా అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంంలో జనసేన ఇంచార్జ్ తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, తెలుగు రైతు అధ్యక్షులు వీరారెడ్డి, మాజీ ఎంపీపీ కందిమళ్ల రఘురామారావు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో పటిష్ట బందోబస్తు



**యడ్లపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు. ముఖ్య కూడళ్లలో, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో దేవాలయాలు, హోటళ్లు, ప్రధాన రహదారులు వద్ద పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాలవాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలన్నారు. అలాగే అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, స్టంట్లు చేయడం పూర్తిగా నిషేధించబడిందన్నారు. మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని, ఎవరైనా అసభ్య ప్రవర్తనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవైనా అనుమానస్పద లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు.

## వృద్ధులకు రగ్గుల పంపిణీ

**యడ్లపాడు, డిసెంబర్ 31, ప్రభాతవార్త ::** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామం నుండి జాతీయ రహదారి కోండ్రుపాడు గ్రామం కాటూరి మెడికల్‌కళాశాల వరకు రోడ్డు పక్కన అనాథలుగా ఉండిన



వృద్ధులకు, చిన్నారులకు నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వాహకురాలు సువర్ణకుమారి రగ్గులను అందజేసారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ రాత్రి సమయాలలో చలి విపరీతం ఉంటుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని యాచకులకు, వృద్ధులకు రగ్గులను అందజేయటం జరిగిందన్నారు. వీటితోపాటు అల్పాహారంగా బిస్కెట్లు అందజేసామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు వై ప్రసాదరావు, జనరల్ నిజాంపట్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

**వినుకొండ,డిసెంబర్31,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు భరోసాగా నిలుస్తున్నాయని,అభివృద్ధి సంక్షేమం విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 2 వార్డ్ సీతయ్య నగర్ నందు బుధవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ పాల్గొన్నారు. పలువురు వృద్ధులకు ఆయన స్వయంగా పింఛన్లు అందజేశారు. సూపర్ సిక్స్ హామీలన్నీ కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్,నిశంకర శ్రీనివాసరావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జీ.వీ, 'మక్కెన'





**వినుకొండ,డిసెంబర్31,ప్రభాతవార్త:** 2026 నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని,ప్రతి కుటుంబంలో ఆనందం,వెలుగులు నింపాలని ,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, నూతన ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు,ఆకాంక్షలతో ముందుకు సాగాలని కోరుకుంటూ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ,డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు వినుకొండ నియోజకవర్గ,పల్నాడు ప్రజలకు, కూటమి నాయకులు, కార్యకర్తలకు,అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం చంద్రబాబు

### వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్

**నూజెండ్ల,డిసెంబర్31,ప్రభాతవార్త:** వృద్ధులు వికలాంగులు వితంతువులకు కూటమి ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ చేయని విధంగా పెన్షన్లు పెంపు ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపిందని వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీ కృష్ణ యాదవ్ అన్నారు. ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీలో భాగంగా బుధవారం నూజెండ్ల మండల పరిధిలోని తలార్లపల్లి గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మురళీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం దృష్టిలో ఉంచుకొని ఒక్కరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. వెయ్యి రూపాయలు పెన్షన్ నగదు పెంచడానికి గత జగన్ ప్రభుత్వానికి నాలుగు సంవత్సరాలు పట్టిందని,కూటమి ప్రభుత్వంలో వృద్ధులకు ఒకేసారి నాలుగు వేలకు పెంచడమే కాక వికలాంగులకు పెన్షన్ రూ. 6000 ప్రతినెల క్రమం తప్పకుండా అందిస్తున్నామని చెప్పారు. చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు.



## రైతులకు సొసైటీల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు: డీసీసీబీ చైర్మన్ 'మక్కెన'

**వినుకొండ,డిసెంబర్31,ప్రభాతవార్త:** చిన్న,సన్నకారు,మధ్య తరగతి రైతులకు వ్యవసాయ సహకార సంఘాలు(పీఏసీఎస్)ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నట్లు జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తెలిపారు. బుధవారం వినుకొండ పి.ఏ.సి.ఎస్.కార్యాలయం సొసైటీ వార్షిక ప్రగతిపై సమీక్ష నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశం లో మక్కెన మాట్లాడారు. వినుకొండ పి.ఏ.సీ.ఎస్ పరిధిలో 1900 మంది రైతులకు 47,డ్వాక్రా సంఘాలకు 10కోట్లు రుణాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. సొసైటీల ద్వారా రు.1లక్ష రూపాయలు వరకు వడ్డీ లేని రుణాలు,అదనంగా రు. 2 లక్షలకు 32 పైసలు వడ్డీకే రుణాలు ఇస్తున్నామని చెప్పారు. వినుకొండ పరిధిలోని 8 సొసైటీల ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నామన్నారు. సన్న,చిన్న కారు,మధ్య తరగతి రైతులు సొసైటీల ద్వారా వచ్చే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు రుణాలు సకాలంలో తిరిగి చెల్లించాలని మక్కెన కోరారు. సమావేశంలో నోడల్ అధికారి,సెంట్రల్ బ్యాంకు ఏజీమ్ సుబ్బారావు,వినుకొండ పిఏసీ డైరెక్టర్ శ్రీనివాసరావు,నోడల్ అధికారి రవి,సొసైటీ కార్యదర్శి సికె రెడ్డి,సూపర్‌వైజర్ బ్రహ్మయ్య,రెడ్డి వెంకటరత్నం కె.చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే 'కన్నా'

**సత్తెనపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ఇంటి ఇంటికి వెళ్లి వృద్ధులకు దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పెన్షన్లు పంపిణీ చేశారు. ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. పెద్దఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక



రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ప్రజలకు అభివృద్ధి తో కూడిన సూపర్ పాలన అందిస్తున్నామని కన్నా తెలిపారు. సత్తెనపల్లి రూరల్ మండలం వెన్నాదేవి గ్రామం వావిలాల నగర్ నందు నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.

## పుష్పాలంకరణలో శ్రీవారి దర్శనం



**సత్తెనపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస పూజలలోనే భాగంగా బుధవారం శ్రీవారు రజత పుష్ప అలంకారంతో దర్శనమిచ్చారు. శ్రీవారిని దర్శించిన భక్తులు పరి పరి విధాలుగా కీర్తించారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు అర్చక స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'కూటమి' ప్రభుత్వంలో పేదలకు ఆర్థిక భరోసా: దరువూరి

**సత్తెనపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** తెలుగుదేశం, కూటమి ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం, సత్తెనపల్లి శాసనసభ్యులు లక్ష్మీనారాయణ సూచనలతో సత్తెనపల్లి పరిధిలోని 13 వ వార్డు లో ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దరువూరి నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించారు. ఉత్సాహంగా పాల్గొని ఎన్టీఆర్ పింఛన్లు పంపిణీ చేసారు. ప్రతి పేద కుటుంబం ఆనందంగా జీవించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పెన్షన్ పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను



4000, 6000, 15,000లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. అర్హులైన ప్రతి వృద్ధుడు, వితంతువు, వికలాంగులకు కూటమి ప్రభుత్వం అందించే పెన్షన్ ద్వారా ఆర్థిక భరోసా పొందుతున్నారని తెలిపారు.

పింఛన్ దారుడు మరణిస్తే స్పౌజ్ ఫింఛను కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేసి ఆదుకుంటున్న కన్నీళ్లు తుడిచి ధైర్యాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. పేద ప్రజల జీవితాలను సుస్థిరం చేయడం, వారికి కనీస అవసరాల భరోసా కల్పించడం మన ప్రభుత్వ ధ్యేయం.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సంక్షేమ పాలన ఫలితంగా ప్రతి ఇంటికి సంతోషం చేరుతోందని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు , అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్యలను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ ,వార్డ్ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఎస్పీ సత్కారం

**నరసరావుపేట క్రైమ్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు అందించి, పదవీ విరమణ పొందిన మీరు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తారని జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి, వారి సేవలను ప్రశంసించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రిటైర్ అయిన పోలీసు ఉద్యోగులకు ఆ దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, వారి కుటుంబ సభ్యులతో శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణారావు, పదవి విరమణ పొందిన ఏఎస్ఐ టి. హరిబాబు, ట్రాఫిక్ కానిస్టేబుల్ జి. సుధాకర్, హోంగార్డు జె. శ్రీనివాసరావు దంపతులకు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి జేవి. సంతోష్ (పరిపాలన), డీఎస్పీ (ఏఆర్ ) మహాత్మాగాంధీ రెడ్డి, వెల్ఫేర్ ఆర్.ఐ వి. గోపీనాథ్, పల్నాడు జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాలరావు, ఎం.టి ఆర్.ఐ ఎస్. కృష్ణ, పోలీసులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా కొనసాగిన ఒంగోలు గిత్తల బలప్రదర్శన

### హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖ వైద్యులు

**నరసరావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** నరసరావుపేటలోని సత్తెనపల్లి రోడ్ లో ఉన్న జిల్లా క్రీడా ప్రాంగణంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు బుధవారం ఉత్సాహంగా కొనసాగాయి. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన ఎడ్ల జతలు పోటీల లో పాల్గొన్నాయి. ఎడ్ల పోటీలను . రెండు తెలుగు రాష్ట్రాల నుండి అత్యుత్తమ ప్రదర్శనను ఇచ్చేందుకు ఎడ్ల యజమానులు పోటీ పడ్డారు. పోటీలు ఆద్యంతం రసవత్తరంగా సాగాయి. ఎడ్ల బండలాగుడు పోటీలను తిలకించేందుకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రైతులు ప్రజలు తరలివచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో పకడ్బందీతో ఈ పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశసంస్కృతి,సంప్రదాయంలో ఎడ్ల పందాలు భాగమని వారు పేర్కొన్నారు. ఈ మూడు రోజుల్లో పోటీలను సుమారు పదివేల మంది తిలకించినట్లు పోటీల నిర్వాహక కమిటీ వారు తెలిపారు. పోటీలను ప్రారంభించి, బహుమతులు అందజేసిన ప్రముఖులలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తో పాటు, పార్లమెంటు సభ్యులు లావు కృష్ణదేవరాయలు మరియు పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్, జిజిహెచ్ సూపర్డెంట్ ఎస్ఎస్వి రమణ, డాక్టర్ చదలవాడ అమూల్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య, ముస్లిం మైనారిటీ మోలానా అహ్మద్ భాష, వేములపల్లి నర్సయ్య,. కొల్లి బ్రహ్మయ్య,. కడియాల రమేష్, నరసరావుపేట ప్రముఖ డాక్టర్స్. మాజీ మంత్రివర్యులు కాసు కృష్ణారెడ్డి, బోయన శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో వారం రోజులు పాటు ఈ పోటీలను నిర్వహించడం విశేషం అన్నారు. కమిటీ సభ్యులకు పేరుపేరునా వారు అభినందనలు తెలిపారు.







## అచ్చంపేటలో ఫ్లెక్సీల వివాదం

**అచ్చంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** అచ్చంపేట మండల కేంద్రంలో ఇంతవరకు ఎప్పుడూ లేని విధంగా అధికార కూటమి నాయకులు, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య ఫ్లెక్సీల వివాదం రాజుకుంది. గవర్నమెంట్ ఆస్పత్రి ప్రాంగణంలో వైఎస్సార్సీపీకి చెందిన అచ్చంపేట మండల జడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్ రెడ్డి సొంతంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఫ్రేమ్‌పై పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా ఈ వివాదం మొదలైంది. నూతన సంవత్సర శుభాకాంక్షల ఫ్లెక్సీ ఏర్పాటు సమయంలో అధికార కూటమికి చెందిన టీడీపీ నాయకులు కూడా పోటీగా అదే స్థలంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మా సొంత ఫ్రేమ్‌పై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడమేంటని వైఎస్సార్సీపీ నాయకుడు, అచ్చంపేట గ్రామ సర్పంచ్ కంబాల వీరబాబు అధికార కూటమి నాయకులను ప్రశ్నించగా, టీడీపీ నేతలు ఆయనతో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం.



వైఎస్సార్సీపీ నేతల ఫ్రేమ్‌లపై టీడీపీ నేతలు ఫ్లెక్సీలు కట్టడమేంటని వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అచ్చంపేటలో అధికార పార్టీ నేతలు కావాలనే రాజకీయ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్,కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

**పెదకూరపాడు,డిసెంబర్ 31,ప్రభాతవార్త:** ఈనెల 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు జిల్లా స్థాయిలో వాలీబాల్,కబడ్డీ షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు జరుగుతాయని జన చైతన్య సమితి ప్రతినిధులు తుళ్లూరి సాంబశివరావు వీలుతోటి అనిల్ కుమార్ తెలిపారు. మేర యువభారత్ గుంటూరు,యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వము సౌజన్యముతో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా స్థాయిలో ఈక్రీడా పోటీలు పెదకూరపాడులోని జి ఆర్ సి ఆర్ కే శ్రీ చైతన్య స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈపోటీలు జరుగుతాయని వారు వివరించారు. ఈపోటీలలో 16 నుండి 29 సంవత్సరాలలోపు యువతి యువకులు పాల్గొనవచ్చని వారు వివరించారు. కబడ్డీ,వాలీబాల్,షటిల్ బ్యాడ్మింటన్,పరుగుపందెం,షాట్‌పుట్, లాంగ్ జంప్ పోటీలను నిర్వహించనునట్లు వారు తెలిపారు.జిల్లాస్థాయి క్రీడా పోటీలలో విజేతలకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన సర్టిఫికెట్లును బహుకరించినట్లు వారు వివరించారు. వివరాలకు 8886777767, 9848977677 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

## మాంసపు దుకాణాలపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**సత్తెనపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో యట మాంసం కొనుగోలు చేసిన ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో మున్సిపల్ కమిషనర్ నంబూరి ఆనంద్ కుమార్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ విజయ సారధి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.రఘురాం నగర్ జిల్లా పరిషత్ ఆఫీస్ మూలమలుపు వద్ద ఉన్న మాంసపు దుకాణాలను మరియు కాకతీయ కళ్యాణ మండపం కి వెళ్లే దారిలో సునీల బార్ వద్ద ఉన్న మాంసపు దుకాణాలను, గుంటూరు ప్రధాన రహదారిపై ఉన్న ఆర్.సి.యం చర్చి సిపిఎం స్తూపం వద్ద వున్న మాంసం దుకాణాలను తనిఖీలు చేయగా చనిపోయిన జీవుల మాంసాన్ని విక్రయిస్తున్నట్లు తెలుసుకున్నారు. కట్ చేసి ఉన్న మాంసాన్ని, ఏటను స్వాధీనం చేసుకున్నారు. మాంసం దుకాణా దారుల ఇళ్లలోని ఫ్రీజ్ లలో కేజీల కొద్దీ నిల్వ మాంసం ఉందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా చనిపోయిన జీవల మాంసాన్ని కోయటం అమ్మడం వంటి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే మున్సిపల్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని మాంసం దుకాణదారులకు హెచ్చరించారు. చనిపోయిన మాంసాన్ని స్వాధీనం చేసుకుని డంపింగ్ యార్డ్ కి పంపించామని,భూమిలో పాతి పెట్టడం జరిగిందని తెలిపారు. కొనుగోలుదారులు ఎవరైనా మాంసం కొనుగోలు చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



## రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి: ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

**నరసరావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త** :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాక రాష్ట్రాభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కొనియాడారు. బుధవారం నరసరావుపేట పట్టణంలోని 11, 22, 23, 24 వ వార్డులలో ఎమ్మెల్యే అరవిందబాబు, రాష్ట్ర గ్రంధాలయ ఛైర్మెన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం పట్ల పెన్షనర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. సుపరిపాలన ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రజలందరూ ఎంతో ప్రశాంతంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. మాటను నిలుపుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ల పెంపు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎంత ఆర్థిక భారం ఉన్నప్పటికీ పింఛన్ దారులకు క్రమం తప్పకుండా నగదు అందజేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని వార్డులతో పాటు గ్రామాలలోనూ ఒకరోజు ముందుగానే పెన్షన్ అందజేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏ.ఎం.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఇ విభాగానికి ఎన్‌బిఏ గుర్తింపు

**నరసరావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** నర్సరావుపేటలోని ఏ.ఎం. రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ముఖ్యమైన ఘనతను సాధించింది.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సి. ఎస్. ఈ) విభాగానికి దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన సంస్థ అయిన నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్ ( ఎన్.బి.ఏ ), న్యూఢిల్లీ నుండి 3 సంవత్సరాల పాటు అధికారిక గుర్తింపు లభించింది. ఈ గుర్తింపు పొందడం ద్వారా కళాశాలలోని విద్యా ప్రమాణాలు, బోధనా విధానాలు, పరిశోధన కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల ఫలితాలు మరియు నిరంతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.కళాశాల చైర్మన్ అట్లూరి శ్రీనివాస రెడ్డి, సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి ఈ ఘనతకు కృషి చేసిన సీఎస్ఈ విభాగ అధ్యాపక బృందం, హెచ్డీలు, బోధనా మరియు బోధనేతర సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందించారు. నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష యంతో గత కొన్నేళ్లుగా చేసిన నిరంతర శ్రమకు ఈ ఎన్బిఏ గుర్తింపు గుర్తింపు సాక్ష్యమని వారు తెలిపారు.

ఎన్బిఏ గుర్తింపు ద్వారా ఏ.ఎం. రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యా రంగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటుందన్నారు. నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య అందించే సంస్థగా ముందుకు సాగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.సి. హెచ్. మల్లికార్జున , డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. కృష్ణ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఏ. పావని ఈ విజయంపై సంతోషం వ్యక్తం చేసారు.

## విజేతలైన రైతులకు బహుమతి ప్రదానం

**నరసరావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** స్థానిక సత్తెనపల్లి రోడ్ లోని స్టేడియం లో నిర్వహిస్తున్న ఒంగోలు ఎద్దుల బండలాగుడు పోటీలలో విజేతలైన రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రఖ్యాత సింజెంటా కంపెనీ ఉత్పత్తులతో రైతులు తాము సాగు చేస్తున్న పంటలను సంరక్షించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఒంగోలు జాతి వృషభరాజముల బల ప్రదర్శన పోటీల వద్ద బుధవారం సింజెంటా అగ్రి మేళా కార్యక్రమం రైతు సోదరులను ఆకట్టుకున్నట్లు తెలిపారు. ఆ కంపెనీ ఉత్పత్తుల ప్రదర్శన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం సంతోషమన్నారు. ఖిసిమోడిస్ ఈ బజ్ లక్కీ డ్రా నిర్వహించి తెగుళ్లపై సమర్థవంతంగా పని చేస్తున్న సిమోడిస్‌మిరావిస్ మందులను రైతులకు బహుమతులుగా ఎమ్మెల్యే అందజేశారు. జిల్లా వ్యవసాయ శాఖ ఏడిఏ హనుమంతరావు మాట్లాడుతూ, మిరప సాగులో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాతావరణ మార్పుల వల్ల వచ్చే తెగుళ్ల నివారణకు వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు తీసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూటర్ హనుమంతరావు, టెర్రిటోరీ మేనేజర్ రాకేష్ మాట్లాడుతూ అగ్రి మేళాకు రైతుల నుండి విశేష స్పందన లభించిందన్నారు. తక్కువ పెట్టుబడితో ఆరోగ్యవంతమైన అధిక దిగుబడుల సాధనకు సింజెంటా కంపెనీ ఉత్పత్తులు వినియోగించాలని సూచించారు. సింజెంటా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు విస్తరించి వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న ఒడిదుడుకులకు ఎప్పటికప్పుడు శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలతో కొత్త పరిశోధకులు చేసి రైతులకు అండగా ఉందన్నారు. రైతులకు ఆయా పంటలలో చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.సిమోడిస్ 240 మి.లీ మోతాదు ఎకరా పంటపై పిచికారీ చేయడం ద్వారా త్రిప్స్, నల్లి వంటి తెగుళ్లను సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. మిరావిస్ 200 మి.లీ ఎకరం పంటకు వాడటం ద్వారా ఆంత్రాక్నోస్, కొమ్మకుళ్లు, కాయమచ్చ, బూడిద తెగుళ్ల నివారించవచ్చన్నారు.



## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పరామర్శ

**రొంపిచర్ల, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలంలో బుధవారం వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. మండల కేంద్రమైన రొంపిచర్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన చపారపు రాధమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాధమ్మ ఆత్మ కు శాంతి కలగాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరుకున్నారు. మండల పార్టీ నాయకులు పలువురు ఆయన వెంట ఉన్నారు. అదేవిధంగా నరసరావుపేట పట్టణంలోని లింగంగుంట్ల కాలనీలో కాసు చిన్నమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలోని పార్టీ నాయకులు,కార్యకర్తలతో మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట ఉన్నారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంఎఎం విద్యార్థినుల ఎంపిక

**నకరికల్లు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** కేసానుపల్లి గ్రామంలోని ఎంఎఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినీలు షేక్. కరిష్మా, జి. రూప, ఎ. బిందు, వి. మోనికలు విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్యా బుధవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 2026 జనవరి 2 5 వరకు పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం గ్రామంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రామారావు విద్యార్థినిల అత్యుత్తమ ప్రదర్శనను అభినందించారు. అభినందన కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు సన్నీ డానియల్, శంకర్ కృషిని కళాశాల యాజమాన్యం అభినందించారు.

## జాతీయస్థాయి ఫుట్ బాల్ జట్టుకు ఢిల్లీ స్కూల్ విద్యార్థి ఎంపిక

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ స్కూల్ విద్యార్థి డి. అక్బర్ ఆలీ ఎంపికైనట్లు పల్నాడు జిల్లా ఎస్జిఎఫ్ సెక్రెటరీ ఎన్. సురేష్ కుమార్ బుధవారం తెలిపారు. డిసెంబర్ 7, 8 ,9, తేదీలలో స్థానిక డాక్టర్ కోడెల శివప్రసాద్ ప్రాంగములో రాష్ట్ర స్థాయి ఎస్జిఎఫ్ అండర్ 17 బాలుర విభాగం నిర్వహించిన పోటీలకు రాష్ట్రం నుండి 13 జిల్లాలు పాల్గొనగా పల్నాడు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అక్బర్ ఆలీ అత్యుత్తమ ప్రతిభ కనపర్చి హర్యానాలో జరిగనున్న జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు అర్హత సాధించినట్టు చెప్పారు. ఈ సందర్భంగా డి. అక్బర్ ఆలీని స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు, డైరెక్టర్ నాగోతు సబిత అభినందించారు. చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగిన అన్ని క్రీడలలో తమ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మంచి విజయాలు సాధించారని, చదువుతోపాటు క్రీడలకు మా స్కూల్ ఎక్కువగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రేఖ పులేకర్ కోచస్ సురేంద్ర, షరీఫ్, శ్రీకాంత్, శంకర్, సాంబ, కస్తూరి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## పేదల పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**అచ్చంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** అచ్చంపేట మండలం కస్తాల గ్రామంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముందస్తు పెన్షన్లను పంపిణీ చేశారు. జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం



సందర్భంగా పెన్షన్లను ముందుగానే అందించాలని కూటమి ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ముందుగానే పెన్షన్లు అందజేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, ముందస్తు పెన్షన్ పంపిణీ కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, గ్రామ అధ్యక్షులు కె. శ్రీధర్, సొసైటీ డైరెక్టర్ ఎస్.కే. ఖాజావలి, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు హాజరుకావాలి



**నిజాంపట్నం, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు వ్రాయాలని ఎంఇఓ శోభాచంద్ తెలిపారు. బుధవారం ఆయన సాంఘీక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష వ్రాసే విధానంపై సూచనలు చేస్తున్నామన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదవాలని కోరారు. అర్థంకాని పాఠ్యాంశాలను సంబంధిత ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరంగా వేడుకలు జరుపుకోవాలి



**రేపల్లె, డిసెంబరు 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా ఆహ్లాదకరంగా ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి గొడలకు దిగినా మద్యం మత్తులో వాహనాలను నడిపినా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రేపల్లె పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అవసరమనుకున్న ప్రాంతాలలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ధ్వని కాలుష్యానికి పాల్పడేవారిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ప్రతి శనివారం నో యాక్సిడెంట్ డే : జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

**రేపల్లె డిసెంబరు 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం(2026) నుంచి ప్రతి శనివారం నో యాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తామని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ చెప్పారు. మంగళవారం



రాత్రి రేపల్లె డిస్పీ కార్యాలయం తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు శక్తి వంచన లేకుండా పోలీస్ యంత్రాంగం పనిచేస్తోందన్నారు. మహిళలు, బాలికల సంరక్షణకు ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, గంజాయి విక్రయాలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరిస్తామని ఆయన చెప్పారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేస్తామని ఉమామహేశ్వర్ తెలిపారు. బాణా సంచా పేల్చడం, అనుమతికి మించిన ధ్వనితో డీజేలు వినియోగించడం చట్టరీత్యా నేరమని ఆయన స్పష్టం చేశారు. సైలెన్సర్ తొలగించి ధ్వనులకు కారణమైన వాహనాలను సీజ్ చేస్తామని చెప్పారు. యువతపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు పొందలేరని ఎస్పీ తెలిపారు. రేపల్లె పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో కేసులను త్వరితగతిన దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీచేసినట్లు ఎస్పీ వెల్లడించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని కింది స్థాయి పోలీసు అధికారులను ఆదేశించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు, రేపల్లె టౌన్ సిఐ మల్లికార్జునరావు, రూరల్ సిఐ ఆర్.సురేష్‌బాబు, వేమూరు సిఐ ఆంజనేయులు, చుండూరు సిఐ ఆనందరావు, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఒక వరం

**నిజాంపట్నం, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు, వితంతువులకు, వికలాంగులకు, మత్స్యకారులకు, గీత కార్మికులకు అందజేస్తున్న ఎన్‌టిఆర్



భరోసా పింఛన్లు ఒక వరమని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో ఆయన పింఛన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేయలేక, పూట గడవని ఎందరో కూటమి ప్రభుత్వం అందించే పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. పింఛన్ అందితేనే వారికి ఆ నెల గడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదెపా పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌బాబు అలిఖాన్, పంచాయితీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, నర్రా సుందరయ్య, రాధ, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొత్తపాలెంలో మండలపార్టీ అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు పెన్షన్లు పంపిణీ చేశారు. ముత్తుపల్లిలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ల ఫ్లెక్సీలకు దివ్యాంగులు పాలాభిషేకం నిర్వహించారు.

## ప్రజల సంక్షేమం నెరవేరాలి

**రేపల్లె, డిసెంబరు 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో ప్రజల సంక్షేమం నెరవేరాలని రేపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, ప్రముఖ వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని ప్రజలకు మోపిదేవి శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. గడచిపోయిన సంవత్సరం(2025) కంటే నూతన సంవత్సరం(2026)లో ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి అభివృద్ధి సాధించాలని మోపిదేవి శ్రీనివాసరావు తెలియజేశారు. గురువారం ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం వద్ద నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన చెప్పారు.



## విద్యార్థులకు పరుపుల పంపిణీ

**రేపల్లె, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సూఫీ పుణ్యక్షేత్రమైన కడప పెద్దదర్గా 10వ పీఠాధిపతి హాజరత్ ఖ్వాజా సయ్యద్ షా అమినుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేని చిష్టిఉల్ ఖాదరి



జన్మదినం సందర్భగా రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు, రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు అనగాని శివప్రసాద్ కేక్ కట్ చేశారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రేపల్లె ప్రభుత్వ బాలికల వసతి గృహంలో పాములపాటి సందీప్, తలశిల దినేష్‌ల సహకారంతో అనగాని శివప్రసాద్ పరుపులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ ఎన్.రామలక్ష్మి, తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, పట్టణ టిడిపి అధ్యక్షుడు మేకా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీహాలు నిర్మాణానికి శంకుస్థాపన

**రేపల్లె, డిసెంబరు 31, ప్రభాతవార్త:** బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్ మంజూరు చేసిన రూ.20 లక్షలు



నిధులతో పట్టణంలోని పెద్ద మసీదు దగ్గర కమ్యూనిటీ హాలు నిర్మాణానికి బుధవారం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు, రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు అనగాని శివ ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, టౌన్ ప్లానింగ్ అధికారి గోవర్ధన్, మాజీ కౌన్సిలర్ షేక్ జమీర్, టిడిపి బాపట్ల పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు జి.మురహరిరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ సలీం, జామియా మసీదు కార్యదర్శి షేక్ మొహిద్దీన్, 26వ వార్డు టిడిపి అధ్యక్షుడు పఠాన్ గౌస్, మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ శిక్షకుల నియామకానికి ధరఖాస్తు ఆహ్వానం

నగరం, డిసెంబర్31, ప్రభాతవార్త: ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ధూళిపూడి, నగరం మండలంలో యోగ శిక్షకులుగా పనిచేయుటకు ఆసక్తి కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ మాదురి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా నందు పి.జి, డిగ్రి లేదా డిప్లోమా చేసి అనుభవం కలిగిన అభ్యర్ధులకు తొలి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఒక నెలయందు స్త్రీ యోగా శిక్షకులు 20గంటలు, పురుష యోగా శిక్షకులు 32గంటలు శిక్షణా తరగతులు నిర్వహిచాలని, ప్రతి గంటకు రూ.250 గౌరవ వేతనం చెల్లించటం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్ధులు జనవరి 6వతేది ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంట మధ్య సర్టిఫికెట్స్‌తో హాజరుకాలని, మరిన్ని వివరాలకు 9346665941 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## ఎస్‌టియు డైరీ ఆవిష్కరణ

కొల్లిపర, డిసెంబరు 31, ప్రభాతవార్త: ఉపాధ్యాయులకు ఉపయోగపడే ఉపయుక్తమైన విషయాలతో రూపొందించిన 2026 ఎస్‌టియు పాకెట్ డైరీని కొల్లిపర మండల విద్యాశాఖ అధికారి కె.ఝాన్సీలత బుధవారం



ఆవిష్కరించారు. డైరీ, జీవోల పుస్తకం, వాల్ కాలండర్స్, స్టిక్కర్స్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు కొల్లిపర మండల శాఖ టీమ్ పఠాన్ సమీరుద్దీన్ ఖాన్, పి.సురేష్, ఎస్.రామచంద్రయ్య, జి.ఏడుకొండలు, కె.నరసింహారావు, డి.కిషోర్‌బాబు, వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలి

**-లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు ఝాన్సీ రాణి**

పొన్నూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త: మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలని లయన్స్ క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీ రాణి పిలుపునిచ్చారు. స్థానిక లయన్స్ పాలీ సర్వీస్ సెంటర్‌లో పేద మహిళకు కుట్టు మిషన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలబడేం దుకు లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ ఆధ్వర్యంలో తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా పది మందికి సహాయం చేసినవారమవుతామన్నారు. సేవా, స్నేహమే లయన్స్‌క్లబ్‌ల పరమావధిగా పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.మోహనలక్ష్మి, కోశాధికారి పి.నిర్మలాదేవి తదితరులున్నారు.



## లైసెన్స్ లేని ఎరువుల వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**కొల్లిపర, డిసెంబరు 31, ప్రభాతవార్త:** మండలంలోని ఎరువుల దుకాణాలను బుధవారం ప్రత్యేక నిఘా బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. అధికారులు రికార్డుల ను పరిశీలించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేశారు. ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయాలు జరపాలని ఆదేశించారు. ధరల పట్టిక బహిరంగంగా ప్రదర్శించాలని సూచించారు. ఏ రోజు వివరాలు ఆ రోజే రికార్డులలో నమోదు చేయాలని, లైసెన్సు లేకుండా ఎరువులను విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సహాయ వ్యవసాయ సంచాలకులు సునీల్, మండల వ్యవసాయశాఖ అధికారి బి.సురేష్‌బాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లిపర శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూరుశాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి

మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** పింఛన్ లబ్దిదారులకూ బుధవారమే నూరుశాతం పంపిణీ చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు ఆదేశించారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో కమిషనర్ పర్యటించి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా పింఛన్ లబ్దిదారులకు ఒక రోజు ముందే ప్రభుత్వం పెన్షన్‌ను పంపిణీ చేయమని చెప్పిందన్నారు. అందులో భాగంగా నూరుశాతం పూర్తి చేసే విధంగా సిబ్బందిని చైతన్య పరిచామన్నారు.



## ఎస్సీ,ఎస్టీలకు ప్రభుత్వం కేటాయించిన నిధులు షెడ్యూల్ కులాల అభివృద్ధికి ఉపయోగించాలి : జిల్లా కలెక్టర్

**బాపట్ల, డిసెంబర్31, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం ప్రభుత్వము కేటాయించి నిధులు ఆయా శాఖల పరిధిలో కేటాయించిన శాతం ప్రకారం నిధులు ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం ప్రభుత్వము కేటాయించిన నిధులు ఎస్సీ ,ఎస్టీల అభివృద్ధికి ఉపయోగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖలలోఎస్సీ, ఎస్టీలకు అభివృద్ధికి కేటాయించిన వ్యయానికి సంబంధించిన శాతం ఖచ్చితంగా ఖర్చు చేయాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి కేటాయించిన లక్ష్యం మేరకు ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలని సంబంధిత శాఖ ల అధికారుల ను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద ఎస్సి, ఎస్టీ లబ్ధిదారులకు లబ్ధి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2025 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ ఎస్టీలకు అభివృద్ధికి పూర్తిస్థాయిలో నిధులు ఖర్చు చేయాలన్నారు. డిఆర్డిఏ పరిధిలో స్త్రీనిధి కింద రుణాల మంజూరులో, ఉన్నతి, పీఎంఎఫ్ఎంఈ లక్ష్యాలకు సంబంధించి పురోగతి తీసుకురావాలని, ఉపాధి హామీ కింద ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూర్చాలని, హౌసింగ్, ఏపీఎంఐపీ, అగ్రికల్చర్, సివిల్ సప్లై, మున్సిపాలిటీ ఇతర అన్ని శాఖల పరిధిలో వారికి కేటాయించిన లక్ష్యాలను



చేరుకోవడంపై దృష్టి సారించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లతో సోషల్ వెల్ఫేర్ డిడి, డిటిడబ్ల్యూఓలు మాట్లాడి షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం కేటాయించిన పర్సంటేజ్ ప్రకారం నిధులు ఖర్చు చేసేలా చూడాలని. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం నిధులను కేటాయించి వాటిని ఖర్చు చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని, వీలైనంతవరకు అధికారులు లక్ష్యాన్ని చేరుకునేందుకు దృష్టి పెట్టాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలకు లబ్ధి చేకూర్చేందుకు ఆయా శాఖల అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ పి డి.లవన్న, సిపిఓ, ఏ.ఎస్.రాజు, మహిళ శిశు సంక్షేమ సాధికారత అధికారిణీ రాధమాదవి, సాంఘిక, గిరిజన సంక్షేమ, పశుసంవర్ధక, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎస్పీడీసీఎల్ , మైనర్ ఇరిగేషన్, హార్టికల్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, డ్వామా, డిఎస్ఓ డీఈఓ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

**బాపట్ల, డిసెంబర్31, ప్రభాతవార్త:** పేదల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమాన్ని ఇంకొల్లు మండలం ఇంకొల్లు పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో రూ.నాలుగు లక్షలతో దాతలు నిర్మించిన నూతన వేదికను కలెక్టర్ వినోద్ కుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.



ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలు, నిరుపేదలను సంరక్షించడానికే పింఛన్ పథకాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందన్నారు. వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు విస్మరించరాదన్నారు. పింఛన్ పంపిణీ సమయంలోనైనా తల్లిదండ్రులను పరామర్శించాలని, బాపట్ల జిల్లా 20 మండలాలకు చేరడం, అద్దంకి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. బ్లాక్ బార్లీ పొగాకును ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కొనుగోలు చేసిందన్నారు. మిగిలిపోయిన మరికొంత పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. గడిచిన నష్టాలను చూసిన రైతులు ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగు చేసుకోవాలన్నారు. మొక్కజొన్నకు మంచి గిట్టుబాటు ధరలు ఉన్నాయని, పత్తి రైతుల సమస్యను పరిష్కరించి గుంటూరులోని పత్తి కొనుగోలు కేంద్రంలో కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేయరాదని, ప్రభుత్వం ప్రకటించిన తదుపరి సాగు చేసుకోవాలన్నారు. ఆర్ ఎస్ కేలు, రైతు సహకార సంఘాల వద్ద యూరియా అందుబాటులో ఉందన్నారు. ఏ మండలంలో రైతులకు భూములు ఉంటే ఆ మండలాల్లోనే యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్ధంగా అమలు చేస్తున్నారని . కూటమి పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. జనవరి ఒకటో తేదీన ప్రజలంతా వేడుకల్లో ఉంటారనే ఉద్దేశంతో ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఆటోనగర్, ఫెసిలిటేట్ సెంటర్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఏటా ఎత్తిపోతల పథకం కింద తాగునీటి అవసరాల కొరకు పంచాయితీ నుంచి రూ.ఎనిమిది లక్షల నిధులను ఖర్చు చేస్తున్నారని వివరించారు. శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, పర్చూరు ఇంకొల్లు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, మండల ప్రత్యేక అధికారి శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధి,మహిళలు,రైతులు,కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**బాపట్ల, డిసెంబర్31, ప్రభాతవార్త:** అన్ని వర్గాల అభివృద్ధి, మహిళలు, రైతులు, కార్మికుల సంక్షేమానికి కూటమిప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానికపార్టీ కార్యాలయంలో బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బుదవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా తాను పనిచేస్తున్నానన్నారు. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి ,సంక్షేమం కోసం రూ.468కోట్లు కర్చుతో సంక్షేమ కార్యక్రమాలే చేపట్టడం జరిగిందన్నారు..అదే విధంగా గత ఏడాది కాలంలోనే నియోజకవర్గంలో రహదారులు, భవనాల శాఖ, పర్యాటక రంగం, పంచాయితి రాజ్ పిఆర్‌యూ, నీటి పారుదల, దేవాదాయశాఖ, మున్సిపాలిటి, ఏపిఎస్‌ఆర్‌టిసి, అడవిపల్లి పాలెలో జెట్టి నిర్మాణం కోరకు, కెబిపాలెంలో గూడౌన్ నిర్మాణం కొసం, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్‌ఆర్‌ఈజిఎస్ కింద మొత్తం రూ,271కోట్లు కర్చు చేయడం జరిగిందన్నారు. 197 సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. బాపట్ల జిల్లా విషయంలో ఎవరు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ముఖ్యంగా వైసిపి శ్రేణులు అందోళన చెందాల్సినఅ వసరం ముఖ్యంగా లేదన్నారు. అదే విధంగా బాపట్లలో ప్రభుత్వ మెడికల్ వైద్యశాల రెండవ విడతలో పిపిఓ పద్దతిలో నిర్మాణం జరుగుతుందన్నారు. రెండు సంవత్సరాల కాలంలోనే నియోజకవర్గ అభివృద్దికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చెపట్టామని రానున్న మూడు సంవత్సరాల కాలంలో మరింతగా అబివృద్ది దిశగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామన్నారు. 2047 పిఎం అలోచన విదానానికి అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. 2029లో



మరళా రాష్ట్రంలో తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. దాని కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ది దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెలుతుందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ది పదంలో నడిపిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్వర్యంలో అమలవుతున్న అనేక సంక్షేమ పదకాలు దేశానికే అదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పదకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు, మెగా డిఎస్సీద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేపట్టామన్నారు. నియోజకవర్గ ప్రజలందరికి నూతన, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, మందపాటి అంద్రేయ, గొల్లపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**చెరుకుపల్లి ,డిసెంబర్ 31, ప్రభాతవార్త :** విద్యార్థినే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్ఐ టి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల దశ నుండి క్రమశిక్షణతో విద్యను నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో సమాజంలో మంచి గుర్తింపు తో కూడిన ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని అన్నారు. ముఖ్యంగా నేటి ఆధునిక సమాజంలో టెక్నాలజీ అభివృద్ధి చెందిన కొలది దానిని మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం కాకుండా అందుకు భిన్నంగా అవగాహన పొందాలనుకోవడం విద్యార్థుల జీవితాలను ప్రభావం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ ,డ్రగ్స్, మైనర్ డ్రైవింగ్ తద్వారా రోడ్ యాక్సిడెంట్లు వంటి అంశాలపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్న చిన్న సరదాల కోసం టెక్నాలజీని చట్ట విరుద్ధంగా ఉపయోగించుకోవడం అత్యంత నేరపూరితమైన విషయం అన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాలకు పాల్పడిన, సహకరించిన అటువంటి నేరస్తులు తమ జీవితాన్ని కోల్పోతారు అన్నారు. ముఖ్యంగా మైనార్టీ తెరకుండా వాహనాలు నడపరాదని తద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై తాను నష్టపోవడమే కాకుండా ఎదుటి ప్రయాణికులకు కూడా నష్టం జరుగుతుందని కావున విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ చట్టాలు పై అవగాహన కలిగి నడుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



# విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతంగా నిర్వహించాలి : బాపట్ల జిల్లా ఎస్పీ

**బాపట్ల,డిసెంబర్31,ప్రభాతవార్త:** రౌడీ కార్యకలాపాలను సహించేదిలేదని, ఎవరైనా రౌడి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ బుధవారం తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ పరిసరాలు, రైటర్ గది, కంప్యూటర్ రూమ్, వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలు, ఉమెన్ హెల్ప్ డెస్క్,



రిసెప్షన్, స్టేషన్ ఎస్‌హెచ్‌ఓల గదులను పరిశీలించారు. అత్యవసర నంబర్లకు వచ్చిన కాల్స్‌కు పోలీసులు ఏ విధంగా స్పందిస్తున్నారో, కాల్ వచ్చిన తరువాత ఎంత సమయంలో సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తున్నారో వివరంగా ఆరా తీశారు. సంబంధిత వివరాలను రికార్డుల్లో క్షుణ్ణంగా నమోదు చేస్తున్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అత్యవసర కాల్స్‌కు వేగంగా స్పందించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రాధాన్య అంశాల బోర్డు, ప్రతి వారం ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అంశాలను సూచించే వీక్లీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రివ్యూ సబ్జెక్ట్స్ బోర్డులను ఆయన పరిశీలించారు. పోలీస్ సిబ్బంది జవాబుదారీతనంతో విధులు నిర్వహిస్తూ, వీక్లీ ఎన్‌ఫోర్స్‌మెంట్ పనులను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. వార్డ్ సచివాలయ మహిళా పోలీసులతో ప్రత్యేకంగా మాట్లాడి వారు విధులు నిర్వహిస్తున్న వార్డ్ సచివాలయాల వివరాలను తెలుసుకున్నారు. మహిళా పోలీసులందరూ ఉన్నత విద్యావంతులైనందున మహిళలకు, విద్యార్థులకు శక్తి యాప్, మహిళా చట్టాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో శక్తి బృందాలతో కలిసి పాల్గొనాలన్నారు. మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలని, గంజాయి లేదా ఇతర అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు వెంటనే తెలియజేయాలన్నారు. పోలీస్ అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, సంబంధిత న్యాయస్థానాల్లో అభియోగపత్రాలు దాఖలు చేసి నిందితులకు శిక్షలు పడేలా కేసుల ట్రయల్స్‌ను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని, వారు ఎవరిని కలుస్తున్నారు, మళ్లీ నేరాలకు పాల్పడే అవకాశాలున్నాయా అనే అంశాలను పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బాపట్ల పట్టణంలో గతంతో పోలిస్తే రౌడీ కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయన్నారు. రౌడీ షీటర్లు తిరిగి నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించాల్సిన బాధ్యత స్టేషన్ ఎస్‌హెచ్‌ఓల దేనన్నారు. పల్లె నిద్ర, విజిబుల్ పోలీసింగ్, నైట్ బీట్, పెట్రోలింగ్‌లను సమర్థవంతంగా నిర్వహిస్తే నేరాలను గణనీయంగా తగ్గించవచ్చునన్నారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా, ఆహ్లాదకరంగా జరుపుకోవాలని, వేడుకల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, బైక్ స్టంట్లు చేయవద్దని హెచ్చరించారు. మహిళలను లేదా ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించినా, రోడ్లపై కేక్ కట్టింగ్ నిర్వహించినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సముద్రతీర ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించుకోదలచిన రిసార్ట్స్ హోటల్ నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు. పోలీస్ శాఖ సూచనలను ఉల్లంఘించి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు పొందడం కష్టతరమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, ఎస్‌బీ సీఐ జి.నారాయణ, బాపట్ల పట్టణ సీఐ ఆర్.రాంబాబు, పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది, వార్డ్ సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# కాటూరి శిల్పశాలలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్31(ప్రభాతవార్త):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన సూర్య శిల్పశాల వారి, కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆకోనూర్ లోఉన్న కాటూరి ఆర్ట్ గ్యాలరీ 2025 సంవత్సరంలో నిర్వహించిన ముఖ్య కార్యక్రమాలను ప్రతిబింబించే



ఒక క్యాలెండర్‌తో పాటు, గ్యాలరీలో ప్రదర్శనలో ఉన్న కళాఖండాలను ప్రతిబింబించే విధంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంతో కూడిన ప్రత్యేక క్యాలెండర్ మరియు ఐరన్ స్క్రాప్‌తో రూపొందించిన విగ్రహాలతో కూడిన మరొక ప్రత్యేక క్యాలెండర్‌ను పట్టణానికి చెందిన ప్రముఖులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీమతి నన్నపనేని రాజకుమారి, దళిత యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి,తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ,కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం,సినీ దర్శకులు దిలీప్ రాజా,ప్రముఖ పారిశ్రామికవేత్త మునగాల శ్యామ్,గణేష్ యూత్ వీరవల్లి మురళి,తెలుగుదేశం పార్టీ నాయకులు కనగాల నాగభూషణం,నాజర్‌పేట లక్ష్మీనరసింహ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, గానకళాకారులు వెంపటి సత్యనారాయణ,రాష్ట్రపతి అవార్డు గ్రహీత సూజ కవి ఆయనాల మల్లేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు కాటూరి ఆర్ట్ గ్యాలరీలోని విగ్రహాలు సజీవంగా కనిపిస్తున్నాయని ప్రశంసించారు.ముఖ్యంగా నూతనంగా ఆవిష్కరించిన 20 టన్నుల ఐరన్ స్క్రాప్‌తో రూపొందించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం అత్యంత అద్భుతంగా ఉందని కొనియాడుతూ శిల్పకారులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర,శ్రీహర్షలను అభినందించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి శ్రీమతి నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ,ఇలాంటి అపూర్వ కళాఖండం ఎక్కడా చూడలేదని,ఈ విగ్రహాన్ని నూతన రాజధాని ప్రాంతంలో ప్రతిష్ఠించాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.దళిత యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి మాట్లాడుతూ,కాటూరి ఆర్ట్ గ్యాలరీ తెనాలి ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింప చేస్తున్నదని,విశ్వవ్యాప్తంగా తప్పనిసరిగా సందర్శించాల్సిన గ్యాలరీ అని పేర్కొన్నారు.గానకళాకారులు వెంపటి సత్యనారాయణ కాటూరి శిల్పాలపై కవితను చదివి ప్రేక్షకులను విశేషంగా అలరించారు. తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ మాట్లాడుతూ,ఇది కేవలం కాటూరి ఆర్ట్ గ్యాలరీ కాదని, తన దృష్టిలో ఇది "కాటూరి ఆర్ట్ గ్యారేజ్" అని వ్యాఖ్యానించారు. వాహనాలకు ఉపయోగించే నట్లు, బోల్టులు, ఆటోమొబైల్ భాగాలను ఉపయోగించి అత్యద్భుతమైన కళాఖండాలను రూపొందించారని కొనియాడారు. కళాకారుల దృష్టిలో పడితే పనికిరానిది అంటూ ఏదీ ఉండదని, 20 టన్నుల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఇందుకు సజీవ నిదర్శనమని అన్నారు.గణేష్ యూత్ వీరవల్లి మురళి మాట్లాడుతూ,కాటూరి ఆర్ట్ గ్యాలరీ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.2005 నుంచే కాటూరి వారితో తనకు పరిచయం ఉందని, అప్పటి నుంచి అనేక విగ్రహాలు వారి వద్ద తయారు చేయించానని, ప్రతిశిల్పం సజీవంగా జీవకళ ఉట్టిపడేలా ఉంటుందని ప్రశంసించారు.20 టన్నుల ఐరన్ స్క్రాప్‌తో రూపొందించిన ఛత్రపతి శివాజీ విగ్రహం చూడముచ్చటైన సృష్టి అని పేర్కొన్నారు.సినీ దర్శకులు దిలీప్ రాజా మాట్లాడుతూ, కాటూరి ఆర్ట్ గ్యాలరీని సందర్శించి ఇక్కడి కళాఖండాలను చూసిన తరువాత శిల్పకారుడు కాటూరి వెంకటేశ్వరరావు జీవితంపై ఒక కథను రూపొందించి సినిమాగా తీయాలనే ఆలోచన కలిగిందన్నారు. ప్రస్తుతం తనకు ఉన్న సినిమాలు పూర్తయ్యాక కాటూరి వారిపై సినిమా కోసం స్క్రిప్ట్ సిద్ధం చేస్తామని తెలిపారు.నాజర్‌పేట లక్ష్మీనరసింహ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాటూరి వెంకటేశ్వరరావు తన చిన్నప్పటి బాల్యస్నేహితుడని, ఇలాంటి ప్రతిభావంతుడైన కళాకారుడు స్నేహితుడిగా దొరకటం పూర్వజన్మ సుకృతమని అన్నారు. అటువంటి స్నేహితుడు నిర్వహిస్తున్న కాటూరి ఆర్ట్ గ్యాలరీలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈసందర్భంగా కాటూరి ఆర్ట్ గ్యాలరీ ప్రతినిధులు మాట్లాడుతూ,ఈనాటి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అందరికీ,హాజరైన ప్రజలకు మరియు మీడియా ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# చెడు వ్యసనాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు : ఎస్ఐ

**చెరుకుపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** చెడు వ్యసనాలకు పాల్పడితే ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ టి అనిల్ కుమార్ అన్నారు. టెన్త్ క్లాస్ చదువుకొని వ్యసనాలకు బానిసై వరస దొంగతనాలు చేస్తున్న యువకుడ్ని బుధవారం ఎస్సై టి అనిల్ కుమార్ అరెస్టు చేశారు. వివరాల ప్రకారం మండలంలోని నడింపల్లి గ్రామానికి చెందిన చందోలు జస్వంత్ సిద్దు మండలంలోని పలుచోట్ల మోటార్ బైకులు దొంగతనానికి పాల్పడ్డాడు.



నిందితుని వద్దనుండి నాలుగు బైకులు స్వాధీనం చేసుకోగా వీటిలో మూడు మండల పరిధిలో దొంగతనాలకు పాల్పడగా ఒకటి చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించినట్లు ఎస్ఐ తెలిపారు. వీటి విలువ 235,000 వరకు ఉంటుందని నిందితుని తో పాటు నిందితుడికి సహకరించిన మరో ఇద్దరిపై కూడా కేసు నమోదు చేసి బుధవారం రేపల్లె కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఇటువంటి వ్యసనాలను కు పాల్పడకుండా చక్కగా చదువుకోవాలని ఆయన సూచించారు.

# కోలాహలంగా పింఛన్ల పంపిణీ

**కర్లపాలెం,,డిసెంబర్31,ప్రభాతవార్త:** మండల పరిధిలో బుధవారం కోలాహలంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది ఒకరోజు ముందుగానే పెన్షన్లు లబ్ధిదారులకు అందజేయటంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు కూటమి నాయకులు అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను పలకరించి పింఛన్లు పంపిణీ చేశారు కర్లపాలెం పంచాయతీలు టిడిపి కార్యదర్శి షేక్ బాజీ నాయకులు బేబీ రావు నరవారిపాలెం



పంచాయతీలు సర్పంచ్ నక్కల శేషాద్రి తదితరులు నూతన పింఛన్లు పంపిణీ చేశారు మండల పరిధిలో మొత్తం 7758 పింఛన్లు.వీటికి పంపిణీ చేయాల్సిన నగదు 3.34,42000 సాయత్రం వరకు పంపిణీ జరిగినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. 92శాతం పంపిణీ జరిగింది అన్నారు. జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి నాయకులు వసంత రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరావు ఇతర అధికారులు పెన్షన్ల పంపిణీ ల్లో పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో వయోపరిమితి పెంచాలి

**గుంటూరు విద్య డిసెంబరు 31 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించబోయే జాబ్ కేలండర్ లో గ్రూప్ 1, గ్రూప్ 2 మరియు వివిధ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేయాలని హైకోర్టు న్యాయవాది గుమ్మా శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో న్యాయపరమైన వివాదాలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.. నిరుద్యోగుల విషయంలో నిరుద్యోగుల వయోపరిమితి 42 నుండి 46 సంవత్సరాల వరకు పెంచాలని డిమాండ్ చేశారు.. 2018 నుండి 2025 వరకు ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం ఎదురు చూసి వయోపరిమితి కోల్పోయిన వారికి ఒక అవకాశం కల్పించాలని చెప్పారు.. ప్రభుత్వాలు మారినప్పుడల్లా నిరుద్యోగులు నోటిఫికేషన్ల విషయంలో, సిలబస్ విషయంలో, ప్రశ్నాపత్రాల తయారీ విషయంలో మరియు ఉద్యోగాల భర్తీ విషయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు..ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను పూర్తిగా ప్రక్షాళన చేసి, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో ఉద్యోగాలు భర్తీ చేయాలని వారు సూచించారు...నిరుద్యోగులకు ప్రతి నెల 5000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేసే ప్రతి పోస్టుకు ఎంపికైన ప్రతి అభ్యర్థి యొక్క ఎగ్జామ్ సెంటర్, రిజర్వేషన్, ప్రిలిమినరీ మార్కులు, మెయిన్స్ మార్కులకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు పోస్టుల వారీగా అభ్యర్థులను ఎంపిక చేసిన విధానాన్ని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్ సైట్ లో తెలియ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సంస్థ సభ్యుల సంతృప్తే కాలమానంగా 2025లో కార్యక్రమాలు

**గుంటూరు కల్చరల్,డిసెంబరు 31,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ సభ్యుల సంతృప్తే కాలమానంగా వారి అభిప్రాయాల మేరకే 2025లో వివిధ కార్యక్రమాలు జయప్రదంగా నిర్వహించినట్లు సంస్థ సీనియర్ సభ్యులు అభిప్రాయపడ్డారు.స్థానిక అరండల్‌పేట 15/1లోని కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాలయంలో 2025సంవత్సరంలో కార్యక్రమాల విశ్లేషణ జరిగింది.కార్యక్రమంలో విద్యావేత్త,విశ్లేషకులు ఇ.చంద్రయ్య మాట్లాడుతూ సంస్థ సభ్యుల అభిప్రాయాలకనుగుణంగా సామాజిక, సాంస్కృతిక,ఆరోగ్య కార్యక్రమాలను అవగ్గాహన సంస్థ నిర్వహిస్తుందన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఆరోగ్యసభ,ప్రతినెలా మనమూ పాడుదాం రండి హాస్యవల్లరి కార్యక్రమాలు,బడ్జెట్ విశ్లేషణ,ఎన్నికల ఫలితాల విశ్లేషణ కార్యక్రమాలు సమకాలీన సమాజ సమస్యలపై చర్చా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు.విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ ఒక స్వచ్ఛంద సంస్థ ఇన్ని కార్యక్రమాలు నిర్వహించగలదా అని అందరూ ఆశ్చర్యపడేలా కార్యక్రమాలు నిర్విరామం,నిరాటంకంగా కొనసాగుతున్నాయన్నారు. సమావేశంలో అధ్యాపకులు,సుబ్బారెడ్డి, న్యాయవాది అవధానుల హరి,పి.ఎస్.మూర్తి తదితరులు ప్రసంగించారు.

# మహిళల హెల్ప్‌లైన్ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్31, ప్రభాతవార్త:** మహిళలకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన అందుబాటులోకి తెచ్చిన హెల్ప్‌లైన్ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీవాణి సూచించారు. మహిళల సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్న మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య లక్ష్యాలలో భాగంగా పలు హెల్ప్‌లైన్ నెంబర్లపై వర్సిటీలోని ఇందిరా ప్రియదర్శిని ఉమెన్స్ హాస్టల్ విద్యార్థినులకు బుధవారం అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు విద్యార్థినుల రక్షణకు వర్సిటీ కట్టుబడి ఉందన్నారు. ఇన్‌చార్జ్ రెక్టార్ ఆర్.శివరాం ప్రసాద్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు హాస్టల్ ప్రాంగణంలో అమలౌతున్న క్రమమైన పర్యవేక్షణ, విద్యార్థినుల సంక్షేమం, భద్రతా చర్యల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈసందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ మహిళల హెల్ప్‌లైన్ నెంబరు 181, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098ల ప్రాముఖ్యతలను వివరించారు. ఓఎసి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కె.శాంతి భూషణం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అలాగే ఎక్స్‌ప్లోయిటెడ్ సెక్టార్ మిషన్ గురించి, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందేందుకు ఉపయోగపడే యాక్టివ్ మిషన్ యాప్ వినియోగాన్ని వివరించారు. పెదకాకాని ఎస్ఐ డి.రామకృష్ణ సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రతా చర్యలు, ట్రిపుల్ రైడింగ్ నివారణ, హెల్మెట్ వినియోగం తప్పనిసరిపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ వార్డెన్ డాక్టర్ జె.మాధవి, అధనపు ఛీఫ్ వార్డెన్‌లు డా. వై.సునీత, డా.సృజన తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం మెరుగుదలకు ప్రజల సహకారం అవసరం

**కొల్లిపర, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ప్రజలు సహకరిస్తేనే పారిశుధ్యం పనులు మెరుగుపడతాయని ఎంపిడిఓ విజయలక్ష్మి అన్నారు.బుధవారం మండలంలోని అత్తోటలో పారిశుధ్య పనుల నిర్వహణా తీరును డిప్యూటీ ఎంపిడిఓ భార్గవ్‌తో కలసి ఆమె తనిఖీ



చేశారు.పారిశుధ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సూచనలు,సలహాలిచ్చారు.ఈసందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కాల్వల్లో మురుగునీరు తొలగింపుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.దోమల నివారణకు అవసరమైన ద్రావణాన్ని పిచికారీ చేయాలని ఆమె ఆదేశించారు.రహదారి పక్కనే వ్యర్థాలను కాల్చేయడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ఆమె సూచించారు.తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేయాలన్నారు.విధిగా పంచాయతీ అధికారులు స్వచ్ఛ సంపద ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని విజయలక్ష్మి చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

**రేపల్లె, డిసెంబరు 31, ప్రభాతవార్త:** సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడిపిఓ ఎం.సుచిత్ర చెప్పారు.బుధవారం పట్టణంలోని ట్రిబుల్ ఎస్ ఉన్నత



పాఠశాలలో రేపల్లె ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ్‌ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సుచిత్ర మాట్లాడుతూ బాల్య వివాహాలతో నష్టాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు కె.పుల్లారావు,ఐసిడిఎస్ సూపర్ వైజర్ సిహెచ్.హిమబిందు,ఉపాధ్యాయులు కృష్ణారావు, సత్యనారాయణ,శివకోటేశ్వరరావు,అంగన్‌వాడీకార్యకర్తలుస్వప్న,అనిత,వరలక్ష్మి,ప్రసన్న హెల్డా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో క్రీడా స్ఫూర్తితో బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దబడతారు

**చెరుకుపల్లి ,డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చెరుపల్లిలో యానిమల్స్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఐన పైనం సాయి రంగారెడ్డి గారు మరియు డిపిఎస్ఓ ఏపీ అండ్ తెలంగాణ హెడ్ సిహెచ్ రామరాజు మరియు ప్రిన్సిపల్ ఐడిపిఎస్, చెరుకుపల్లి మణి వర్మ. నాన్ అకాడమిక్ డైరెక్టర్ వి సుధా మాధవి మరియు ఐ డి పి ఎస్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపల్ రవి ప్రకాష్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు..మేనేజింగ్ డైరెక్టర్ అయిన సాయి రంగారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వం, నైపుణ్యాలు , జాతీయ సేవాభావం క్రీడా స్ఫూర్తి భవిష్యత్తులో బాధ్యతగా పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఏపీ అండ్ తెలంగాణ సిహెచ్ రామరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ అంకిత భావం క్రీడా స్ఫూర్తి దేశ సేవ వంటి విలువలు విద్యార్థులు



బలపడేస్తాయని ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైంది. అనంతరం విద్యార్థులచే శాసనబద్ధమైన మార్చ్ ఫాస్ట్ నిర్వహించబడినది. వివిధ క్రీడా పోటీలు పరుగు పందాలు వాలీబాల్ క్రికెట్ లాంటి తదుపరి కార్యక్రమాల్లో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలైన విద్యార్థులకు మరియు తల్లిదండ్రులు బహుమతులు పతకాలు అందజేశారు. పాల్గొన్న ప్రతి విద్యార్థిని మరియు తల్లిదండ్రులు కు ఉపాధ్యాయులు ప్రోత్సహించారు .ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధానోపాధ్యాయులైన మణి వర్మ క్రీడలతో విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా దినోత్సవం విజయవంతం చేశారు

# సమాజాభివృద్ధి కూటమిప్రభుత్వ లక్ష్యం

## పింఛన్ల పంపిణీలో ఆలపాటి

**తెనాలి టౌన్ డిసెంబర్31(ప్రభాతవార్త):** సమాజాభివృద్ధికీ కూటమి ప్రభుత్వం ,కట్టుబడివుందని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.బుధవారం



తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలోని పల్లెలో పెన్షన్ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విచ్చేసి పెన్షన్ల పంపిణీ చేశారు. తదనంతరం సభలో కూటమి ప్రభుత్వం 18 నెలలలో చేసిన చేయబోతున్న కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మి, మాజీ మండల అధ్యక్షులు సూర్యదేవర వెంకటరావు. గ్రామ పార్టీ సభ్యులు కనగాల శ్రీనివాసరావు,అనిల్,నలుకుర్తి విజయ, నలుకుర్తి అశోక్ బాబు,కూటమి బిజెపి పార్టీ నాయకులు వాసుదేవ నాయుడు,మంద జనార్ధన్, కరణం వెంకటేశ్వరరావు, కేసన కోటేశ్వరరావు, జొన్నాదుల మహేష్, నల్లిబోయిన నాగేశ్వరరావు, కావూరి చంద్ర మోహన్, సుభాష్ బాబు,మహిళా నాయకులు బోయపాటి అరుణ,రమ్య, భావన,అన్నం పిన్నారావు, కుదరవల్లి శ్రీనివాసరావు,మరియు అంగలకుదురు గ్రామ కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్31 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల కార్యక్రమాన్ని జనవరి నెల నూతన సంవత్సరం సందర్భంగా,పెన్షన్ దారులకు ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ నాయకులు ఎంతో ఉత్సాహంగా, ఉదయాన్నే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సచివాలయ సిబ్బందితో



కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి ఈ కన్వెన్షన్ అధినేత ఈదరాపూర్ణ చంద్ బుధవారం సచివాలయ సిబ్బందితో కలిసి అంతా నగర్ 1వ వార్డులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని,నూతన సంవత్సరాన్ని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. రాబోయే నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం, ఒకటో వార్డులోని వైఎస్ఆర్ కాలనీలో సుమారుగా 65మంది లబ్ధిదారులకు పెన్షన్లు సచివాలయం సిబ్బందితో కలిసి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ,ప్రతినెల ఒకటో తారీకు ఉదయమే సిబ్బంది వచ్చి తలుపులు కొట్టి మాకు పెన్షన్లు ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందని,ఒకటో తారీకు సెలవు అయితే ముందు రోజే పెన్షన్లు పంపడం, కాలనీలో మంచి చెడులను, కార్యకర్తలని నాయకులను పంపి తెలుసుకుని అవసరమైన వసతులు కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

# పెదరావూరులో ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపిడిఓ

**తెనాలి టౌన్ డిసెంబర్31(ప్రభాతవార్త):** రూరల్ మండల గ్రామమైన పెదరావూరులో బుధవారం మండలపరిషత్ అభివృద్ధి అధికారి అత్తోట దీప్తి ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించారు. ముందుగా పంచాయితీ అధికారులతో ప్రత్యేక పారిశుధ్య సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం ఎంపీడీవో అత్తోట దీప్తి మాట్లాడుతూ,ప్రత్యేక పారిశుధ్య



కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బందిని ఉపయోగించుకొని గ్రామంలో, మురుగునీటి కాలువలు, పూడికలు తీయటం, పిచ్చి మొక్కలు ముళ్ళపొదలు తొలగించటం,వీధులు శుభ్రపరచటం అలాగే చెత్తకుప్పలు తీయించటం మరియు ముఖ్యమైన కూడళ్ల లో క్లియరెన్స్ చేయించటం అంతేకాకుండా ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించు కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,పంచాయితీ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వాదోపవాదాల మధ్య సాగిన కౌన్సిల్ సమావేశం

**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్31 (ప్రభాతవార్త):** డిసెంబర్ నెలకు సంబంధించి పురపాలక సంఘ సాధారణ సమావేశం బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు జరిగింది. ఉదయం 11గంటలకు, మున్సిపల్ చైర్మన్ తాడబోయిన రాధిక అధ్యక్షతన జరిగిన ఈ



సమావేశంలో ప్రధానంగా, సభ్యుల గందరగోళం, వాదోపవాదాల మధ్య కొనసాగింది. ప్రధానంగా టౌన్ ప్లానింగ్ అధికారులు అనధికార భవన నిర్మాణాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని టౌన్ ప్లానింగ్ విభాగంపై సభ్యులు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. దీనికి ప్రతిగా వైసీపీ సభ్యులు కూడా అరుపులు కేకలతో సభలో ఎవరు ఏం మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొనడంతో చైర్మన్ సభను పదినిమిషాలు వాయిదా వేశారు.అనంతరం కొందరు సభ్యులు సంక్షేమ పథకాల గురించి చర్చ ప్రారంభిస్తూ,గత ప్రభుత్వ హయాంలో ఎప్పుడు ఏ పథకం ఇవ్వబోతుంది ఏ పథకం అమలుపరచబోతుంది ముందుగా తెలియపరిచే వారని కానీ నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు గురించి ముందుగా ప్రజలకు వివరించడం లేదని ఆరోపణలు చేయగా,దీనికి ప్రతిగా తెలుగుదేశం సభ్యులు కావాలని కూటమిప్రభుత్వంపై నిందలుమోపడం తగదని దీటుగా బదులిచ్చారు.అలాగే సభ్యుల వాదోపవాదాల్లో భాగంగా వైసిపి నుండి జనసేన పార్టీలోకి మారిన 31వ వార్డు కౌన్సిలర్ మానస రెడ్డిని 3వవార్డు కౌన్సిలర్ ఆవుల కోటయ్య,పార్టీలు మార్చిన మీకు ప్రశ్నించే అర్హత లేదని విమర్శించడంతో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మానస రెడ్డి మాట్లాడుతూ తనకు సభలో మాట్లాడే అధికారం ఉందా లేదా చైర్మన్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం కొందరు సభ్యులు మాట్లాడుతూ,ఇటీవల పట్టణంలో ఫ్లెక్సీలు తొలగించడం లో కూడా పురపాలక సంఘము వారు ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. మొత్తం మీదగా 22 అంశాలతో ప్రారంభమైన సమావేశం, సుమారు మూడు గంటలు కొనసాగి,సమస్యలు అన్ని ప్రస్తావించకుండానే, చైర్మన్ అన్ని అంశాలు ఆమోదించినట్లు ప్రకటించి సభను వాయిదా వేశారు.

# నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పూజలు

**కొల్లిపర, డిసెంబరు 31, ప్రభాతవార్త:** మండలంలో 2025 సంవత్సరాన్ని సాగనంపుతూ 2026 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ బుధవారం దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.మండలంలోని దావులూరు, తూములూరు,అత్తోట,మున్నంగి,వల్లభాపురం గ్రామాలలోని సాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు జరిగాయి.కొల్లిపరలోని శ్రీ షిరిడీబాబా మందిరంలో సాయిబాబాకు పండితులు ప్రత్యేక అలంకరణ చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ నివాసాల ముందు మహిళలు రంగు రంగుల ముగ్గులను తీర్చిదిద్దటం ప్రజలను ఆకర్షించింది.



# అంగరంగ వైభవంగా పెదనందిపాడులో బాలోత్సవాలు

**పెదనందిపాడు డిసెంబరు 31 (ప్రభాతవార్త):** పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో స్థానిక పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పెదనందిపాడు బాలోత్సవాలు2025 ఉత్సాహభరిత వాతావరణంలో, బాలల కేరింతలతో ఘనంగా నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, పూర్వ శాసనమండలి సభ్యులు కే ఎస్ లక్ష్మణరావు . చైర్మన్ దాసరి శేష



గిరిరావులు డప్పు మోగించి బాలోత్సవాలను ప్రారంభించారు. మంగళవారం ఉదయం ప్రారంభించిన ఈ ఉత్సవాలు విశేష స్పందనతో రాత్రి తో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సభలో బాలోత్సవాల కమిటీ అధ్యక్షులు ముద్దన రాఘవయ్య, చైర్మన్ దాసరి శేషగిరిరావు, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ పాశం రామారావు, బాలోత్సవాల గౌరవాధ్యక్షులు నర్రా బాలకృష్ణ, అరవపల్లి కృష్ణమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య, ఎం వి శివయ్య, ఎంఈఓ 2 పోపూరి జాకబ్, కాకుమాను ఎంఈఓ కెఎఫ్ కెనడీ, బాలోత్సవాల కన్వీనర్ మక్కెన జవహర్ రాణి లు పాల్గొన్నారు. తొలుత కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, భారతదేశ నిర్మాతలని . సర్వ విధాల బాలలను ఎదిగే దిశగా ఉత్తేజితులను చేయటానికి ఈ బాలోత్సవాలు దోహదపడతాయన్నారు. సెల్ ఫోన్లు, ఇంటర్నెట్, టీవీల స్థానంలో సారస్వత, సాంస్కృతిక అంశాలలో తర్ఫీదునిస్తే అందరూ ఆరోగ్యంగా, స్వతంత్రంగా పరిపూర్ణమైన యువతగా రూపాంతరం చెందుతారని పేర్కొన్నారు పేర్కొన్నారు. ఈ బాలోత్సవాల కార్యక్రమం పెదనందిపాడు లో ఇంత ఘనంగా జరపటం అభినందనీయమని, జన విజ్ఞాన వేదిక తరపున తోడ్పాటు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. విద్యార్థులు మూస దోరణిలో కాకుండా కొత్తగా ఆలోచించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు ఎదగాలని ఆకాంక్షించారు. పాశం రామారావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రంలో 30 చోట్ల బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెదనందిపాడు లో మొదటిసారిగా బాలోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యా వ్యవస్థలో కార్పొరేట్ కల్చర్ పెరిగిపోతుందని, విద్య అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, భగత్ సింగ్ లాంటి ఎందరో జాతీయ ఉద్యమ నాయకుల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. బాలోత్సవాల నిర్వహణకు మద్దతునిచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ముద్దన రాఘవయ్య మాట్లాడుతూ పెదనందిపాడు లో బాలోత్సవాల నిర్వహించటం మొదటిసారి అయిన ఇంతమంది విద్యార్థులు పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు, ఆశీస్సులు తెలియజేశారు. దాసరి శేషగిరిరావు మాట్లాడుతూ పెదనందిపాడు, కాకుమాను మండలాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు బాలోత్సవాలలో పాల్గొనటానికి లక్ష్మణరావు, తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు చేసిన కృషి అభినందనీయమన్నారు. పిల్లలలో ప్రతిభను పైకి తీసుకురావడానికి బాలోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇష్టం ఉన్న రంగాలలో విద్యార్థులు కృషిచేసి ఉన్నత స్థానాలు పొందాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తామని చెప్పారు. బాలోత్సవాల కన్వీనర్ మక్కెన జవహర్ రాణి, కో కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ పెదనందిపాడు కాకుమాను మండలాల్లోనీ 30 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 1,200 మందికి పైగా విద్యార్థులు మరో 300 మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఈ బాలోత్సవాలలో పాల్గొన్నారు అని. మొదటిసారి అయినా పెద్ద ఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వహణకు సహకరించిన కళాశాల యాజమాన్యం లావు రత్తయ్య, కాళహస్తి సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు. వాలంటీర్లుగా సేవలందించిన కళాశాల సిబ్బందికి, ఎన్.సి.సి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నర్రా బాలకృష్ణ, గేరా మోహన్ రావు, గేరా రత్నంలు మాట్లాడారు. అనంతరం అంశాల వారీగా బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. శాస్త్రీయ నృత్యం, ఫోక్ డాన్స్, కోలాటం, మట్టితో బొమ్మలు, స్పెల్ బి, డిబేట్, వ్యాసరచన వంటి అంశాలలో జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. అనుకున్న సమయం కన్నా ఆలస్యమైన ఉత్సాహంతో విద్యార్థినీ, విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థునుల నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నృత్య ప్రదర్శనలకు జడ్జిగా ఏ.వి శివయ్య వ్యవహరించారు. పోటీలు ముగిసిన అనంతరం గెలుపొందిన బాల,బాలికలకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్య. వైస్ ప్రిన్సిపాల్ కే ప్రతాప్ కుమార్. ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్. కళాశాల కార్యాలయ నిర్వాహకులు దగ్గుబాటి లక్ష్మీనారాయణ. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది. జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకట సుబ్బారావు, తంగేళ్ళ ఏడుకొండల రాజు.శీలం అంకారావు, నల్లమోతు రాజేంద్ర, పి శేషగిరిరావు, పి భువనేశ్వరి, కె. చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తర ద్వారా దర్శనాలు
## కిటకిటలాడిన భక్తులు

**పెదనందిపాడు డిసెంబర్ 31 (ప్రభాతవార్త):** పెదనందిపాడు మండలంలోని పలు గ్రామాలలో గల వైష్ణవ దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆయా ఆలయాల్లోని స్వామివార్లకు ఉత్తర ద్వారా దర్శనాలు అత్యంత



వైభవంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు. పెదనందిపాడు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేకువ జాము నుండి భక్తులు అధిక సంఖ్యలో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం వెంకట తిరుమల శేష సాయి మారుతి. అనంతాచార్యుల. ఆధ్వర్యంలో స్వామివార్లకు విశేష పూజలు. విష్ణు సహస్ర నామార్చనలు. భగవద్గీత పారాయణములు తదితర కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీ కోదండ రామాలయంలో ప్రధాన అర్చకులు అగ్నిహోత్రం నళినీకాంత్ బట్టర్. మణి కుమార్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి. శ్రీ కోదండ రామస్వామి దంపతులు. శ్రీ సోమేశ్వర స్వామి దంపతుల ఉత్సవ విగ్రహాలను. గ్రామ వీధులలో ఘనంగా ఊరేగించారు.

## సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గం
### సిఐటియు జిల్లా కార్యదర్శి వై నేతాజీ

పెదనందిపాడు డిసెంబరు 31 (ప్రభాతవార్త)సమస్యల ప్రరిష్కారానికి పోరాటమే ఏకైకమార్గంఅని సి.ఐ.




టి.యు.జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. బుధవారం పెదనందిపాడు లోని ఉర్దూ స్కూల్ లో జరిగిన అంగన్ వాడీల సెక్టార్ సమావేశం లో నేతాజీ పాల్గొని ప్రసంగించారు. అంగన్ వాడీలు గత ప్రభుత్వంలో 42 రోజుల సమ్మె చేసిన సందర్భంగా, నేటికూటమి నాయకులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే, మీ సమస్యలను పరిష్కారం చేస్తామని చెప్పారని ,అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ఇప్పటివరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని అన్నారు.మట్టి ఖర్చులకు 25 వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసి ,దాన్ని 15 వేలకు తగ్గించారని, ఎక్కువ జీతాలు వచ్చే ప్రభుత్వ ఉద్యోగులకు మట్టి ఖర్చులకు 25 వేల రూపాయలు ఇస్తూ ,సాధారణ జీతాలతో పనిచేస్తున్న అంగన్వాడీలకు 15వేల రూపాయలు ఇవ్వడం అన్యాయమని అన్నారు. అంగన్వాడి సెంటర్లు కు అద్దె చెల్లించలేక, అంగన్వాడీ వర్కర్ లు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, వాటి పరిష్కారం కోసం అంగన్వాడి సెంటర్లు నిర్మించాలని లేదా ప్రభుత్వమే ఇల్లు అద్దెకు తీసుకొని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీ వర్కర్ ,హెల్పర్ లు ప్రభుత్వ ఉద్యోగులని చెప్పి ,ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ఏవీ అమలు జరపడం లేదని ,రోజువారి జీవనం గడపడం చాలా కష్టంగా ఉందని అన్నారు. నాసిరకం కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారని అన్నారు. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .వెంటనే ప్రభుత్వం అంగన్వాడీల జీతాలు పెంచి ,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నీ అంగన్వాడీలకు వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నిటికీ పోరాటమే ఏకైక మార్గమని తెలిపారు. విశాఖలో ఈ నెల 31 నుండి జనవరి 4 వ తేదీ వరకు జరుగుతున్న సి.ఐ.టి.యు.18 వ జాతీయ మహాసభలు సందర్భంగా జనవరి 4 వ తేదీ న బహిరంగ సభ జరుగుతుందని, ఆ బహిరంగ సభలో అంగన్ వాడీలందరూ పాల్గొనాలని కోరారు. సి.ఐ.టి.యు.జిల్లా కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ, అంగన్ వాడీలందరూ సంఘటితంగా ఉంటే ఎలాంటి సమస్యనైనా ఎదుర్కో వచ్చు నని అన్నారు.సంఘం మీ సమస్యల పరిష్కారం కోసం మీరు చేసే పోరాటానికి అండగా ఉంటుందని అన్నారు. అంగన్ వాడీ ప్రతినిధులు ప్రాజెక్టు కార్యదర్శి ప్రేమలత, పెదనందిపాడు మండల అధ్యక్షురాలు పార్వతి ,సి.ఐ.టి.యు. మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు.అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించారు.

## గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలి : బలసాని

**వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వైఎస్ఆర్ పార్టీ గ్రామ కమిటీలను త్వరగా ఏర్పాటు చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గుంటూరు ఏటుకూరు బైపాస్ రోడ్ వద్ద ఉన్న వైసీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యనేతలతో అత్యవసర సమావేశం ఏర్పాటు వారి ఎదుగుదలను కన్నులారా చూడాలనుకున్నాడని వెల్లడించారు. వెన్నుపోటు దారులకు బుద్ధి చెప్పటం పెద్ద విశేషం కాదన్నారు. ఆయన మోనం, సహనం, చేతగానితనం కాదని వాళ్లే తెలుసుకుంటారులే అనే ఓర్పు కలిగిన మహానేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఊరు, పేరు లేని ఫేక్ అకౌంట్ల నుండి కామెంట్లు, మెసేజ్లు చేసి తిట్టించే కార్యక్రమం కూడా చేస్తున్నారని ఇది



చేశారు. ఈ సమావేశంలో బలసాని పాల్గొని మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి దృష్టికి వచ్చిన పలు సమస్యలపై స్పందించారు. వారికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించి, గ్రామ పార్టీ కమిటీల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని మండల స్థాయి నేతలను ఆదేశించారు. రాజకీయ చదరంగంలో ఒకే ఒక్క నేతను ఎదుర్కోలేక వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట కోసం,నమ్మిన సిద్ధాంతం కోసం ఒంటరి పోరాటం చేస్తూనే అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నాడని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లగా రాజకీయాలలో గుర్తింపులేక ఉన్న వారికి గుర్తింపు, పదవులు ఇచ్చి సరైన పద్ధతి కాదని పరోక్షంగా హెచ్చరించారు. ఊరు, పేరు లేని ఫేక్ అకౌంట్లు సృష్టించటం మాకు చేతకాదా? పోరాటాలు మాకు కొత్తమీ కాదు, ఎన్ని కష్టాలైనా ఎదుర్కొని 2029 శాసనసభ ఎన్నికల్లో ప్రత్తిపాడు నియోజక వర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి తీరుతామని వైసీపీ నేతలకు భరోసా ఇచ్చారు. అనంతరం కొత్త సంవత్సరంలో మరెన్నో విజయాలను సాధించాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని కోరుకుంటూ, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాకుమాను పెదనందిపాడు వట్టిచెరుకూరు ప్రత్తిపాడు గుంటూరు రూరల్ మండలాల నుండి వైసీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రేపటినుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



**వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలోని గ్రామాలలో ఈనెల రెండు నుండి 9వ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ క్షమారాణి బుధవారం తెలిపారు. జనవరి రెండవ తేదీన అనంతవరప్పాడు, మూడవ తేదీన గారపాడు, ఐదవ తేదీన ముట్లూరు, కారంపూడిపాడు, ఆరవ తేదీన లేమల్లెపాడు,వట్టిచెరుకూరు, ఏడవ తేదీన చమళ్ళమూడి, కాట్రపాడు,8వ తేదీన యామర్రు గ్రామంలోనూ, తొమ్మిదవ తేదీన కుర్నూతల గ్రామంలోనూ గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే రైతులకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే స్వయంగా స్వీకరిస్తామని తెలియజేశారు. కావున రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**కొల్లూరు, డిసెంబర్ 31 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్లో బుధవారం ఏర్పాటు చేసిన క్రీడలలో ఏర్పాటు చేసిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర తెలుగు యువత అధికారి ప్రతినిధి, కొల్లూరు మండలం మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూధన్ప్రసాద్ బహుమతులను అందజేశారు. ఈ



సందర్భంగా డాక్టర్ కనగాల మధుసూధన్ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు చేసి క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించడం అభినందనీయమని ఆయన అన్నారు. తొలుత క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అనితకుమారి రాజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ తల్లి కుటుంభంలో ఆనందం నింపిన ఈగల్ ఐజీ



**గుంటూరు క్రైమ్, డిసెంబర్31, ప్రభాతవార్త:** మత్తు పదార్థాలకు బానిసైన ఓ యువకుడు దుర్భర స్థితికి గురైవున్నాడు. అగమ్యగోచర స్థితిలో ఉన్న ఆ వ్యాసన పరుడిని కాపాడుకునేందుకు ఓ తల్లి తీవ్ర మనోవేదనతో టోల్ ఫ్రీ నెంబర్1972 కి కాల్ చేసి తమ బిడ్డను కాపాడలంటూ తన ఆవేదనను వ్యక్త పర్చుకుంది. ఐజిపి అకే రవికృష్ణ స్పందించారు. విషయం ఇలా జరిగింది.....ఐజి జెకేసీ కాలేజీ లో రోటరీ క్లబ్ సహకారం తో అవగాహన కార్యక్రమం లో ఈగల్ ప్రాముఖ్యతను వివరించగా కాలేజీ లో విద్యార్థిని తన తల్లికి ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించగా ఆ తల్లి ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేసి తన కొడుకు మత్తు చెర నుండి విడిపించుటలు సహాయం కోరగా సదరు మైనర్ బాలుడిని ఈగల్ సహాయం తో డిఎడిక్షన్ సెంటర్ లో చేర్పించడం జరిగింది. వ్యక్తిగతంగా వారి కుటుంబానికి సానుభూతి తెలిపి, కొత్త సంవత్సరం వారి జీవితంలో సానుకూల మార్పు తీసుకురావాలని ప్రేరణనిచ్చారు. ఈగల్ సంస్థ యొక్క ప్రాముఖ్య లక్ష్యం, మత్తు పదార్థాల బారినపడినయువత, విద్యార్థులలో అవగాహన పెంచి, డీ అడిక్షన్ సెంటర్ల ద్వారా సమగ్ర చికిత్స అందించడం, వారిని తిరిగి చదువుల దిశగా మళ్లించడం, ఉన్నత విద్యను సాధించి మంచి ఉద్యోగాలను సంపాదించడం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరేలా చేయడమే అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా డిఎడిక్షన్ సెంటర్ లో బాధితులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం ద్వారా వారిలో మంచి సంకల్పాన్ని ఏర్పరిచే ప్రయత్నం జరిగిందని తెలిపారు. ఇది ఒక సంకేతంగా భావిస్తూ, సమాజంలో మత్తు నిరోధానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆశ వ్యక్తం చేశారు. డి అడిక్షన్ సెంటర్ లో చికిత్స పొందుతున్న బాలుడి ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యుల నుంచి వివరంగా తెలుసుకుని, చికిత్స విధానాలు, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన వైద్య చర్యలపై సమగ్రంగా చర్చించి తదుపరి కార్యాచరణ లో బాగంగా విద్య నభ్యసించడంలో తమదైన సహాయం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాలుడిని మానవీయ కోణంతో పలకరించి, ధైర్యం చెప్పిన ఐజిపి, "నీకు మేమంతా అండగా ఉన్నాం. భయపడాల్సిన అవసరం లేదు. పూర్తిగా కోలుకుని మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చు" అంటూ ఆత్మవిశ్వాసం నింపారు. బాలుడు మత్తు చెర నుంచి పూర్తిగా బయటపడే వరకు అవసరమైన వైద్యం, మానసిక కౌన్సెలింగ్, పునరావాస చర్యలు నిరంతరంగా చేపడతామని భరోసా ఇచ్చారు. అలాగే బాలుడి సంబంధీకులను ఓదార్చి తమ కుమారుడి, తమ్ముడి పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈగల్ వ్యవస్థ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి సందర్భాల్లో ధైర్యంగా ముందుకు రావడం ఎంతో ముఖ్యమని, సమస్యను దాచిపెట్టకుండా సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాలను, జీవితాన్ని కాపాడుకోవచ్చని తల్లిదండ్రులకు సూచించారు. డ్రగ్స్ బారిన పడుతున్న పిల్లలను గుర్తించి, వెంటనే సహాయం కోరడం ద్వారా వారు నేరాల బాటలోకి వెళ్లకుండా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దవచ్చని ఐజిపి తెలిపారు. ఈ దిశగా ఏపీ ఈగల్ వ్యవస్థ ద్వారా అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1972ను వినియోగించుకుని సమాచారం ఇవ్వాలని, అవసరమైన సహాయం పొందాలని ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటన ఏపీ ఈగల్ వ్యవస్థ డ్రగ్స్ నియంత్రణలో కేవలం చట్టపరమైన చర్యలకే పరిమితం కాకుండా, మానవీయ కోణంతో స్పందిస్తూ బాధిత పిల్లలు, వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందనే విషయాన్ని స్పష్టంగా చాటిచెప్పిందని ఐజిపి పేర్కొన్నారు. ఈ కర్యక్రమములో ఈగల్ ఎస్పీ నగేష్ బాబు, సైకియాట్రీ విభాగం ప్రొఫెసర్ హెచ్ఒడి: టి.వి. పవన్ కుమార్, ఈగల్ డీఎస్పీ సిగయ్య, గుంటూరు ఈగల్ సిఐ విక్టర్, గుంటూరు ఈగల్ ఎస్ ఐ సునీల్ బాబు, సీనియర్ రెసిడెంట్: వై.సాయి సుధీర్, గుంటూరు ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం : ఎంపీపీ

**వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగికి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని ంచారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమేనని సేవకు కాదన్నారు. తన శేష జీవితంలో సమాజానికి, పేదలకు ఉన్నత సేవలు



ఎంపీపీ చిలక రాజ్యం పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారి కాటబత్తుని హేమంతరావు పదవీ విరమణ సందర్భంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ చిలక రాజ్యం మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారిగా హేమంతరావు తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని, వివిధ శాఖల అధికారులతో, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించేలా పర్యవేక్షి అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏవో హేమంతరావు దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మేక రమేష్ బాబు, తహసిల్దార్ క్షమారాణి, డిప్యూటీ ఎంపీడీవో ఝాన్సీ రాణి, ఈవోపీఆర్డి జ్యోతి, ఎంఈఓ 1, 2 సత్యనారాయణ మూర్తి, నిర్మల, గ్రామ ఉప సర్పంచ్ ఎడ్లపల్లి సత్యనారాయణ, పంచాయితీ రాజ్ ఏఈ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథక సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కీశే సరోజినీదేవి వర్ధంతికు నివాళులు అర్పించిన విఆర్ఓ

**తెనాలి టౌన్ డిసెంబర్31(ప్రభాతవార్త):** సృష్టిలో తల్లిదండ్రులకు మించిన దైవం లేదని ఎన్ని కులమతాలు ఉన్నా ఆత్మలలో పరమాత్ముడు ఒక్కడేనని గ్రామ పంచాయతీ కార్యదర్శి యద్దనంపూడి వెంకటేశ్వర్లు అన్నారు. రూరల్



మండలం కొలకలూరు గ్రామానికి చెందిన మధురకవి నూతక్కి అబ్రహం సతీమణి సరోజినీ 23వ వర్ధంతికి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్రహం రచనలతో జాతీయస్థాయిలో పేరు తెచ్చాడంటే అందుకు కారణం ఇంటి దీపంగా నిలబడినది భార్య సరోజినీ అని చెప్పారు. సుఖాలలో భర్త వెంట ఉండే కంటే కష్టాలు భర్త చేయి పట్టుకుని నేనున్నానంటూ ధైర్యం చెప్పిన వారి నిజమైన భార్య అని అలా సరోజినీ దేవి అబ్రహామును సాహితీ ప్రయాణంలో కొనసాగేలా ఆమె అండగా నిలిచిందని అన్నారు. అనంతరం కుమారుడు అచ్యుతాచారి మాట్లాడుతూ పేదరికంలో కూడా మా తల్లిదండ్రులకు ఏలోటు లేకుండా ఎవరిని ఆశించకుండా చూసుకున్నామని తరగని కీర్తి ప్రతిష్టలను మాకు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఉన్న భూషణం నూతక్కి స్వరాజ్ వర్మ అవినాష్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఉత్తర ద్వార దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ

**మంగళగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ చేశారు. అలాగే లక్ష వాటర్ ప్యాకెట్లను సిద్ధం చేసి భక్తులకు అందించినట్లు సంఘం అధ్యక్షులు, సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి భక్తులకు ఆయన చేతుల మీదుగా ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా నిరంతరంగా భక్తజన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముక్కోటి సందర్భంగా శంకు తీర్థానికి వచ్చిన భక్తులకు చక్కెర పొంగలి, పులిహోర, దద్దోజనం, రవ్వ కేసరి ప్రసాదాలతో పాటు



సాంబశివరావు తెలిపారు. ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తజన సందడితో వెల్లివిరిసింది. ఈ పవిత్ర దినోత్సవం పురస్కరించుకొని శ్రీ స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తర ద్వారం దర్శనానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు .ఈ సందర్భంగా ఉత్తర ద్వారం వద్ద గంగా భగీరథ సంక్షేమ సంఘం, గంగా భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాలమైన భక్తజన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సంఘం అధ్యక్షులు, చైర్మన్ పందేటి సాంబశివరావు నేతృత్వంలో భక్తులకు ప్రసాదాల పంపిణీతో పాటు తాగునీటి ఏర్పాట్లు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా సుమారు 20 వేల మంది భక్తులకు నాలుగు రకాల ప్రసాదాలు పులిహోర, చక్కెర పొంగలి, దద్దోజనం, రవ్వ కేసరి లను అందజేశారు. చైర్మన్ పందేటి సాంబశివరావు స్వయంగా తాగునీటి వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. ముక్కోటి పర్వదినానికే పరిమితం కాకుండా, మహాశివరాత్రి, మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి తిరుణాల సమయంలోనూ భక్తులకు ప్రసాదాలు, తాగునీరు అందిస్తూ సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి నెల అమావాస్య రోజున శివాలయం మెట్ల మార్గం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుతున్నామని పేర్కొన్నారు. భక్తుల సహకారం, సంఘ సభ్యుల అంకితభావంతోనే ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, సేవా ట్రస్ట్ సభ్యులు నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్య నారాయణ, గండికోట అచ్చయ్య, పేరుమళ్ళ సుబ్రహ్మణ్యం, కగ్గ శ్రీనివాస రావు, ఆకురాతి నాగేంద్రం, దుంపల సోములు, రెడ్డి వీర రాఘవులు, , తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో బాలికలదే అగ్రస్థానం
### సెంట్రల్ టాక్స్ కమీషనర్ ఆనంద్ కుమార్

**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్31(ప్రభాతవార్త):** పాఠశాలల్లో సరైన మరుగుదొడ్ల నిర్మాణం వల్ల దేశవ్యాప్తంగా బాలికల చదువు శాతం 20 పైగా పెరిగిందని సెంట్రల్ టాక్స్ కమిషనర్ పులపాక ఆనంద్ కుమార్ తెలిపారు. స్వచ్ఛ



భారత్ నిధులతో 10 లక్షల రూపాయలతో మల్లెపాడు గ్రామంలో నిర్మించనున్న శ్మశాన వాటిక ప్రహరీ గోడ కార్యక్రమానికి ఆయన శంకుస్థాపన చేశారు. మొదట తల్లిదండ్రుల సమాధులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత శ్మశాన వాటికలో మొక్కలు నాటారు. గ్రామ సభలో ప్రసంగిస్తూ, జనాభా పెరుగుతున్న నేపథ్యంలో శ్మశాన వాటికలు పెంచాలని, ప్రధానమంత్రి మోడీ స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా అందించే 30 లక్షల రూపాయల నిధులు ఇటువంటి కార్యక్రమాలకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. "పచ్చదనం ప్రోత్సాహం కోసం శ్మశాన వాటికలో కొబ్బరి చెట్ల పెంపకానికి ప్రత్యేకంగా 1 లక్ష రూపాయలు కేటాయించాము. ఇలాంటి స్వచ్ఛతా కార్యక్రమాలు గ్రామీణాంచల అభివృద్ధికి దోహదపడతాయి" అని పులపాక ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మల్లెపాడు శ్మశానానికి నూతన రోడ్డు వేయిస్తారని వాగ్దానం చేశారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, పినపాటి సురేష్, మేకల సురేష్, పులివర్తి లక్ష్మయ్య, పినపాటి గంగారావు, మన్నేపల్లి నాగేశ్వరరావు, పినపాటి చంద్రశేఖర్ పినపాటి రత్న రాజు, తురిమెళ్ల విజయరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరాణిక పద్యాలతో ఆకట్టుకున్న శ్రీకృష్ణ రాయబారం

**గుంటూరు కల్చరల్, డిసెంబరు 31, ప్రభాతవార్త :** స్థానిక నల్లచెరువు 15వ లైన్‌లో గుంటూరు సీతారామాంజనేయ కళావేదికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, విజయవాడ వారి సౌజన్యంతో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీసాంబశివ కళా నాట్యమండలి సమాజ సేవా సంస్థ అధ్యక్షులు జంగా బోడియ్య ఆధ్వర్యంలో పౌరాణిక పద్య నాటక ప్రదర్శన శ్రీకృష్ణ రాయబారం నుండి కర్ణ సందేశం వరకు జరిగింది. శ్రీకృష్ణ పాత్రలో ఎస్.వీరమణి, సనిశెట్టి సాంబశివరావు, జంగా బోడియ్య, ఎం.వశ్యా నాయక్, దుర్యోధన పాత్రలో కందిపాటి వెంకటేశ్వరరావు, కొమ్మూరి సాంబశివ రావు, అర్జునుడిగా ఉల్లంగుల బ్రహ్మం, అడ్డంకి బసవయ్య, భీముడిగా టి.గోవర్ధన్ యాదవ్, కర్ణుడిగా ఎస్.కె.ఖాశింపీరా తదితరులు చక్కటి పౌరాణిక పద్యాలతో నాటకాన్ని అలరించారు.



వీరికి హార్మోనియం పై సురేష్, క్లారినెట్ పై వై.వెంకటరావు, డోలక్‌పై డి.నాగేశ్వరరావులు



చక్కటి సంగీత సహకారాన్ని అందించారు .అతిథులుగా సనిశెట్టి సాంబశివరావు, నల్లక శ్రీనివాస్, అరిశెట్టి శ్రీనివాసరావు, చెన్నుపాటి కృష్ణారావు, అమ్మిశెట్టి నాగేశ్వరరావు లు పాల్గొని కళాకారులను అభినందించారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్టు

## -కేసును చేదించిన పోలీసులకు ప్రశంసా పత్రాలు,-రూ.16 లక్షల రికవరీ

**కొల్లిపర, డిసెంబరు 31, ప్రభాతవార్త:** బిటెక్ చదవి బెట్టింగులకు బానిసగా మారి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను కొల్లిపర పోలీసులు అరెస్ట్ చేశారు.నాలుగు దొంగతనాల కేసులలో రూ.16 లక్షల విలువైన 96 గ్రాముల బంగారు అభరణాలు,500 గ్రాముల వెండి





ఆభరణాలు,రూ.5 వేల నగదును రికవరీ చేశారు.సిసి కెమెరాలు,సాంకేతిక పరిజ్ఞానంతో సమగ్ర దర్యాప్తు నిర్వహించి దొంగను 10 రోజులలోనే కొల్లిపర ఎస్ఐ ఎస్.వి.ప్రసాద్ అరెస్టు చేశారు.వరుస దొంగతనాల కేసులో నిందితుడిని చాకచక్యంగా అరెస్ట్ చేసి చోరీ మొత్తాన్ని రికవరీ చేసిన తెనాలి రూరల్ సిఐ నాయబ్ రసూల్,కొల్లిపర ఎస్ఐ ఎస్.వి.ప్రసాద్‌లను జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్ బుధవారం అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్నంగి గ్రామానికి చెందిన మర్రి శివగోపి తన ఇంటికి తాళం వేసి తాళం చెవిని ముగ్గు గిన్నెలో పెట్టి పొలం పనికి వెళ్ళి మధ్యాహ్నం ఇంటికి వచ్చి చేసే సరికి తలుపుకు వేసిన తాళం తీసి ఉండగా లోపలకు వెళ్ళి చూడగా బీరువా కూడా తెరిచి ఉండగా లోపల పరిశీలించగా రూ.2 లక్షల 35 వేలు విలువ కలిగిన 60 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.5 వేల నగదు అపహరణకు గురైనట్లు నిర్ధారించుకున్నాడని వివరించారు.పోలీసులకు ఫిర్యాదు అందగా తెనాలి డిఎస్పీ జనార్ధన్ పర్యవేక్షణలో తెనాలి రూరల్ సిఐ షేక్ నాయబ్ రసూల్ దిశానిర్దేశంలో కొల్లిపర ఎస్ఐ ఎస్.వి.ప్రసాద్ సిసి కెమేరాలు,సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో దర్యాప్తు చేపట్టారని ఎస్‌పి వకుల్ జందల్ చెప్పారు.ముసుగులో ఉన్న ఒక వ్యక్తి అనుమానస్పదంగా ద్విచక్ర వాహనంపై తిరగడాన్ని సిసి కెమేరాల ద్వారా గమనించి దర్యాప్తును ముమ్మరం చేయగా ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన 23 ఏళ్ళ పెనుగొండ మల్లికార్జున రెడ్డిగా గుర్తించి అరెస్ట్ చేసి విచారణ చేపట్టారని ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.విచారణలో మున్నంగిలో జరిగిన దొంగతనాన్ని మల్లికార్జున రెడ్డి అంగీకరించాడని ఎస్‌పి పేర్కొన్నారు.నవంబరు 23వ తేదీ తెనాలి రూరల్ పిఎస్ పరిధిలోని కఠెవరం గ్రామంలో ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం పగులగొట్టి సుమారు 16 గ్రాముల బంగారం,200 గ్రాముల వెండి వస్తువులు అపహరించాడని తెలిపారు.నవంబరు 29వ తేదీ మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జగడగుండ్లపాలెం గ్రామంలో ఇంటి తాళం తీసి బీరువాలోని సుమారు20 గ్రాముల బంగారపు వస్తువులు దొంగతనం చేశాడని ఎస్‌పి చెప్పారు.డిసెంబరు 10వ తేదీ తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హాఫ్‌పేట గ్రామంలో ఉదయం ఇంటి తాళం పగులగొట్టి సుమారు 250 గ్రామల వెండి వస్తువులను మల్లికార్జున రెడ్డి అపహరిండాడన్నారు.నిందితుడు బిటెక్ పూర్తి చేసి 2004వ సంవత్సరం నుండి ఇంటి వద్దనేఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటుపడి బెట్టింగ్ ఆడేందుకు డబ్బులు లేక తెలిసిన వారి వద్ద అప్పుచేసి వాటిని బెట్టింగ్‌లో పోగొట్టుకున్నాడన్నారు.అప్పు లభించకపోయే సరికి ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే కోరికతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడని ఎస్‌పి వకుల్ జందల్ తెలిపారు.కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమేరాలను పరిశీలించగా మున్నింగి గ్రామంలో బైక్‌పై ఎవరో ముసుగు వ్యక్తి అనుమానస్పదంగా తిరగడం గమనించి ప్రత్యేక బృందాల ద్వారా గాలించి 30వ తేదీ నిందితుడిని అదుపులోకి తీసుకుని బంగారు ఆభరణాలు,వెండి ఆభరణాలు,నగదును రికవరీ చేసామని ఆయన వివరించారు. నిందితుడు మల్లికార్జున రెడ్డిపై తెలంగాణా రాష్ట్రంలోని హుజూర్‌నగర్,చింతకాని, అనంతగిరి పోలీస్ స్టేషన్లలో 3 దొంగతనం కేసులు నమోదైయ్యాయని తెలిపారు.హుజూర్‌నగర్ కేసులో జైలుకి వెళ్ళివచ్చాడని ఎస్‌పి చెప్పారు.ఇంటి తాళాలు వేసి ఎక్కడికైనా వెళ్ళాలంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్ళాలని ఎస్‌పి వకుల్ జిందల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమాచారం ఇవ్వడం వలన ఆ ఇంటిపై నిఘా ఉంచి పెట్రోలింగ్‌ను సమర్ధవంతంగా నిర్వహిస్తామన్నారు.ప్రజలు వీలైనంత వరకూ నివాసాల చుట్టూ సిసి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు.కేవలం 10 రోజుల వ్యవధిలోనే కేసును చేధించి అంతరాష్ట్ర దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు మల్లికార్జున రెడ్డిని అరెస్ట్ చేసి రికవరీ రాబట్టడంలో ప్రతిభ కరబరచిన తెనాలి డిఎస్పీ జనార్ధనరావు,తెనాలి రూరల్ సిఐ షేక్ నాయిబ్ రసూల్,కొల్లిపర ఎస్ఐ ఎస్.వి.ప్రసాద్,పోలీసులు ఎ.పోతురాజు, టి.రామకోటేశ్వరరావు, ఎం.కూర్మారావు,ఎన్.పోతురాజులను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను ఎస్‌పి వకుల్ జిందల్ అందజేశారు.ప్రత్యేకించి అభినందించారు.

# యువత చెడు వ్యవసనాలకు బానిస కావద్దు

## -అర్బన్ సిఐ లావూరి వీరానాయక్

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** యువత చెడు వ్యవసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ సూచించారు. స్థానిక వెంకటేశ్వర కళాశాలలో బుధవారం గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిరోధంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయనమాట్లాడారు. ప్రస్తుతం యువత గంజాయి, ఇతర మత్తు పదార్ధాలకు అలవాటు



పడి తమ జీవితాలను కోల్పోతున్నారన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడిన యువత అనేక దారుణాలకు దిగుతున్నారన్నారు. యువత మత్తు పదార్ధాలకు, గంజాయిత తదితర వ్యవసనాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా విద్యనభ్యసించి ఉన్నతులుగా ఎదగాలని కోరారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మి కళాశాల సిబ్బంది తదితరులున్నారు.

# సమయాన్ని వృధా చేసుకోకుండా చదవాలి

## -ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా




పాఠ్యాంశాలను చదివి మంచి మార్కులు వచ్చే విధంగా తర్ఫీదు పొందాలని ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు సూచించారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసు కొని మంచి మార్కులు సాధించా లన్నారు. వంద రోజుల చార్టు ప్రకారం ఏ రోజు పాఠ్యాంశాలను అదే రోజు పూర్తి చేయాలన్నారు. ఏ రోజు కార్యక్ర మాన్ని ఆరోజే పూర్తి చేయాలని, వాయిదా పద్దతికి స్వస్థి పలకాల న్నారు. నూరుశాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా వంద రోజుల కార్యక్రమం రూపొందించబడింద న్నారు. ఉపాధ్యా యులు కూడా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి నూరుశాతం ఉత్తీర్ణత సాధించ దంతోపాటు మెరుగైన మార్కులు సాధించేవిధంగా విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్ర మంలో మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్, ప్రధానోపాధ్యా యురాలు శివలక్ష్మి తదితరులున్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

## -మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని


**చేబ్రోలు(పొన్నూరు), డిసెంబర్ 31,ప్రభాతవార్త:** ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని మండల వ్యవసా



యాధికారి పి.ప్రియదర్శని హెచ్చరిం చారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలోని ఎరువుల దుకాణాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణ దారులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. అనుమతి పత్రాలు లేకుండా ఎరువులు విక్రయాలు జరపడం చట్టరీత్యా నేరమన్నారు. అనుమతులు లేకుండా విక్రయిస్తున్న 169.95మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలిపివేశారు. దీని విలువ సుమారు రూ.3,98,700ఉంటుందన్నారు. రైతులు తాము కొనుగోలు చేసిన ఎరువులకు తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు.

# తెదేపా నేత మురళీమోహన్ జన్మదినం సందర్భంగా అన్నదానం

**తెనాలి టౌన్ డిసెంబర్31(ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తాడిశెట్టి మురళీ మోహన్ జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం, తెనాలి పట్టణ రైల్వేస్టేషన్ సమీపంలో శ్రీ శివ లింగేశ్వర స్వామి భక్త బృంద సేవ సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను,బోయిన వాసు ఆధ్వర్యంలో, వృద్దులకు నిరుపేదలకు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ తాడిశెట్టి మురళీమోహన్ నిబద్ధత కలిగిన నాయకుడని పేదవర్గాలకు అండదండలుగా నిలిచే నిస్వార్థ సేవకుడని అలాంటి మంచి మనసున్న వ్యక్తి జన్మదినోత్సవం సందర్భంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగానే నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారు రాజేష్ నాయుడు,గ్యాలం వేణు, రావినూతల ఉమానాయుడు, కందుల వేణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# ఎక్సైజ్ నేరాలు జరగకుండా చూడాలి

**నగరం,డిసెంబర్31,ప్రభాతవార్త:** ఎక్సైజ్ నేరాలు జరగకుండా చూడాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఒంగోలు కె.విజయ అన్నారు.బుధవారం స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. స్టేషన్‌లో



ఉన్న రికార్డులను పరిశీలించారు. పెండింగ్ ఇన్వెస్టిగేషన్ ట్రయిల్ కేసులను విచారించి చార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు.పండుగ సీజన్ కాబట్టి స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరగకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరిడెంట్ జనార్ధనరావు,నగరం ఎక్సైజ్ సిఐ మారుతి శ్రీరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్‌కు రావి పరామర్శ

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** పొన్నూరు పట్టణానికి చెందిన గుడిమాటి నవీన్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకుడు, ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న నవీన్‌ను పరామర్శిం చారు. నవీన్‌కు అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు రావి సూచించారు. రావి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.



# శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో ధనుర్మాస వేడుకలు


**తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్31(ప్రభాతవార్త):** స్థానిక మారిస్ పేటలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడమైనది, అలాగే మూల విరాట్లను శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి మరియు మహాశివునిగా అలంకరించామని,తదుపరి భక్తులచే



విశేషముగా సుదర్శన హోమం నిర్వహించామని,రాబోవు జనవరి మూడో తారీఖున శివ ముక్కోటి కార్యక్రమం కూడా జరిపిస్తామని,14వ తారీఖున గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస కార్యక్రమాలు ముగుస్తాయని, భక్తులు ఇలాగే సహకరిస్తే మరిన్ని బృహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తామని ధర్మకర్త లంక శివానంద్ కుమార్ తెలియజేశారు, ధర్మకర్తలు కోనపల్లి నారాయణ స్వామి, లంక శివానంద్ కుమార్, లంక శివ ఆంజనేయ ప్రసాద్, ఆధ్వర్యంలో, శ్రీ విష్ణుభట్ల ఆంజనేయ శా మరియు శ్రీరామ శర్మ విష్ణుభట్ల పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు దినమని ధనుష్ సుబ్రహ్మణ్య శర్మ క్రతువులను నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు.

# కోస్తాంధ్రలో 3కోట్లవార్షిక ప్రీమియం సాధించిన శ్రీ స్పార్క్ టీం

**తెనాలి టౌన్ డిసెంబర్31(ప్రభాతవార్త):** స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, తెనాలి బ్రాంచ్ ఆఫీస్ నందు సేల్స్ మేనేజర్ లింగమల్లు రమ్యకృష్ణ (శ్రీకాంత్) టీమ్"శ్రీ స్పార్క్ టీం" ఈ ఆర్థిక సంవత్సరంలో,కోస్టల్ ఆంధ్రాలో మొదటిసారి 3 కోట్లు ఫ్రెష్ ప్రీమియం పూర్తి చేసిన సందర్భంగా టీం సభ్యులందరూ అభినందన వేడుక నిర్వహించారు.అనంతరం సభ్యులుమాట్లాడుతూ, తొలిసారిగా



కోస్తాంధ్రలో 3కోట్ల వార్షిక ప్రీమియం సాధించటం ఆనందంగా ఉందని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ ప్రీమియం సేకరించాలని కోరుకుంటున్నా మన్నారు.ఈకార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ జాలాది శ్రీనివాసరావు,టీం లీడర్ లింగమల్లు శ్రీకాంత్ , కొమ్మూరు సురేష్,గడ్డం రంగారావు,డివిఎల్.గణపతి గారు, పిడివి.నాగరాజు,పి.రమేష్ బాబు మరియు ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# పాలక మండళ్ళు అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

## - ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**ములుకుదురు (పొన్నూరు), డిసెంబర్ 31,ప్రభాతవార్త:** దేవాలయాల పాలక మండళ్ళు అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీరామ లింగేశ్వరస్వామివార్ల దేవాలయాలకు నూతన ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేశారు. వీరి ప్రమాణస్వీకారోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ భక్తుల మనో భావాలకు అనుగుణంగా దేవాలయాలను తీర్చి ద్దిడంలో ధర్మకర్తలమండలి సభ్యులు ప్రధాన భూమిక వహించాలన్నారు.

**శ్రీ రామలింగేశ్వరస్వామివారి కమిటి సభ్యులు:**



దేవాలయం ఛైర్మన్‌గా మల్రాజు జవియ్‌కృష్ణ గుండారావు(వంశపారంపర్యం), సభ్యులుగా రామినేని సాంబశివరావు, తాడికొండ నాగమణి, మల్లవరపు పద్మ, పమిడి సరోజిని, కాటూరి శ్రీనివాసరావు, తిరుపతి జయరామయ్య, యంబలూరి బాలాంబ, అల్లూరి భారతి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎన్.రామలింగేశ్వరశర్మ నియమితులయ్యారు.

**శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి:** ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా దాసరి సింగయ్య, కార్యవర్గ సభ్యులుగా నారాయణ శ్రీధర్, కొల్లూరి అప్పారావు, కూచిపూడి నాగరాజు, జంపని చెంచురామారావు, మందలం పార్వతి, అద్దూరి త్రివేణి, నర్రా విజయలక్ష్మి, చెరుకూరి శివ పార్వతి, అన్నం సరోజిని, జూపల్లి జయచంద్ర ప్రమాణస్వీకారం చేశారు. వీరిచేత కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, సొపాటి వెంకట్రావు, దేశంశెట్టి సూర్య, తాళ్ళూరి వెంకట అప్పారావు, షేక్ షాపూర్, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ మహోత్సవ్-2కే26 పోస్టర్లు ఆవిష్కరణ

- -పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి
- -జాతీయస్థాయిలో పోటీలు
- -ఫిబ్రవరి 5నుంచి 7వరకు మూడు రోజుల మెగా వేడుకలు
- -విజేతలకు రూ.15లక్షలకు పైగా నగదు బహుమతులు
- -పోటీలకు ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు
- -80కి పైగా ఈవెంట్ల నిర్వహణ

**చేబ్రోలు(పొన్నూరు), డిసెంబర్ 31,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం,వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మరో అతిపెద్ద యూత్ ఫెస్టివల్‌కు రంగం సిద్ధమైందని వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్




మంగళవారం తెలిపారు. జాతీయస్థాయిలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక యూత్ ఫెస్టివల్ విజ్ఞాన్ మహోత్సవ్-2కే26 పోస్టర్లను ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ విజ్ఞాన్స్ కాలేజీలో నిర్వహించిన మహోత్సవ్‌లో చలో తిరుపతి స్కిట్‌తో తన సినీ ప్రయాణం ప్రారంభమైందన్నారు ఆ మహోత్సవ్ వేదికే తనకు దర్శకుడిగా గుర్తింపునిచ్చిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరిగే ఫెస్టివల్స్‌కు అనేక మంది ప్రముఖులు వస్తుంటారని, అయితే తాను మాత్రం లోకల్ అని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థి దశ నుంచి ప్రారంభమైన తన ప్రయాణం నేడు దర్శకుడిగా మీ ముందుకు తీసుకొచ్చిందన్నారు.

**వేలాదిగా పాల్గొననున్న విద్యార్థులు:** విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 50వేల మంది విద్యార్థులు తరలి వచ్చే అవకాశం ఉందని వీసి నాగభూషణ్ తెలిపారు. పోటీల విజేతలకు రూ.15లక్షలకు పైగా నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు. ప్రతిభను ప్రదర్శించుకునేందుకు విజ్ఞాన్ మహోత్సవ్ ఇప్పటికే జాతీయస్థాయిలో ఒక బ్రాండ్‌గా గుర్తింపు పొందిందని తెలిపారు.

**80కిపైగా ఈవెంట్లు నిర్వహణ:** విజ్ఞాన్ మహోత్సవ్‌లో మొత్తం 80కిపైగా ఈవెంట్లు నిర్వహించున్నట్లు చెప్పారు. ప్రారంభంగా జరిగే స్పోర్ట్స్ ఫీట్‌లో పారా స్పోర్ట్స్, ట్రాక్ అండ్ ఫీల్డ్, యోగా, పారా క్రికె, టెన్నికాయిట్, తైక్వాండో, ఫుట్‌బాల్, ఖోఖో, హాకీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా మ్యూజిక్ డాన్స్, డ్రామాటిక్స్, డిజిటల్ స్టోరీ, టెలింగ్ అండ్ క్రియేటివ్ మీడియా, సాంస్కృతిక విభాగాల్లో కూడా జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల మక్కువ చూపాలి

## -అర్బన్ సిఐ లావూరి వీరానాయక్

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** యువత క్రీడల పట్ల మక్కువ చూపాలని, తద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడప వచ్చని అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ సూచించారు. పాత పొన్నూరులోని కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో దక్షిణ భారతదేశం స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం రాత్రితో ముగిసింది. ఈ




సందర్భంగా అర్బన్ సిఐ వీరానాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం యువత గంజాయి, మత్తు పదార్ధాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటున్నారని, ఉత్సాహవంతులైన యువత ఆటలపై దృష్టి సారించాలన్నారు. మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలన్నారు. ఆటలు ఆడడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ దేశాభివృద్ధికి ఇనుప కండరాలు, ఉక్కు నగరాలు కలిగిన యువత కావాలని స్వామి వివేకానందుడు చెప్పిన మాటలను సిఐ గుర్తు చేశారు. బంతి ద్వారా ఆటడం ద్వారా శరీరంలోని అన్ని అవయవాలు కదలి, సక్రమంగా పనిచేస్తా యన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఇలాంటి టోర్న మెంట్‌లు నిర్వహించి పెద్ద ఎత్తున నగదు ప్రోత్సాహకాలను అందించడం శుభ పరిణామమన్నారు. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వాసిమల్ల రవికిరణ్ వారి బృందం చేస్తున్న కృషిని అభినం దించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 23జట్లు పేర్కొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. చెన్నైకి చెందిన గేల్ ఫ్రెండ్స్ టీము మొదటి స్థానాన్ని కైవసం చేసుకొంది. ఏటి కొప్పాకకు చెందిన టీము ద్వితీయ బహుమతిని సాధించిందన్నారు. కడప జిల్లాకు చెందిన కడప సతీష్ టీము తృతీయ బహు మతిని చేజిక్కించుకుంది. బాపట్లఫ్రెండ్స్ టీము నాల్గవ బహుమతిని సాధించింది. ఒడరేవు శ్రీను టీము, జడ్‌ప్లస్ టీములు వరుసగా కన్సోలేషన్ ప్రైజులను గెలుచుకొన్నాయి. క్రీడాకారులను నిర్వాహకులు క్రీడాభివానులు ఘనంగా అభినందించారు. టోర్నమెంట్ విజయవంతంగా ముగిసినందుకు ప్రతి ఒక్కరికీ వాసిమల్ల రవికిరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలో సుపరిపాలన అందిస్తున్న ఘనత భాజపాదే

## -మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధామాధవి

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** దేశంలో సుపరిపాలన అందించే సత్తా భారతీయ జనతాపార్టీకే సాధ్యమని దేశ ప్రజానీకం మూడుసార్లు బిజెపికి అధికారాన్ని కట్టబెట్టి రుజువు చేశారని కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మహిళా మోర్చా బలోపేతానికి త్వరలో కమిటీల నియామకం జరుగుతుందన్నారు. రానున్న స్థానిక



బిజెపి మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధామాధవి అన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో బుధవారం మహిళా మోర్చా కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. బిజెపిని గ్రామ, వార్డుస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు మహిళా మోర్చా సభ్యులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపి అమలు చేస్తున్న ప్రతి పథకము వల్ల ఎంతో మంది పేదలు లబ్ది పొంది ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నార న్నారు. తాను బాధ్యతలు స్వీకరించిన తొలిసారి స్వర్ణపురి పట్టణంలో సమావేశం ఏర్పాటు చేయడం, కార్యకర్తలతో కలవడం ఆనందంగా ఉందన్నారు. గుంటూరు జిల్లా మొత్తం పర్యటించి నాయకులు, కార్యకర్తల ను, మహిళామోర్చా సభ్యుల ను స్వయంగా సంస్థల ఎన్నికల్లో కూడా బిజెపి సభ్యులు, కూటమి సభ్యుల గెలుపుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. బిజెపి అమలు చేస్తున్న పథకాలను, బిజెపి ఆలోచనా విధానాన్ని మహిళలకు చేర్చే విధంగా మహిళా నాయకులు ఆలోచన చేయాలన్నా రు. అనంతరం తొలిసారిగా వచ్చిన రాధామాధవిని కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార ్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు పరాశరం రంగవల్లి, బిజెపి పట్టణ ప్రధానకార్యదర్శి కలపాల విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు వంగిపురపు విమలాదేవి, మహిళా మోర్చా పట్టణాధ్యక్షురాలు వెలగా అనంతలక్ష్మి, ప్రధానకార్యదర్శి రామతులసి, నాయకులు గోవాడ వెంకటకృష్ణారావు, కలపాల శ్రీనివాసరావు, తన్నీరు హరి వెంకట శివరామకృష్ణ, గురుబాలు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ యూనివర్సిటీలో మెగా విక్టరీ మాస్ సాంగ్ హంగామా

**చేబ్రోలు(పొన్నూరు), డిసెంబర్ 31,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సినీ సందడి నెలకొంది. సంక్రాంతి కానుకగా విడుదలకు సిద్ధమవుతున్న బ్లాక్ బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం ప్రచార కార్యక్రమం విద్యార్థుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ హీరో వెంకటేష్ కీలక పాత్రల్లో కలిసి నటిస్తున్న క్రేజీ ప్రాజెక్టు మన శంకర వరప్రసాద్‌గారు చిత్రంలోని మెగా విక్టరీ మాస్ సాంగ్‌ను చిత్ర బృందం విజ్ఞాన్ యూనివర్సిటీలో గ్రాండ్‌గా విడుదల చేసింది.వేలాది మంది విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ పాటల ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరితంగా



సాగింది. ఈ వేడుకలో దర్శకుడు అనిల్ రావిపూడి, ప్రముఖ నిర్మాత సాహు గారపాటి(షైన్‌స్క్రీన్స్) కొరియోగ్రాఫర్ విజయ్ పాల్గొన్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ మాస్ సాంగ్‌ను విద్యార్థుల కేరింతల మధ్య గ్రాండ్‌గా లాంచ్ చేశారు. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించి ఈ పాట విజువల్స్ చూస్తుంటే థియేటర్లలో పూనకాలు రావడం ఖాయమని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థుల ఎనర్జీ అద్భుతమన్నారు. ఈ ఉత్సాహం మాకు మరింత ప్రేరణనిస్తోందన్నారు. చిరంజీవి, వెంకటేష్ కలిసి స్క్రీన్‌పై చేసే హంగామా ప్రేక్షకులకు కన్నుల పండుగలా ఉంటుందన్నారు. జీవితంలో ఏదీ మన దగ్గరు తానే రాదని, ఏదైనా కావాలంటే ధైర్యంగా ఎదురెళ్ళి సాధించాల్సిందేనని విద్యార్థులకు సూచించారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ అత్యున్నత నిర్మాణ విలువలు, భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి రేసులో ఈ సినిమా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ప్రచార చిత్రాలు, పాటల లాంచ్ కోసం విజ్ఞాన్ యూనివర్సిటీకి విచ్చేసిన చిత్ర బృందానికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. వేదికపై అనిల్ రావిపూడి తనదైన పంచ్ డైలాగులతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. పాట విడుదలతో యూనివర్సిటీ క్యాంపస్ అంతా సినీ జోష్‌తో మార్మోగింది.

# మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడొద్దు

## -మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్

**పొన్నూరు, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** జొన్న, మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు మోతాదుకు మించి ఎరువులను వాడవద్దని మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ కోరారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు, కట్టెంపూడి గ్రామాల్లో బుధవారం




పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం మొక్కజొన్న, జొన్న పైరులకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకొన్నారు. యూరియాను ఎక్కువగా ఉపయోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. జీవన ఎరువులను వినియోగించాలని సూచించారు. ఫాస్ఫో బ్యాక్టీరియా ఎకరాకు లీటర్ ఇసుకలోగానీ, సేంద్రియ ఎరువులో కలిపి కాని చల్లాలని సూచించారు. జీవన ఎరువులు లాం ఫారంలోని జీవన నియంత్రణ ప్రయోగశాలలో, అమరావతిలోని జీవన నియంత్రణ ప్రయోగశాలలో లభ్యమవుతాయన్నారు. మొక్కజొన్న పైరులో కాండము తొలిచే పురుగు ఆశించి ఉన్నట్లు గుర్తించామన్నారు. దీని నివారణకు వేప కషాయం 1500పిపిఎం ఒక లీటరు ఎకరాకు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వి.వాసవి, సిహెచ్ రూప ఎంపిఈవో సింహాద్రి సురేష్‌బాబు తదితరులున్నారు.

1-01 pg10exH 12 GNT_1-01 pg10exH.qxd 31/Dec/25 10:37 PM Page 1



## మహిళల ఫుట్‌బాల్ లీగ్‌లో
# సెసాపై ఈస్ట్ బెంగాల్ విక్టరీ



**న్యూఢిల్లీ:** భారత మహిళల లీగ్ (ఐడబ్ల్యూఎల్)లో భారత్ మహిళల ఫుట్‌బాట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ ప్లేయర్ గగులోత్ సౌమ్యతో పాటు, ఫాజిలా ఇక్వాపుట్ విజృంభించి హ్యాట్రిక్ సాధించారు. లీగ్‌లో ఈస్ట్ బెంగాల్ తరపున ఆడుతున్న సౌమ్య, ఫాజిలా కూడా హ్యాట్రిక్ గోల్స్ కొట్టడంతో భారత్ మహిళల లీగ్‌లో ఈస్ట్ బెంగాల్ రికార్డు విజయం ఖాతాలో వేసుకుంది. ఈ లీగ్‌లో భాగంగా నాలుగో రౌండ్ మ్యాచ్‌లో ఈస్ట్ బెంగాల్ జట్టు 9-0 గోల్స్ తేడాతో సెసా ఫుట్‌బాల్ అకాడమీపై విజయం సాధించింది. సౌమ్య (65వ నిముషం, 54,86) మూడు గోల్స్‌తో సత్తా చాటగా, ఫాజిలా ఇక్వాపుట్ (9, 22, 25, 72) నాలుగు గోల్స్‌తో దుమ్ము రేపింది. డిఫెండింగ్ ఛాంపియన్ ఈస్ట్ బెంగాల్ జట్టు తమ స్థాయిని ప్రదర్శిస్తూ ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. మ్యాచ్ ఆరంభమైన ఆరో నిముషంలోనే సుష్మిత ప్రత్యర్థి పోస్ట్‌పై దాడి చేయగా, అక్కడున్న గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టించి గోల్ చేసి బెంగాల్ ఖాతా తెరచింది. మరో మూడు నిముషాల తర్వాత సుష్మిత ఇచ్చిన పాస్‌ను షాజిలా మరో గోల్‌తో జట్టు స్కోరును రెట్టింపు చేసింది. ఇక్కడ నుండి బెంగాల్ పదే పదే దాడులతో రెచ్చిపోగా వాటిని అడ్డుకోవడంతో సెసా జట్టు విఫలమైంది. ఈ క్రమంలో మూడు నిముషాల వ్యవధిలో మరో 2 గోల్స్ కొట్టిన ఫాజిలా హ్యాట్రిక్ పూర్తి చేసుకోగా, సులాజన రౌల్, రెస్టి చెరో గోల్ సాధించారు. దీంతో హాఫ్ టైమ్ ముగిసే సరికి బెంగాల్ 6-0తో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. ద్వితీయార్థంలో సౌమ్య మరో 2 గోల్స్, ఫాజిలా మరో గోల్ చేసింది. దీంతో ఈస్ట్ బెంగాల్ భారీ విజయాన్ని చవిచూసింది.

## పురుషుల హాకీ ఛాంపియన్‌గా పంజాబ్



**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా-2025 రౌండ్‌గ్లాస్ పంజాబ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో, రౌండ్‌గ్లాస్ పంజాబ్ హాకీ క్లబ్ అకాడమీ ఎస్‌జిపిసి హాకీ అకాడమీపై 4-0 తేడాతో నిర్ణయాత్మక విజయం సాధించి టైటిల్‌ను గెలుచుకుంది, సుఖ్‌ప్రీత్ సింగ్ (27వ నిముషంలో), జర్మాన్ సింగ్ (35), సుఖ్‌మన్‌ప్రీత్ సింగ్ (51), మరియు అమన్‌దీప్ (56) గోల్స్ చేసి తమ ఛాంపియన్‌షిప్‌ను ఖాయం చేసుకున్నారు. మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో, నామ్‌ధారి 11 జట్టు ఘుమన్‌హెరా రైజర్స్ అకాడమీపై 7-0 తేడాతో ఘన విజయం సాధించింది. బిహారా సింగ్ (23), (52) రెండుసార్లు గోల్స్ చేశాడు, మరియు గురుదయాల్ సింగ్ కూడా (30) మరియు (58) రెండు గోల్స్ చేశాడు. విక్రమ్ (26),నిఖిల్ (41), సెహాజ్‌ప్రీత్ సింగ్ (53) ఒక్కొక్క గోల్ చేశారు. అంతకు ముందు పంజాబ్ మరియు ఎస్‌జిపిసి హాకీ క్లబ్ 3వ హాకీ ఇండియా జోన్స్ ఎ, బి జోన్ల సెమీఫైనల్ మ్యాచ్‌లను గెలుచుకుని ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మొదటి సెమీఫైనల్లో పంజాబ్ ఘుమన్‌హెరా రైజర్స్ అకాడమీపై 8-1 స్కోరుతో విజయం సాధించింది. ప్రిన్స్ సింగ్ (7, 58) రెండుసార్లు. అమన్‌దీప్ (11, 47) రెండుసార్లు గోల్స్ చేశారు. జర్మాన్ సింగ్ (25, 59) బ్రేస్ సాధించాడు. వరీందర్ సింగ్ 2 నిమిషాల్లోనే స్కోరింగ్‌ను ప్రారంభించగా, ఉత్కర్ష్ 13 నిమిషాల్లో ఒక గోల్ చేశాడు. హితేష్ కటారియా రైజర్స్‌కి (47) ఏకైక గోల్ చేశాడు. రెండవ సెమీఫైనల్‌లో, ఎస్‌జిపిసి నామ్‌ధారి 2-1 తేడాతో విజయం సాధించింది.

## 2025 ప్రపంచ క్రీడల్లో..
# మహిళల ఆధిపత్యం
### భారత్ అథ్లెట్లదే రాజ్యం



**న్యూఢిల్లీ:** భారత మహిళా అథ్లెట్లు ప్రపంచ క్రీడా రంగాలను జయించిన సంవత్సరంగా 2025 నిలిచింది. భారత మహిళా అథ్లెట్లు కేవలం కేవలం అగ్రస్థానంలో రాణించి పతకాలు గెలవడమే మాత్రమే కాదు చెస్, ప్రపంచ ఛాంపియన్ బాక్సర్ల నుండి అంధ క్రికెటర్లు, స్కీయర్లు, ఐస్ హాకీ ఆటగాళ్ళు, కబడ్డీ డిఫెండర్లు, వికలాంగ ఆర్చర్లు మరియు ప్రాథమిక గుర్తింపు కోసం ఇప్పటికీ పోరాడుతున్న ఫుట్‌బాల్ క్రీడాకారుల వరకు వివిధ రంగాలలో ఇది ప్రత్యేకంగా నిలిచింది. దివ్య దేశ్‌ముఖ్ 2025 ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. 15వ సీడ్‌గా టోర్నమెంట్‌లోకి ప్రవేశించిన దివ్య ప్రపంచంలోని అత్యంత అనుభవజ్ఞులైన క్రీడాకారిణులను మట్టికరిపించింది. అలాగే నవంబర్ 23న, భారత మహిళా అంధుల క్రికెట్ జట్టు తొలి మహిళల టి20 అంధుల క్రికెట్ ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. శ్రీలంక, అమెరికా, పాకిస్తాన్, ఆస్ట్రేలియా ఓడించిన భారత్ ఫైనల్‌లో నేపాల్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తుచేసి టోర్నమెంట్‌ను అజేయంగా ముగించింది. ఇక దశాబ్దాలుగా, ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ భారత క్రికెట్ కథలో కనిపించని అంశంగా ఉంది. నవంబర్ 2న నవీ ముంబైలో అది మారిపోయింది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి మహిళల వన్డే ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది. భారతీయ మహిళలు బాక్సింగ్ రింగ్‌ను సొంతం చేసుకున్నప్పుడు 2025 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో, ప్రతి భారతీయ పతకాన్ని ఒక మహిళ గెలుచుకుంది. క్రొయేషియాలో జరిగిన ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో తొలిసారి ఆంటిమ్ పంగల్ మహిళల 53 కిలోల విభాగంలో 21 ఏళ్ల ఆమె కాంస్యం గెలుచుకుంది. ఛాంపియన్‌షిప్‌లలో ఇది భారతదేశానికి ఏకైక పతకం. మహిళల ఆసియా కప్‌లో భారత మహిళల ఐస్ హాకీ జట్టు మలేషియా, కిర్గియాజన్ వంటి జట్లను ఓడించి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. సౌత్ అమెరికా కప్‌లో భవాని 5 కి.మీ ఈవెంట్‌లో కాంస్యం సాధించి క్రాస్‌కంట్రీ స్కీయింగ్‌లో అంతర్జాతీయ పతకం గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా నిలిచింది. నవంబర్‌లో, చెన్నైకి చెందిన 23 ఏళ్ల అనుపమ రామచంద్రన్, ప్రపంచ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న మొదటి భారతీయ మహిళగా నిలిచింది. ఢాకాలో జరిగిన మహిళల కబడ్డీ ప్రపంచ కప్ టైటిల్‌ను భారత మహిళలు విజయవంతంగా నిలబెట్టుకున్నారు. శీతల్ దేవితో వరల్డ్‌లోనే ప్రపంచ టైటిల్ గెలుచుకున్న తొలి మహిళా చేతులు లేని ఆర్చర్‌గా నిలిచింది.




### టాప్ 10లో శుభ్‌మాన్ గిల్

**న్యూఢిల్లీ:** ఐసిసిటెస్ట్ ర్యాంకింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా నంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకోగా, బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో శుభ్‌మాన్ గిల్ టాప్ 10లోకి ప్రవేశించాడు. బుధవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఒక స్థానం మెరుగుపరుచుకుని కొత్త ప్రపంచ నంబర్ 2 టెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్ట్ సందర్భంగా రెండు ఇన్నింగ్స్‌లలో నలుగురు ఇంగ్లీష్ బ్యాటర్లను ఔట్ చేసిన ఎడమచేతి వాటం బౌలర్ 843 రేటింగ్ పాయింట్లను కలిగి ఉన్నాడు. భారత్‌కు చెందిన్ బుమ్రా ప్రపంచంలోనే అత్యుత్తమ టెస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. అహ్మదాబాద్‌కు చెందిన 32 ఏళ్ల ఈ ఫాస్ట్ బౌలర్ ర్యాంక్‌లో 879 రేటింగ్ పాయింట్లతో నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న యాషెస్ 2025-26 సిరీస్‌లో ఒకే ఒక టెస్ట్ ఆడిన పాట్ కమ్మిన్స్ రెండు స్థానాలు దిగజారి ఇప్పుడు 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌కు చెందిన గస్ అట్కిన్సన్ 4 స్థానాలు మెరుగుపరుచుకుని ఇప్పుడు 12వ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఐదు పరుగులతో మెల్‌బోర్న్‌లో ఇంగ్లాండ్ విజయానికి కారణమైన జోష్ టంగ్యూ 13 స్థానాలు ఎగబాకి 30వ స్థానానికి చేరుకున్నాడు. ఇక టెస్ట్ బ్యాట్స్‌మన్ ర్యాంకింగ్స్‌లో హ్యారీ బ్రూక్ మూడు స్థానాలు ఎగబాకి రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ స్మిత్ రెండు స్థానాలు దిగజారి ఐదవ స్థానంలో ఉన్నాడు. ఎంసిజి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలోనూ రాణించకపోవడంతో అలెక్స్ కారీ కూడా 4ర్యాంకులు దిగజారాడు. అయితే, కారీ ఓటమి భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్‌కు సహాయపడింది. అతను టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం ఎగబాకి 10వ స్థానానికి చేరుకున్నాడు.

## విజయ్ హజారే ట్రోఫీలో వరుస శతకాలతో పడిక్కల్, రుతురాజ్

**న్యూఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ-2025లో టీమిండియా యువ బ్యాటర్, కర్నాటక స్టార్ ప్లేయర్ దేవదత్ పడిక్కల్ భయంకరమైన ఫామ్‌లో ఉన్నాడు. నాలుగు మ్యాచ్‌లో 3 శతకాలతో శతక మోత మోగించాడు. బుధవారం పుదుచ్చేరితో జరిగిన మ్యాచ్‌లో 116 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 113 పరుగులు చేసిన అతను జార్ఖండ్ (147), కేరళపై (124) కూడా శతకాలు బాదాడు. తాజా శతకంతో లిస్ట్-ఏ క్రికెట్‌లో పడిక్కల్ శతకాల సంఖ్య 12కి చేరింది. పడిక్కల్ కేవలం ఇన్నింగ్స్‌లోనే 12 శతకాలు, 12 అర్ధ శతకాలతో 80కి పైగా సగటుతో 2,300 పైచిలుకు పరుగులు చేశాడు. పుదుచ్చేరితో మ్యాచ్‌లో పడిక్కల్‌తో పాటు, కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (132) కూడా సెంచరీలతో చెలరేగడంతో తొలుత బ్యాటింగ్ చేసిన కర్నాటక నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 363 పరుగుల భారీ స్కోర్




చేసింది. కర్నాటక ఇన్నింగ్స్‌లో పడిక్కల్, మయాంక్ సెంచరీలకు కరుణ్ నాయర్ (62) మెరుపు అర్ధ సెంచరీ కూడా తోడైంది. అలాగే బుధవారం నాటు జరిగిన మరో మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్, మహారాష్ట్ర స్టార్ ప్లేయర్ రుతురాజ్ గైక్వాడ్ (113 బంతుల్లో 124, 12 ఫోర్లు, 3 సిక్సులు) కూడా అద్భుత శతకంతో కదంతొక్కాడు. ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ ఈశతకం బాదాడు. జట్టు కష్టాల్లో ఉన్నపుపడు (50-3) రుతురాజ్ బ్యాట్ నుండి ఈ క్లాసిక్ సెంచరీ వచ్చింది. రుతురాజ్ శతకం కారణంగా తొలుత బ్యాటింగ్ చేసిన మహారాష్ట్ర భారీ స్కోర్ (331-7) చేసింది. ఈ సెంచరీతో రుతురాజ్ తన లిస్ట్-ఏ శతకాల సంఖ్య 19కి పెంచుకున్నాడు. రుతురాజ్ ఇటీవలే దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలోనూ సెంచరీ చేశాడు.

# మూచువల్ ఫండ్స్ అసెట్ బేస్ రూ.81 లక్షలకోట్లు




**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** మూచువల్ ఫండ్స్‌లోని ప్రత్యేక ఇన్వెస్ట్‌మెంట్ పథకం సిప్స్ పెరగడంతో ఈ ఏడాది 14 లక్షలకోట్లు ఫండ్స్‌లో అసెట్‌బేస్ పెరిగింది. ఫండ్స్ నిర్వహణ ఆస్తులు మొత్తం నవంబరు చివరినాటికి 81 లక్షలకోట్ల రూపాయలుగా ఉన్నట్లు అసోసియేషన్ ఆఫ్ మూచువల్‌ఫండ్స్ ఆంఫీ తెలిపింది. సంస్థ సిఇఒ వెంకట్ చలసాని మాట్లాడుతూ ఫండ్స్ తీరు సానుకూలంగా ఉందని, సిప్ పట్టుబడులు పెరుగుతుండటం, విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేసినా సిప్ పెట్టుబడులు భర్తీచేసినట్లు చెప్పారు. దీనితో మార్కెట్లలో ఫండ్స్ సానుకూలంగా కొనసాగాయి. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను కీలకంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లు ఎక్కువగా లార్జ్‌క్యాప్, విభిన్న రంగాలకు విస్తరించడంతోపాటు హైబ్రిడ్ వ్యూహాలు అనుసరించారు. 2025 కూడా పెట్టుబడరలు ఏడు లక్షలకోట్లు వచ్చాయి. ఇన్వెస్టర్ల బేస్ కూడా 3.36 కోట్లకు పరిగింది. సిప్ విభాగం ఒక్కటే రూ.3 లక్షలకోట్లను రాబట్టాయి. అ పెట్టుబడుల రాకతోనే ఆంఫీ నిర్వహణ ఆస్తులు 21శాతంపెరిగి 2024లో ఉనన 61 లక్షలకోట్ల రూపాయలనుంచి రూ.81 లక్షలకోట్లకు చేరుకున్నట్లు వెంకట్ వివరించారు.

దీర్ఘకాలిక పెట్టుబడుల ట్రెండ్‌మాత్రం పటిష్టంగా ఉందని, 2022లో ఏడుశాతం వృద్ధి ఉందని, 2021లో 22శాతం వ1ద్ధి నమోదుచేసి సమిష్టిగా అసెట్‌బేస్‌కు రూ.50 లక్షలకోట్లు జతచేసినట్లు తేలింది. రెండేళ్లపాటు క్షీణించిన తర్వాత 13వ సారి వరుసగా వార్షిక పద్ధతిలో నిర్వహణ ఆస్తులుపెరిగాయి. ఎక్కువగా దీర్ఘకాలిక పెట్టుబడులకే మొగ్గుచూపించారు. ఈ మొత్తంలో 3.22 లక్షల కోట్లు ఈక్విటీ ఆధారిత స్కీమ్‌లలోకి వచ్చాయి. 3 లక్షలకోట్లు డెట్ పథకాల్లోకి మళ్లాయి.

# నష్టాలనుంచి సెన్సెక్స్, నిఫ్టీ రికవరీ




**ముంబయి, డిసెంబరు 31:** దేశీయ ఈక్విటీ సూచీలు బుధవారం కొంతమేర లాభాల్లోనే ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 545.52 పాయింట్లు పెరిగి 85,220.60 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ 190.75 పాయింట్లుపెరిగి 26,129.60 పాయింట్లకు చేరింది. గడచిన నాలుగు సెషన్లలో 0.91శాతం నష్టపోయింది. జెఎస్ డబ్ల్యు స్టీల్4.88శాతంపెరిగగే రిలయన్స్ 1.9శాతం, టైటాన్ కంపెనీ 1.86 శాతం చొప్పున నిఫ్టీలో పెరిగాయి. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.01శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.19 శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్లపరంగా చూస్తే బిఎస్ఇలో 2799 కంపెనీల షేర్లు పెరిగితే 1413 షేర్లు క్షీణించాయి. 169 కంపెనీల షేర్లు స్థిరంగా కొనసాగాయి. సెన్సెక్స్ ఈ యేడాది ఇప్పటివరకూ 9.06 శాతంపెరిగింది. నిఫ్టీ 50 సూచీ కూడా 10.51శాతం పెరిగినట్లు తేలింది. ప్రత్యేకించి బ్యాంక్ నిఫ్టీ 17.15 శాతం

### స్టీల్ కంపెనీల షేర్లు పైపైకి

పెరిగింది. ఇక మిడ్‌క్యాప్‌సూచీ 1.1శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 6.62శాతం చొప్పున 2025లో పెరిగినట్లు తేలింది. పదేళ్ల ఫెడరల్ బాండ్లు 0.02శాతంపెరిగి 6.577కి చేరాయి. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 89.85వద్ద ఊగిసలాడింది. ముందురోజు 89.75వద్ద ముగిసింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదు సెటిల్‌మెంట్ నాటికి 0.82శాతం క్షీణించి రూ.1,35,542కి చేరాయి.

కమోడిటీ మార్కెట్‌లోబ్రెంట్ ముడిచమురుదరలు మార్చి సెటిల్‌మెంట్లకుగాను 11 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 61.44డాలర్లుగా కొనసాగింది. ఇక స్టాక్స్‌పరంగా హెచ్‌పిసిఎల్ 6.56శాతం, గుజరాత్ గ్యాస్ 5.63శాతం, గుజరాత్ పెట్రోనెట్ 4.26శాతం, బిపిసిఎల్ 3.78శాతం, ఆయిల్ ఇండియా 3.29శాతం ఐఒసి 2.95శాతంచొప్పున పెరిగాయి. ఒఎన్‌జిసి 2.46శాతం, మహానగర్ గ్యాస్ 2.22శాతం, క్యాస్ట్రాల్ ఇండియా 2.09శాతం, ఏజీస్ లాజిస్టిక్స్ 2శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.90శాతం, ఇంద్రప్రస్త గ్యాస్ 1.76శాతం, పెట్రోనెట్ ఎల్ఎన్‌జి 1.52శాతం, గెయిల్ ఇండియా 0.80శాతం ఆదాని టోటల్‌గ్యాస్ 0.35శాతం చొప్పున పెరిగాయి. ఉక్కు దిగుమతులపై సుంకాలు 12శాతం పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించడంతో స్టీల్‌కంపెనీల షేర్లు పుంజుకున్నాయి. జెఎస్‌డబ్ల్యుస్టీల్ 4.89శాతం, జిందాల్‌స్టీల్ 2.75శాతం, టాటాస్టీల్ 2.45శాతం, జిందాల్‌స్టెయిన్‌లెస్‌స్టీల్ 0.15శాతం పెరిగాయి.

## ఆర్థికలోటు రూ.9.77 లక్షల కోట్లు!
### బడ్జెట్ అంచనాల్లో 62.3%





**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** ప్రభుత్వ ఆర్థికలోటు ఏప్రిల్ నవంబరు మధ్య కాలంలో రూ.9.77 లక్షలకోట్లకు చేరింది. అంటే బడ్జెట్ అంచనాల్లో 62.3 శాతానికి చేరింది. ఏటికేడాది 28శాతం చొప్పున పెరిగినట్లు కాగ్ ప్రకటించింది. స్థూల పన్ను రాబడులు 3.3శాతం పెరిగాయి. అంతకు ముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 3.3శాతం పెరిగాయి. నికర పన్ను రాబడులు అదే కాలంలో 3.4 శాతంతగ్గాయి. బడ్జెట్ అంచనాల్లో 49.1 శాతం మేర చేరుకున్నట్లు కాగ్ వివరించింది. అంతకుముందు యేడాది ఏప్రిల్ నవంబరు మద్యకాలంలో అయితే 56శాతం బడ్జెట్ అంచనాలను చేరుకున్నట్లు కాగ్ గుర్తించింది. పన్నేతర రాబడులు 20.8 శాతంగా పెరిగాయి. బడ్జెట్ అంచనాల్లో 88.6శాతంకు చేరాయి. అదే గత ఏడాది బడ్జెట్ అంచనాల్లో కేవలం 78శాతంమాత్రమే లక్ష్యాలు సాధించాయి. ఐజిఎస్టీ సెటిల్‌మెంట్లు కూడా కొంత స్థూల పన్నురాబడులకు విఘాతం కలిగించాయి. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రూ.1.5 లక్షలకోట్లు కొరత ఉండవచ్చని కూడా ఇక్రా ఆర్థికవేత్త అదితినాయర్ అన్నారు. ఇక మొదటి ఎనిమిదినెలల్లో మూలధనవ్యయంరూ.6.58 లక్షలకోట్లకు చేరింది. అంటే బడ్జెట్ అంచనాల్లో 59శాతంగాఉంది. అంతకుముందు యేడాది ఏప్రిల్ నవంబరు మధ్యకాలంలోచూస్తే కేవలం 49శాతంమాత్రమే లక్ష్యాలు సాధించాయి. ప్రభుత్వ రెవెన్యూవ్యయం బడ్జెట్ అంచనాల్లో 57.5 శాతంగా ఉంది. గతయేడాది 60శాతంగాఉన్న ఈవ్యయం కొంత మేర తగ్గింది. కార్పొరేట్లు ముందస్తుపన్నులు చెల్లింపులు కొంతమేర భర్తీ చేసాయి. ఎందుకంటే హేతుబద్ధీకరణతో జీఎస్టీ రాబడులు కొంతమేర తగ్గాయి.

## 'ఎక్స్-ఎఐ' విస్తరణకు మస్క్ భారీ వ్యూహం



**న్యూయార్కు, డిసెంబరు 31:** టెస్లా, స్పేస్ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తన ఎఐ సామ్రాజ్యాన్ని మరింత వేగంగా విస్తరిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా నిలిచేందుకు ఆయన స్థాపించిన ఎక్స్‌ఎఐ సంస్థ అమెరికాలో మరో భారీ భవనాన్ని కొనుగోలు చేసింది. ఇప్పటికే మెమ్ఫిస్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న ఈ సంస్థ కొత్త భవనానికి మాక్రోహార్డం అని పేరు పెట్టినట్లు మస్క్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. ఈ కొనుగోలుతో తమ ఎఐ ట్రైనింగ్ కంప్యూటింగ్ సామర్థం దాదాపు 2 గిగావాట్లకు చేరుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. సాధారణంగా ఒక గిగావాట్ విద్యుత్ సుమారు 7.5 లక్షల ఇళ్లకు సరిపోతుంది. దీన్ని బట్టి మస్క్ ఎఐ డేటా సెంటర్ల సామర్థం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న కొలోసస్ 2 ఫెసిలిటీకి ఆనుకుని ఉంది. ఇప్పటికే మస్క్ మెమ్ఫిస్‌లో కొలోసస్ పేరుతో ఒక డేటా సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను నిర్మించాలన్నది మస్క్ లక్ష్యం. భవిష్యత్తులో 5.50 లక్షల ఎన్విడియా చిప్‌లను వినియోగించనున్నట్లు గతంలోనే ప్రకటించారు. మరోవైపు, ఎక్స్‌ఎఐ సంస్థ విలువను 230 బిలియన్ డాలర్లుగా లెక్కగడుతూ భారీగా నిధుల సమీకరణకు మస్క్ చర్చలు జరుపుతున్నారు. ఇటీవల కోర్టు తీర్పుతో టెస్లా స్టాక్ ఆప్షన్లు తిరిగి మస్క్ చేతికి రావడంతో ఆయన సంపద ఏకంగా 750 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించే దిశగా మస్క్ దూసుకుపోతున్నారని ఫోర్బ్స్ అంచనా వేసింది. ఇదే సమయంలో వికీపీడియాపై మస్క్ మరోసారి సెటైర్లు వేశారు. వికీపీడియా పక్షపాత ధోరణితో ఉందని, దానికి ప్రత్యామ్నాయంగా తాము తీసుకొస్తున్న గ్రోక్‌పీడియా మరింత కచ్చితత్వంతో, విస్తృత సమాచారంతో ఉంటుందని కితాబునిచ్చుకున్నారు.



## చైనా ఉక్కు దిగుమతులపై సుంకాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారత్ ఉక్కు దిగుమతులపై పన్ను విధిస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. చైనా నుంచి దిగుమతి అవుతున్న చౌక ఉక్కు ఉత్పత్తులే లక్ష్యంగా ఈనిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి ముఖ్యంగా చైనా నుంచి దిగుమతి అవుతున్న పలు చౌక స్టీలుఉత్పత్తులపై 12 శాతం పన్ను విధించింది. స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ప్రత్యేక ఉక్కు ఉత్పత్తులకు కూడా ఇది వర్తిస్తుంది. దేశీయంగా ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న ఈ నిర్ణయంతో చైనాకు షాక్ తగలనుంది. అక్కడి నుంచి మన దేశానికి దిగుమతయ్యే వస్తువులు తగ్గనున్నాయి. చైనా, వియత్నాం, నేపాల్ దేశాలకు ఈసుంకాలు వర్తించనుండగా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు కేంద్రం మినహాయింపు ప్రకటించింది. కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం స్టీలు ఉత్పత్తులపై దిగుమతి సుంకం మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది. తొలి ఏడాది 12 శాతం పన్ను, రెండో ఏడాది 11.5 శాతం, మూడో ఏడాది 11 శాతం పన్ను వసూలు చేయనున్నట్లు పేర్కొంది. స్టీల్ దిగుమతులు గణనీయంగా పెరగడంతో దేశీయ పరిశ్రమలకు తీవ్ర నష్టం కలుగుతోందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమిడీస్ (డిజిటిఆర్) తెలిపింది.

## యేడాది చివరలో తగ్గిన వెండి బంగారం ధరలు
### తులం బంగారం రూ.1,36 లక్షలు
### కిలో వెండి రూ.2,39,395లు



**ముంబయి, డిసెంబరు 31:** యేడాది చిట్టచివరి ట్రేడింగ్ రోజున బులియన్ మార్కెట్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. రికార్డు స్థాయిలకు చేరిన బంగారం, వెండి ధరలు ఇన్వెస్టర్లు భారీగా లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఈరోజు తగ్గు ముఖం పట్టాయి. ముఖ్యంగా వెండి ధరల్లో ఈ పతనం ఎక్కువగా నమోదైంది. ఎంసీఎక్స్ మార్కెట్‌లో ఉదయం ట్రేడింగ్‌లో మార్చి 2026 వెండి ఫ్యూచర్స్ ఏకంగా 4.63శాతం పతనమై కిలో రూ.2,39,395 వద్ద ట్రేడవుతోంది. ఫిబ్రవరి 2026 బంగారం ఫ్యూచర్స్ 0.51 శాతం తగ్గి 10 గ్రాములకు రూ.1,35,973 వద్ద కొనసాగుతోంది. ఈ ఏడాది ఆద్యంతం బంగారం, వెండి ధరలు పరుగులు పెట్టాయి. 2025లో దేశీయంగా స్పాట్ గోల్డ్ ధరలు ఏకంగా 76 శాతం పెరగగా, అంతర్జాతీయ మార్కెట్లో 70 శాతం లాభపడ్డాయి. 1979 తర్వాత బంగారం ఇంతలా పెరగడం అంటే ఇదే అత్యుత్తమ వార్షిక ప్రదర్శన కావడం విశేషం. ఇక, వెండి అయితే డిసెంబర్‌లోనే 24 శాతం పెరిగి, ఏడాదిలో మొత్తంగా 135 శాతం లాభపడింది. మెహతా ఈక్విటీస్ వైస్‌ప్రెసిడెంట్ రాహుల్‌కలంత్రీ స్పందిస్తూ.. రష్యా-ఉక్రెయిన్, వెనిజులా-అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, చైనా నావికా విన్యాసాల కారణంగా సురక్షిత విభాగాల్లో పెట్టుబడులకు ఆకర్షణ పెరిగింది. అయితే, వచ్చే ఏడాది వడ్డీ రేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ అంచనాలు తగ్గడంతో లాభాలకు కళ్లెం పడిందని విశ్లేషించారు. వెండికి రూ.2,42,780 వద్ద మద్దతు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు మోతీలాల్ ఓస్వాల్ నివేదిక ప్రకారం.. గ్లోబల్ హబ్‌లలో నిల్వలు తగ్గడం, డెలివరీ ఒత్తిళ్లు వెండిలభ్యత కొరతను స్పష్టంగా సూచిస్తున్నాయని వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14